12-3Pg1fBV.qxd:12-3Pg1fBV.qxd 1/1/02 7:05 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-3-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 41 పేజీలు: 16 వెల: 6.50



ఓపెన్ హైమర్‌కు 'ఆస్కార్' అవార్డుల పంట
- వివరాలు 'తెర'లో







# అభివృద్ధి అంటే ఇదే

## పులివెందుల ప్రగతి అనంతం..

### రూ. 861.84 కోట్లతో పలు నిర్మాణ పనులను ప్రారంభించిన సిఎం జగన్

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు



సోమవారం పులివెందులలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన సిఎం జగన్

**పులివెందుల, మార్చి 11, ప్రభాతవార్త:** సొంత గడ్డపై ముఖ్యమంత్రిగా మీ అందరి ముందు నిలుచున్నానంటే మీ అందరి అభిమానం, ఆశీస్సులు, దీవెనలే కారణమని, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి పులివెందులలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి అనేది ఇక అనంతం అని, కాలానుగుణంగా అభివృద్ధి కొనసాగుతూనే ఉంటుదని, సొంతగడ్డపై మమకారం ఎప్పటికీ తీరిపోయేది కాదని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పులివెందులలో రూ.861.84కోట్లతో అభివృద్ధి చేసిన నిర్మాణ పనులను సోమవారం సిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.861.84కోట్లతో >>2

# మారిన లెక్కలు!

### బిజెపికి పది అసెంబ్లీ, ఆరు లోక్‌సభ స్థానాలు

### సీట్లు తగ్గించుకున్న పవన్‌కల్యాణ్, టిడిపిలు

### జనసేన 21 అసెంబ్లీ రెండు లోక్‌సభ స్థానాలు

### ఇతర స్థానాల్లోనే టిడిపి పోటీ

**అమరావతి, మార్చి 11:** అటు సార్వత్రిక ఎన్నికలు ఇటు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై మూడు పార్టీలమధ్య ఏకాభిప్రాయం కుదిరింది. సోమవారం టిడిపి అధినేత చంద్రబాబు నివాసంలో జరిగిన శిఖరాగ్ర చర్చల్లో >>2



సిఎఎ నోటిఫికేషన్ అనంతరం వారణాసిలో బిజెపి కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

# అమల్లోకి సిఎఎ

- దేశవ్యాప్తంగా పౌరసత్వ చట్టం అమలుకు నోటిఫికేషన్
- కేంద్రం సంచలన నిర్ణయం
- 2019 డిసెంబర్‌లోనే పార్లమెంట్ ఆమోదం
- 2014కు ముందు పాక్, బంగ్లా, అఫ్ఘాన్ నుంచి వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వం
- దేశంలో ఐదేళ్లు ఉంటేచాలు.. నిబంధన సడలింపు

**న్యూఢిల్లీ, మార్చి 11:** లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఎన్డీయే సర్కారు కీలక నిర్ణయాలనుప్రకటిస్తోంది. మరికొన్ని రోజుల్లోనే నోటిఫికేషన్ రావచ్చున్న అంచనాల నేపథ్యంలో ఎన్డీయే సర్కారు సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. సోమవారం నుంచే సిఎఎ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చింది. 2016లోనే పార్లమెంటులో ఆమోదం పొందినా చట్టరూపంలోకి రాలేదు. సోమవారం కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదలచేసింది. 2019 డిసెంబరు 11వ తేదీ ఈ పౌరసత్వ సవరణ చట్టం పార్లమెంటు ఆమోదం పొందింది. ఇందుకు సంబంధించి ఆనాటి రాష్ట్రపతి రామ్‌నాథ్ >>2

## 50 ఆలయాల అభివృద్ధికి శ్రీవాణి ట్రస్ట్ నిధులు

### టిటిడి డేటా కేంద్రాల నిర్వహణకు 12 కోట్లు

2లో



# అగ్ని-5 సక్సెస్

**న్యూఢిల్లీ, మార్చి 11:** స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రక్షణరంగ పరిశోధన సంస్థ డిఆర్డీఓ రూపొందించిన అగ్ని-5 క్షిపణి పరీక్షలు విజయవంతం అయ్యాయి. మిషన్ దివ్యాస్త్రపేరిట రూపొందించిన ఈ క్షిపణి ప్రయో గించిన వెంటనే విభిన్న ధృవాల్లోకి వెళ్లి లక్ష్యాన్ని ఛేదించి >>2






12-3pg2exHMNWJQE.qxd:12-3pg2exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1





సోమవారం అమరావతిలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు జ్ఞాపిక బహూకరిస్తున్న చంద్రబాబు

# అమల్లోకి సిఎఎ

>> కోవింద్‌కూడా సంతకంచేసారు. అయితే ఈ సవరణ చట్టంపై తీవ్ర వ్యతిరేకత ఎదురయింది. నిబంధనలు, విధివిధానాలు మాత్రం ఇప్పటివరకూ కేంద్రం రూపొందించలేదు. అంతేకాకుండా సిఎఎను అమలులోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించడం ఇపుడు సంచలనానికి దారితీసింది. ఈ చట్టంప్రకారం 2014కు ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలనుంచి భారత్‌కు వచ్చిన ముస్లిమేతర పౌరులకు భారత పౌరసత్వం కల్పించడమే ఈపౌరసత్వ సవరణ చట్టం ప్రధాన లక్ష్యం. ఎవరైతే హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు 2014కంటే ముందు భారత్‌కు వలసవచ్చి ఉన్నవారికి భారత పౌరసత్వం కల్పిస్తారు. అయితే 1995లో వచ్చిన పౌరసత్వ చట్టానికి సవరణలుచేస్తూ 2019లో పౌరసత్వ సవరణ చట్టం తెచ్చింది. ఈ కొత్త చట్టంలో విదేశాలనుంచి వలసవచ్చిన ముస్లింలను మినహాయించడం తీవ్ర వివాదానికి కారణం అయింది. దీనితో 2019లో తీసుకువచ్చిన ఈచట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తనిరసనలు వ్యక్తం అయ్యాయి. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌నుంచి వచ్చిన ముస్లిమేతర పౌరులకు ఎలాంటి ధృవీకరణపత్రాలు లేకపోయినా, గడువు ముగిసినా వారు భారత పౌరసత్వంకోసం దరఖాస్తుచేసుకోడానికి అర్హులని ఈచట్టంచెపుతోంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకుంటే భారత పౌరసత్వం అందిస్తారు. ఈ సిఎఎ బిల్లును ముందు 2016లోనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులోప్రవేశపెట్టింది. అప్పుడు ఎన్డీలో మిత్రపక్షంగా ఉన్న అసోం గణపరిషత్‌పార్టీసహా అన్ని విపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. అలాగే 2014 డిసెంబరు 31వ తేదీ లోపు భారత్‌కు వలసవచ్చినమతపరమైన మైనార్టీలకు ఆరేళ్లలోపుపౌరసత్వం ఇస్తారు. అయితే వలసదారులు భారత్‌లో కనీసం 11 ఏళ్లు ఉండాలన్న నిబంధనను ఐదేళ్లకు తగ్గించారు. విదేశాలనుంచి వలసవచ్చినవారికి పౌరసత్వం ఇచ్చేందుకు ఇలా మతాన్ని ప్రాతిపదికగా తీసుకోనుండటం మనదేశంలో ఇదే తొలిసారి. ఇక సిఎఎ పరిధిలోముస్లింలను చేర్చకపోవడం కూడా తీవ్ర వివాదాస్పదంగా మారింది. గజిట్ విడుదలప్రకారం ఈ కొత్తచట్టంలో

- హిందువులు, జైనులు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, పార్సీలు 2014డిసెంబరు 31వ తేదీకి ముందు వచ్చి ఉన్నవారైఉండాలి. వీరు బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్ దేశాలనుంచి వలసవచ్చినవారై ఉండాలి.
- గడచిన 14 ఏళ్లలో కనీసం ఐదేళ్లు అయినా ఉండాలి. అదికూడా గత ఏడాది కచ్చితంగా దేశంలోనే నివసిస్తూ ఉన్నవారై ఉండాలి. వాస్తవానికి 11 ఏళ్లపాటు ఉండాలన్న నిబంధన ఉన్నా ఇపుడు ఐదేళ్లకు సడలించారు.
- అయితే ఈ పౌరసత్వ చట్టం అస్సాం, మేఘాలయ,మబిజోరమ్, త్రిపుర రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలను మినహాయించింది. వీటిని రాజ్యాంగంలోని ఆరో అధికరణంలో చేర్చి ఉన్నందున అస్సాంలోని కార్బి ఆంగ్లాంగ్, మేఘాలయిలోని గారో హిల్స్, మిజోరమ్‌లోని చక్మాజిల్లా త్రిపురలోని ఇతర గిరిజన ప్రాంతాలకు ఈ చట్టం మినహాయింపునిచ్చింది.
- ముస్లింలను ఈ చట్టంలో చేర్చకపోవడాన్ని ఇప్పటికీ ఆ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అయితే ఉగ్రవాద విధ్వంసక చర్యల పాత్ర పొరుగునుంచే ఎక్కువ ఉంటున్నందున ప్రత్యేకించి ఈమూడు దేశాల్లోని ఈ వర్గాన్ని సిఎఎ పరిధిలోకి తీసుకురాలేదని తెలుస్తోంది.
- గడచిన నాలుగేళ్లలో అనేకసార్లు పొడిగిస్తూ వచ్చినతర్వాత ఇపుడు కొత్త చట్టం అమలులో రెండుమూడురోజుల్లోనే హడావుడిగా ఎన్నికలకోసం ప్రకటించిందని ప్రధాన విపక్షాలన్నీ ధ్వజమెత్తుతున్నాయి. అయితే వీటిని ఎన్డీయే ప్రభుత్వం కొట్టిపారేసింది.
- పౌరసత్వ సవరణ చట్టాన్ని రెండుమూడురోజుల్లోనే అమలుకు తీసుకువస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇటీవలిపర్యటనల్లో చెపుతున్న సంగతి కూడా తెలిసిందే.

**పలుచోట్ల కట్టుదిట్టమైన భద్రత**

సిఎఎ నిబంధనలను కేంద్ర హోంశాఖనోటిఫై చేయడంతో ఢిల్లీలో పలు చోట్లభద్రతను కట్టుదిట్టంచేసారు. ఈశాన్య ఢిల్లీలోని షాహీన్‌బాగ్, జామియా, ఇతర సున్నిత ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు. పోలీసులతో పాటు పారా మిలిటరీ బలగాలను కొన్నిచోట్ల మోహరించారు.

# అభివృద్ధి అంటే ఇదే

>> అభివృద్ధి చేసిన పలు నిర్మాణాలకు శంకుస్థాపన చేశానని, ఇది అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనమన్నారు. పులివెందుల పట్టణం రాష్ట్రానికే ఆదర్శనీయమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఒక్కరోజు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్ పులివెందులలో పర్యటించారు. ఉదయం 10.45 గంటలకు బాకరాపురం హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడ నుండి రోడ్డు మార్గాన కడపరోడ్డులో రూ.500కోట్ల నాబార్డు, ఆర్ఐడిఎఫ్ నిదులు వెచ్చించి అధునాతన వసతులతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ గవర్నమెంట్ మెడికల్ కళాశాల, గవర్నమెంట్ జనరల్‌హాస్పిటల్ భవనాలకు ముఖ్యమంత్రి జగన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇందులో ప్రతి ఏడాది 150మంది వైద్య విద్యార్థుల అడ్మిషన్‌తో పాటు మొత్తం 750మంది విద్యార్థులు, 627 పడకల సామర్థ్యంతో టీచింగ్ హాస్పిటల్, మెడికల్ కాలేజి, నర్సింగ్ కాలేజి, బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలను ఏర్పాటు చేశారు. ఈ కళాశాల ప్రాంగణంలో ప్రధానంగా ఓపీడీ బ్లాక్, ఐపీడీ బ్లాక్, 24గంటలు ఆక్యూట్‌రేట్ బ్లాక్ భవనాలు ఉన్నాయి. అనంతరం పులివెందులలోని నల్లపురెడ్డి పల్లె మార్గంలో రూ.20.18కోట్ల రాష్ట్ర ప్రభుత్వం, పాడా నిధులతో జిల్లాకే తలమానికంగా, అత్యాధునిక, సాంకేతిక సదుపాయాలతో 5 ఎకరాల్లోనూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ బనానా ప్యాక్‌హౌస్‌ను సిఎం ప్రారంభించారు. ఇందులో 600 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న నాలుగు కోల్డ్‌రూములు, 125 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఆరు ప్రీ కూలింగ్ ఛాంబర్లు, లేబర్ క్వార్టర్సు, మిషనరీ రూమ్స్, 60మెట్రిక్ టన్నుల వేబ్రిడ్జితో పాటు బనానా, చీనీకాయలకు సంబంధించి వేర్వేరుగా నాలుగు గ్రేడింగ్, క్లీనింగ్, ప్యాకింగ్ లైన్స్ ఏర్పాటు చేశారు. అనంతరం 2.79ఎకరాల్లో రూ.38.15కోట్ల ప్రభుత్వ, పాడా నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మించిన డాక్టర్ వైఎస్ ఆర్ మినీ సెక్రెటేరియట్ కాంప్లెక్స్ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. పట్టణ నడిబొడ్డున రూ.70.00లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన వైఎస్ఆర్ జంక్షన్‌ను, వైఎస్ఆర్ విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు.

మోడల్‌టౌన్ ప్రాజెక్టులో భాగంగా రూ.11.04 కోట్లతో ప్రభుత్వం, ఏపీఎస్పీడీసీఎల్ నిధులతో అభివృద్ధి చేసిన సెంట్రల్ బోలేవార్డును ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం 100 ఎకరాల్లో రూ.65.99 కోట్ల ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెళ్ల లేక్ ఫ్రంట్‌ను సిఎం ప్రారంభించారు. అనంతరం రూ.175కోట్ల పెట్టుబడితో 16.63 ఎకరాల్లో నిర్మించిన ఆదిత్యా బిర్లా యూనిట్‌ను సిఎం ప్రారంభించారు.

అనంతరం అక్కడ నుండి ఇడుపులపాయకు సిఎం జగన్ బయలుదేరి వెళ్లి అక్కడ రూ.39.13కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో 16 ఎకరాల్లో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ మెమోరియల్ పార్కును సిఎం ప్రారంభించారు. అనంతరం కడపకు వెళ్లి ప్రత్యేక విమానంలో విజయవాడకు వెళ్లారు.

# అగ్ని-5 సక్సెస్

>> విధ్వంసంచేస్తుంది. భారత అణుపాటవానికి నిదర్శనంగా ఈ క్షిపణిని రూపొందించారు. పూర్తి అణుసామర్థ్యంతో ఉన్న అగ్ని-5 క్షిపణి స్వతంత్ర బహుళ లక్ష్యా ప్రవేశిక వాహిక(ఎంఐఆర్‌వి)గా పనిచేస్తుంది. ఈ పరీక్షను మిషన్‌దివ్యాస్త్రగా కేంద్రంప్రకటించింది. మొట్టమొదటిసారిగా ఈ సాంకేతికపరిజ్ఞానం పరీక్ష కూడా విజయవంతం అయింది. అంతేకాకుండా ఏకకాలంలో బహుళ వార్‌హెడ్‌ను విడుదలచేస్తూ ఒకే సారి లక్ష్యాలను ఛేదించుకుంటూ పోతాయి. రక్షణరంగంలో సరిహద్దుల్లేని టెక్నాలజీ ఇపుడు భారత్ సొంతం అయింది. క్షిపణిప్రయోగం విజయవంతం కావడంతోప్రధానిమోడీ డిఆర్డీఓ శాస్త్రవేత్తలను అభినందించారు.



కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# దుర్గమ్మ సేవలో కేంద్ర మంత్రి షెకావత్

**ఇంద్రకీలాద్రి, మార్చి 11, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మను కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ దర్శించుకున్నారు. సోమవారం దుర్గమ్మ దర్శనార్థం ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం చేసుకున్న తరువాత ఆయనకు దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# మారిన లెక్కలు!

>> సీట్ల పంపకాలు కొలిక్కివచ్చాయి. కేంద్ర జలశక్తి వనరులశాఖమంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్‌పాడా, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌లు సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. సుమారు ఎనిమిది గంటలపాటు సాగిన ఈ సమావేశంలో ఎట్టకేలకు సీట్ల సర్దుబాటు కొలిక్కివచ్చింది. బిజెపి చేసిన డిమాండ్లకు రెండుపార్టీలుకూడా తలొగ్గాల్సి వచ్చింది. అయితే ఈ కీలక సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటిపురంధీశ్వరి పాల్గొనకపోవడం పలు చర్చలకు దారితీసింది. ఇక సీట్ల పరంగాచూస్తే గతంలో 24 స్థానాల్లో పోటీచేయాలని నిర్ణయించిన పవన్ ఇపుడు మూడు స్థానాలు తగ్గించుకుని 21 స్థానాలకు దిగివచ్చారు. అలాగే రెండు లోక్‌సభ స్థానాల్లో పోటీచేసేందుకు నిర్ణయించింది. ఇక బిజెపినుంచి అయితే తమ పార్టీకి విజయావకాశాలుపెరిగాయని, పార్టీపరంగా పోటీచేసేందుకు ఆశావహులు, ఔత్సాహికులు భారీసంఖ్యలోఉన్నందున రెండంకెల బలాన్ని ఇవ్వాలని కేంద్రమంత్రి పట్టుబట్టారు. దీనితో అటు జనసేన, ఇటు టిడిపిలు రెండూ కూడా తమ సీట్లను అనివార్యంగా తగ్గించుకోవాల్సి వచ్చింది. ఎట్టకేలకు భారతీయ జనతాపార్టీ రాష్ట్రంలో పది అసెంబ్లీస్థానాలు, ఆరు ఎంపి స్థానాల్లో పోటీచేసేందుకు అంగీకరించింది. జనసేనపరంగా ఇప్పటికే నెల్లిమర్ల, అనకాపల్లి, కాకినాడరూరల్, రాజానగరం, రాజోలు, నిడదవోలు, తెనాలిస్థానాల్లో పోటీచేస్తుంది. ఇతర స్థానాల్లోకూడా టిడిపి, బిజెపి, పవన్ పార్టీలు ఎవరెవరు ఎక్కడినుంచి పోటీచేస్తారన్న వివరాలనుకూడా సత్వరమే విడుదలచేసి పార్టీఉమ్మడి కార్యాచరణను ప్రారంభించాలని నిర్ణయించాయి. మారిన లెక్కలప్రకారం తెలుగుదేశం పార్టీ 144అసెంబ్లీస్థానాల్లోను, 17 లోక్‌సభ స్థానాల్లో పోటీకి నిర్ణయించింది. పార్టీ విజయావకాశాలను బేరీజువేసుకుంటూ బిజెపిని తమతో కలుపుకునివెళ్లేదిశగా ఎంతమాత్రం రాజీలేని ధోరణితో జనసేన, టిడిపిలు వ్యూహాత్మకంగా వ్యవహరించాయి. ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యేలోపు సమిష్టికార్యాచరణను రూపొందించాలని నిర్ణయించాయి. అంతేకాకుండా మూడు పార్టీల ఆధ్వర్యంలో మహాబహిరంగసభ ఏర్పాటుపైనా ప్రాథమికస్థాయిలో చర్చలుజరిగినట్లు సమాచారం. సీట్లపరంగా పొత్తులు కొలిక్కిరావడంతో ఈనెల 17వ తేదీ మూడు పార్టీలు సమిష్టిగా భారీ బహిరంగసభను నిర్వహించేందుకు నిర్ణయించాయి. ఈనెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద బహిరంగ సభా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# టెట్, డిఎస్సీ మధ్య గడువు పెంపు

## ఈ నెల 30 నుంచి ఏప్రిల్ మధ్య నిర్వహణ

**విజయవాడ,మార్చి11, ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్),డిఎస్సీ మధ్య గడువు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 30 వరకు టెట్, డిఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్‌కుమార్ మీడియాకు వెల్లడించారు. టెట్,డిఎస్సీ పరీక్షలు వెంటవెంటనే నిర్వహించడం వల్ల తగిన శిక్షణ,అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఉండడం లేదని అభ్యర్థులు ఆరోపించారు. రెండు పరీక్షలు మధ్య తగిన గడువు ఉండేలా చర్యలు తీసుకోవాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో తాజా టెట్,డిఎస్సీ షెడ్యూల్‌ను అనుసరించి మార్చి 30 నుంచి ఏప్రిల్ 3 వరకు రోజుకు రెండు విడుతలగా సెకండరీ గ్రేడ్ టీచర్ల పోస్టుల పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్7న ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ), పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్(పీజీటీ). ప్రిన్సిపల్ పోస్టులకు ఇంగ్లీషు ప్రావీణ్య పరీక్ష ఉంటుంది.

ఏప్రిల్13 నుంచి ఏప్రిల్ 30 వరకు స్కూల్ అసిస్టెంట్, టిజిటి,పిజిటి,వ్యాయమ డైరెక్టర్, ప్రిన్సిపల్ పోస్టులకు పరీక్షలుఉంటాయి. ఈ నెల20 నుంచి పరీక్ష కేంద్రాల ఎంపికకు అభ్యర్థు ఆప్షన్స్ నమోదుచేసుకోవాలి. ఈ నెల 25 నుంచి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ కమీషనర్ సురేశ్‌కుమార్ తెలిపారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:11/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 953806
2nd Prize Rs.7000/- 82954
3rd Prize Rs.3500/-
05831 18746 24556 53085 59712
68858 74927 78237 88083 97875
4th Prize Rs.200/-
2381 4159 4605 5266 5669 7765 8220
8458 9172 9518
5th Prize Rs.100/-
0958 2488 2522 2753 2783 5777 5968
6663 8514 9866
6th Prize Rs.50/-
0111 0891 2904 4371 6329 8099 9260
0119 1237 2949 4552 6428 8165 9370
0133 1342 3068 4768 6449 8194 9513
0216 1393 3181 4862 6651 8304 9677
0228 1470 3213 4956 6704 8314 9745
0300 1526 3253 4966 6837 8337 9771
0389 1772 3428 5273 6915 8355 9782
0403 1883 3653 5410 6972 8387 9784
0492 1999 3667 5658 7313 8551 9938
0653 2040 3766 5675 7418 8722 9950
0669 2518 3796 5697 7511 8752
0688 2519 4070 5727 7519 8767
0759 2537 4072 5819 7678 9059
0806 2549 4348 5973 8028 9159
0820 2859 4357 6090 8076 9227

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 124795
2nd Prize Rs.7000/- 91571
3rd Prize Rs.3500/-
07636 11567 16217 28502 32417
60177 82177 97505 98515 99722
4th Prize Rs.200/-
0654 0728 1718 1780 2668 2744 5583
6389 6516 7959
5th Prize Rs.100/-
1085 2059 2332 2614 5624 6858 7195
7877 8321 9999
6th Prize Rs.50/-
0137 1153 2522 4960 6686 7845 9058
0234 1169 2773 5066 6704 7882 9061
0303 1255 3723 5090 6810 7935 9171
0351 1362 3733 5227 6837 7965 9219
0566 1379 3886 5266 6919 8002 9221
0772 1438 3917 5356 6920 8006 9259
0785 1480 3920 5380 7214 8111 9452
0841 1552 3963 5469 7299 8250 9931
0898 1568 3971 5550 7341 8537 9956
0952 1728 4140 5872 7449 8597 9989
0968 1837 4337 5966 7526 8608
0969 1897 4352 6050 7678 8610
1015 2003 4522 6127 7795 9006
1059 2130 4803 6420 7803 9040
1112 2312 4939 6508 7809 9054

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:11/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 453368
2nd Prize Rs.7000/- 47461
3rd Prize Rs.3500/-
22663 28717 30007 37345 48563
61333 62745 71884 71938 83261
4th Prize Rs.200/-
1917 2331 3238 3521 4001 4249 5156
5350 8432 8881
5th Prize Rs.100/-
0273 2021 4279 4636 6388 6833 7386
7388 7974 8916
6th Prize Rs.50/-
0202 1800 3361 4472 6732 8050 9036
0275 1877 3435 4566 6831 8187 9045
0586 1962 3470 4643 6932 8227 9051
0614 2036 3593 4858 7019 8309 9225
0714 2055 3635 5474 7026 8422 9569
0801 2318 3655 5715 7040 8451 9584
1015 2483 3725 5801 7104 8531 9673
1021 2557 3953 5873 7174 8579 9719
1031 2579 4117 5897 7178 8611 9740
1164 2603 4151 6312 7219 8649 9993
1169 2687 4330 6314 7414 8662
1330 2748 4338 6367 7487 8712
1410 2794 4358 6550 7609 8894
1570 2970 4384 6716 7639 8899
1729 3111 4455 6726 7730 8964

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 244979
2nd Prize Rs.7000/- 27324
3rd Prize Rs.3500/-
18494 20030 27149 43443 50548
51137 83466 86483 93351 96401
4th Prize Rs.200/-
0603 0894 1629 3140 4204 4766 5554
5866 7061 8388
5th Prize Rs.100/-
0775 1329 1558 2626 3422 5502 6737
7651 8382 8836
6th Prize Rs.50/-
0080 2241 3148 4457 6062 7982 8996
0127 2286 3156 4490 6100 8148 9031
0155 2347 3468 4515 6159 8190 9408
0209 2400 3658 4566 6166 8327 9421
0356 2489 3672 4769 6300 8391 9549
0869 2516 3704 4911 6365 8551 9695
0904 2525 3815 4926 6504 8568 9736
1320 2715 3843 5054 6726 8581 9819
1403 2740 3875 5149 7064 8676 9882
1432 2786 3878 5224 7113 8683 9913
1604 2841 4040 5353 7139 8753
1619 2887 4072 5489 7496 8785
1637 2918 4105 5602 7587 8819
1879 2968 4443 5792 7592 8877
2053 3077 4448 6007 7973 8995

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:11/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 351227
2nd Prize Rs.7000/- 19864
3rd Prize Rs.3500/-
18631 28433 29404 35371 45061
64116 67561 70846 78149 79484
4th Prize Rs.200/-
3398 3526 4744 4883 5407 6614 8321
8713 9546 9911
5th Prize Rs.100/-
0154 0778 1286 2847 3454 4780 4819
5019 9147 9366
6th Prize Rs.50/-
0002 1266 2709 4260 5750 7521 9099
0037 1271 2802 4309 5844 7700 9129
0097 1299 2943 4556 6097 7766 9230
0124 1453 2990 4607 6254 7797 9260
0239 1523 3123 4699 6388 8231 9307
0360 1612 3307 4768 6637 8255 9472
0487 1690 3608 4927 6764 8259 9537
0595 1717 3621 4982 6948 8335 9638
0952 2089 3688 5004 7005 8553 9671
1032 2149 3853 5063 7012 8579 9768
1087 2204 3859 5131 7057 8676
1102 2377 3927 5354 7082 8681
1113 2427 3963 5378 7219 8788
1249 2540 3977 5448 7265 8872
1264 2692 4173 5656 7356 8950

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 513642
2nd Prize Rs.7000/- 74623
3rd Prize Rs.3500/-
01388 26071 48058 56864 57391
68844 70596 72561 83583 91909
4th Prize Rs.200/-
0279 0542 0988 2215 3904 4766 6289
6945 9383 9595
5th Prize Rs.100/-
0464 0552 1100 1831 3471 4943 4970
7406 7558 9778
6th Prize Rs.50/-
0041 1713 2448 4517 6408 7424 8829
0176 1839 2591 4531 6422 7516 8964
0256 1942 2672 4588 6509 7541 8987
0317 1945 2975 4860 6537 7662 9240
0450 1955 3226 5114 6702 7883 9551
0800 1969 3255 5139 6806 8016 9577
0948 2003 3342 5204 6881 8176 9655
0995 2065 3399 5215 6889 8192 9881
1131 2098 3624 5224 6931 8273 9960
1362 2117 3909 5250 7174 8311 9979
1444 2297 4175 5456 7285 8419
1451 2346 4192 5484 7330 8548
1460 2379 4233 5502 7365 8558
1528 2398 4244 6249 7415 8621
1633 2412 4363 6321 7422 8672

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:11/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 734206
2nd Prize Rs.7000/- 62805
3rd Prize Rs.3500/-
14385 20992 28934 53793 63612
74322 80081 83770 84059 92241
4th Prize Rs.200/-
0206 0582 0857 1322 4849 5111 5798
6487 8828 8940
5th Prize Rs.100/-
1162 2959 3133 4274 6191 6920 7481
8540 8691 9078
6th Prize Rs.50/-
0131 1647 3858 5026 6019 7113 9087
0342 1880 3922 5175 6030 7388 9121
0382 2184 3932 5196 6060 7411 9127
0557 2271 3992 5214 6069 7560 9320
0602 2297 4002 5224 6075 7628 9350
0632 2320 4056 5234 6216 7670 9468
0653 2514 4096 5246 6279 7719 9702
0730 2529 4142 5265 6379 7789 9753
0733 2624 4163 5326 6584 7951 9854
0749 2735 4193 5379 6627 7995 9930
1013 3027 4297 5570 6706 8254
1334 3232 4309 5603 6737 8417
1362 3369 4335 5775 6844 8611
1394 3677 4456 5815 6955 8993
1450 3678 4629 5817 6976 9058

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 843111
2nd Prize Rs.7000/- 42339
3rd Prize Rs.3500/-
00012 07609 08684 17551 24649
27162 34650 35179 43551 93188
4th Prize Rs.200/-
0846 1393 3535 6886 6946 6982 7075
7123 8202 8482
5th Prize Rs.100/-
0121 1364 2364 4944 5271 6596 7334
7560 8301 8833
6th Prize Rs.50/-
0018 1336 3335 4300 6021 7570 9284
0083 1630 3379 4301 6137 7693 9290
0305 1780 3421 4486 6158 7933 9422
0467 2011 3457 4665 6182 7943 9495
0522 2024 3529 4742 6300 8067 9528
0728 2087 3647 4885 6418 8325 9631
0827 2193 3710 5016 6424 8423 9756
0967 2346 3809 5125 6563 8541 9863
0993 2469 3825 5157 6696 8676 9922
1032 2500 3917 5192 6701 8704 9931
1145 2573 4049 5202 6880 8711
1155 2583 4066 5406 6978 8992
1236 2678 4089 5731 7271 8994
1239 3045 4220 5751 7455 9189
1288 3183 4287 5755 7513 9193

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:11/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 638173
2nd Prize Rs.7000/- 74934
3rd Prize Rs.3500/-
16704 21391 29848 37790 41593
51043 60202 72582 81715 82601
4th Prize Rs.200/-
0249 0732 1037 1874 1884 2583 6126
6666 8376 9925
5th Prize Rs.100/-
2929 3644 4265 5310 5539 5639 5986
6125 6723 7864
6th Prize Rs.50/-
0133 1427 3503 4988 5880 6967 8970
0170 1546 3548 5061 5923 6988 9135
0282 1711 3734 5083 6048 6993 9394
0366 1735 3831 5099 6058 7147 9490
0448 1780 3853 5134 6080 7587 9602
0597 1807 3863 5280 6172 7842 9609
0760 2050 3929 5300 6218 7857 9610
0795 2144 3931 5438 6449 7902 9670
0837 2319 4089 5546 6487 8093 9762
0991 2332 4143 5548 6563 8145 9858
1034 2388 4187 5567 6619 8539
1121 2425 4365 5605 6717 8575
1136 3073 4712 5606 6771 8660
1150 3216 4870 5707 6848 8712
1186 3432 4972 5727 6924 8949

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 263232
2nd Prize Rs.7000/- 83325
3rd Prize Rs.3500/-
02083 16049 21922 27372 40962
64410 69860 78615 83743 88820
4th Prize Rs.200/-
1538 2127 2165 2230 3164 4858 5611
6007 6763 9203
5th Prize Rs.100/-
2000 2130 2891 6212 6315 6611 7822
9173 9450 9641
6th Prize Rs.50/-
0037 1778 2968 4628 6130 7381 8704
0041 1787 2976 4918 6200 7522 8788
0084 1796 3152 5175 6294 7585 8863
0107 1845 3346 5236 6371 7636 8883
0170 1857 3506 5319 6464 7707 8916
0308 1896 3585 5517 6499 7859 8989
0475 1932 3863 5597 6528 7893 9015
0586 1945 3954 5699 6922 7946 9089
0670 2081 4116 5707 6952 7971 9410
0703 2174 4197 5886 7026 8024 9440
0805 2197 4282 5983 7273 8175
0812 2360 4365 6027 7279 8362
1078 2374 4397 6037 7357 8549
1439 2673 4437 6081 7360 8627
1700 2816 4621 6127 7363 8629

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:11/03/24

DAY - SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 258903
2nd Prize Rs.7000/- 93329
3rd Prize Rs.3500/-
14121 25263 25608 36242 36754
47195 58189 69603 71624 82889
4th Prize Rs.200/-
0261 0520 2448 4081 4892 6431 6869
7179 8486 8888
5th Prize Rs.100/-
0457 1476 1760 1803 3999 5870 6331
6512 7405 8814
6th Prize Rs.50/-
0160 1338 2232 3887 5352 8171 9349
0176 1339 2361 3966 5666 8180 9447
0198 1374 2570 3976 6028 8221 9469
0237 1421 2666 4109 6384 8310 9607
0391 1528 2672 4125 6537 8464 9610
0519 1626 2881 4147 6593 8506 9664
0545 1692 2974 4183 6636 8701 9670
0739 1720 3058 4188 6751 8716 9724
0789 1825 3161 4439 6818 8800 9894
1144 1834 3241 4440 6919 8823 9945
1203 1842 3262 4824 7114 8828
1222 1939 3408 4920 7436 8912
1241 2131 3656 5064 7763 9018
1243 2143 3675 5168 7829 9034
1257 2153 3871 5297 7876 9339

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 768124
2nd Prize Rs.7000/- 92138
3rd Prize Rs.3500/-
13316 13727 24447 35933 46671
57718 68989 79172 81752 92869
4th Prize Rs.200/-
1726 1832 5000 5232 5772 7459 7793
9085 9550 9989
5th Prize Rs.100/-
0824 1922 2321 2661 3328 4756 6191
6321 7243 7532
6th Prize Rs.50/-
0096 1208 3080 4787 5745 7496 9275
0150 1317 3158 4800 5932 7587 9289
0335 1325 3496 4894 6112 7694 9293
0404 1703 3577 4962 6356 7727 9319
0526 2077 3579 5305 6515 7842 9394
0538 2103 3992 5352 6562 7877 9548
0550 2214 4104 5375 6601 7948 9633
0562 2294 4117 5534 6625 8142 9767
0760 2393 4207 5552 6699 8436 9786
0850 2507 4333 5560 6846 8510 9843
0851 2589 4361 5594 6969 8580
1023 2705 4563 5630 7001 8720
1076 2726 4675 5652 7207 8882
1092 3026 4705 5659 7351 9032
1126 3031 4710 5669 7391 9208

# దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి బెయిల్ మంజూరు

**పులివెందుల, మార్చి 11, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిలును సోమవారం మంజూరు చేసింది. 2021 నవంబరు 17న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శివశంకర్‌రెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టుచేశారు.

సిబిఐ కోర్టు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిని రిమాండ్‌పై చంచల్ గూడ సెంట్రల్ జైలుకు పంపించారు. ఈ నేపథ్యంలో హైదరాబాదు హైకోర్టు సోమవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.2 లక్షలతో రెండు షూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. అలాగే హైదరాబాదు విడిచి వెళ్లకూడదని, పాసుపోర్టు సరెండరు చేయాలని, ప్రతి సోమవారం హైదరాబాదు సిసిఎస్ పోలీసుల ముందు హాజరు కావాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## 50 ఆలయాల అభివృద్ధికి

# శ్రీవాణి ట్రస్ట్ నిధులు

**తిరుమల,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో 15 చారిత్రాత్మక,పురాతన ఆలయాలు,13 టిటిడి నిర్మించిన ఆలయాలతో బాటు ఆధీనంలోకి తీసుకున్న 22 ఆలయాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు శ్రీవాణి ట్రస్టునిధులు ఉపయోగించేందుకు నిర్ణయించారు. టిటిడి ఐటి సేవలకోసం టైర్ 3 డేటా సెంటర్, డిజాస్టర్ రికవరీ సెంటర్‌లు ఐదేళ్లపాటు నిర్వహణకు 12కోట్లు రూపాయలు మంజూరు చేస్తూ ఆమోదించారు. సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేవాదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, శిద్దా వీరవెంకటసుదీర్‌కుమార్, వై.సీతా రామిరెడ్డి, బాలసుబ్రమణియన్, పళనిస్వామి, సిద్ధవటం యానాదయ్య, ఆర్.వెంకటసుబ్బారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం పాల్గొన్నారు. పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. టిటిడిలో గతంలో చాలామంది నోటిఫికేషన్, రూల్ ఆఫ్ రిజర్వేషన్(ఆర్ఓఆర్)ద్వారా కాకుండా బోర్డు ఆమోదంతో పరిపాలన సౌలభ్యం కోసం కాంట్రాక్టు, పొరుగుసేవల ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. జిఒ నంబర్ 114 ప్రకారం కొన్ని నిబంధనలను సడలించి వారి సేవలు ఉపయోగించుకునేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపేందుకు సిద్ధమయ్యారు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం ఉపయోగంలో ఉన్న యాత్రికుల వసతి సముదాయం (పిఎసి)-1లో 10 లిఫ్టులు ఏర్పాటు చేసేందుకు టెండర్ ఆమోదించారు. తిరుమలలో బాలాజీనగర్ తూర్పువైపు,పద్మావతి విశ్రాంతి భవనం ఔటర్ కారిడార్ ప్రాంతంలో మిగిలిపోయిన ఫెన్సింగ్‌ఏర్పాటుకు 1.50కోట్లు రూపాయలు నిధులు మంజూరుకు ఆమోదించారు. 14కోట్ల రూపాయలతో తిరుమలలోని టిటిడి ఉద్యోగుల పాత సిటైప్ క్వార్టర్స్, డిటైప్,కొత్త సిటైప్, డి టైప్ క్వార్టర్స్‌లలో మిగిలిన ఉన్న 184 క్వార్టర్ల అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆమోదం తెలిపారు. ఐటి స్టాండర్డ్ ప్రోటోకాల్ ప్రకారం లైఫ్‌సైకిల్ మేనేజ్‌మెంట్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఏడు సంవత్సరాలకోసారి టెక్ రీప్లేస్‌మెంట్ చేయాలని, ఇందులో భాగంగా ఐదేళ్లపాటు డేటా సెంటర్ల నిర్వహణకు 12కోట్లు రూపాయలు మంజురుకు ఆమోదించారు.

తిరుమల మొదటి ఘాట్‌రోడ్డులో ప్రమాదవశాత్తు మరణించిన తిరుమల ఆలయ పరిచారక యతిరాజన్ నరసింహన్ కుటుంబానికి 5లక్షలు రూపాయలు ఆర్థికసాయం ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్, ఎన్నికల కోడ్ త్వరలో రానుండటంతో సోమవారం టిటిడి పాలకమండలి సమావేశం సాదాసీదాగా ముగిసింది. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా హైదరాబాద్-తిరుపతి,విశాఖపట్నం-తిరుపతి మధ్య నడిచే పలు విమానాలు ఏకంగా శేషాచలం కొండలపై తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంపై ప్రయాణిస్తున్నాయి. ఈ విమానాలు ఆలయం మీదుగా వెళ్లడాన్ని ఆగమశాస్త్ర నిబంధనలు అంగీకరించవు. ఈ నేపథ్యంలో తిరుమలను నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించే పరిస్థితి లేదని సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ తేల్చడంతో పాలకమండలిలో నిర్ణయం తీసుకోలేదు.

## వారం - వర్జ్యం

**తేది: 12-03-2024,మంగళవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
విదియ ఉ 7:54,తదియ పూర్తి
రేవతి రా 8:29 వ,ఉ 09:46 -11:12,
దు:ఉ 08:51 - 09:39, 2) రా 11:12-12:00
శుభసమయం ఉ.5:30-6:30,
రాహుకాలం - మ . 03:00-4:30 వరకు

## వార్తాఫలం

**మేషం**:ప్రయాణాలలో నూతన మిత్రులపరిచయాలుకలుగును. పోటీ పరీక్షల్లో పాల్గొంటారు.

**వృషభ**: కాంట్రాక్టులు పొందుతారు.సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మిథునం**:బంధువుల నుంచి విలువైన సమాచారం అందుతుంది. శుభకార్యాలు ఘనంగా చేస్తారు.

**కర్కాటకం**: విందు, వినోదాలలో పాల్గొంటారు.నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**సింహం**: సంతానంతో కలిసి ఆనందంగా గడుపుతారు.పాత బాకీలు తీరుస్తారు.

**కన్య**: : కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ధన లాభం.

**తుల** : అరుదైన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తాయి.నూతన వస్తు, వస్త్ర కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం**:ముఖ్యమైన వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. సూటిగా నడుచుకుంటారు.

**ధనుస్సు**: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. కీళ్ల నొప్పులు బాధిస్తాయి.

**మకరం** :నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.కాంట్రాక్టులు పొందుతారు.

**కుంభం**:దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**మీనం** :దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. వస్త్ర లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఎన్నికల కోడ్ వస్తే సిఫార్సులేఖల స్వీకరణ రద్దు

**తిరుమల,మార్చి 11 ప్రభాత వార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికలకు మరి కొద్ది రోజుల్లో నోటిఫికేషన్ వెలు వడనున్న నేపథ్యంలో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు స్వీకరణ అంశంపై సోమవారం టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ప్రతిరోజూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అధి. కార వైసిపి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు.ప్రజాప్రతినిధులు తదితరులు తమతమ కావలసిన వారికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాల సిఫార్సు లేఖలు జారీచేస్తున్నారు. అంతేగాక ఇతరరాష్ట్రాల మంత్రులు, ఎంపిలు, కేంద్రమంత్రులు ,ఐఏఎస్,ఐపిఎస్ అధికారుల సిఫార్సు లను పరిగణనలోనికి తీసుకుని అవకాశం మేరకు దర్శనాలు జారీచేసేవారు. అయితే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే ఆ తరువాత దర్శనాల సిఫార్సు లేఖలు స్వీకరణ రద్దుచేస్తూ పాలకమండలి నిర్ణయం తీసుకుంది.

## నరసాపురం టౌన్ ఎస్సై, రైటర్ అరెస్ట్

**ప్రభాతవార్త : నరసాపురం.** నరసాపురం టౌన్ పోలిస్ స్టేషన్‌లో సోమవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా సిబ్బందితో దాడిచేశారు. ఏలూరు ఏసిబి ఇన్‌చార్జ్ డిఎస్పీ శ్రీహరిరాజు ఆధ్వర్యంలో ఈ దాడి నిర్వహించారు. నెం. 498 కేసులో లంచం అడగటంతో సంబంధిత వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఎస్సై ప్రసాద్‌కు ఇరవై వేలు, రైటర్ నాగేశ్వరరావుకి ఇరవై ఐదు వేలు ఇవ్వటంతో ఏసీబీ సిబ్బంది వారిరువురిని ట్రాప్ చేశారు. ఇచ్చిన నగదు జీపులో పెట్టి వెళ్ళిపోతుండగా ఎస్సై ప్రసాద్‌ని ఏసిబి అధికారులు పట్టుకున్నారు.


PAPER PUBLICATION (SUBSTITUTED SERVICE)
FORM NO. 14 [SEE REGULATION 33(2)]

**OFFICE OF THE RECOVERY OFFICER-II**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhaptnam-530020

**DEMAND NOTICE**

(Notice under sections 25 to 28 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 and Rule 2 of Second Schedule to the Income Tax Act, 1961)

**R.P.No. 334 of 2023 in OA No. 45 of 2019**

**Union Bank of India, SME Branch, Visakhapatnam**
**versus**
**M/s. ARAR Steels & Others**

To
**(CDR 1)** M/s ARAR Steels, # 45-58-18-1/10, Flat No. 302, Rajeswari Plaza, Narasimha Nagar, Akkayyapalem, Visakhapatnam-530024.
**(CDR 2)** Sri Kolli Rajesh, S/o Sri Kolli Satyanarayana Vara Prasad, Flat No. 302, Rajeswari Plaza, Narasimha Nagar, Akkayyapalem, Visakhapatnam-530024.
**(CDR 3)** Mrs. Chinnari Sree Ramya, W/o Sri Chinnari Rajesh, Flat No. 4, #8-3-8, 4th Floor, Sai Ramakrishna Enclave, Pedawaltair, Beside Airtel Office, Visakhapatnam
**(CDR 4)** Sri Vattikuti Pardha Saradhi, S/o V.Suryanarayana Rao, D.No. 29-2-16, Prakasaraopeta, Maharanipeta, Visakhapatnam

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM in **OA/45/2019** an amount of **Rs.3,26,02,433.90 ps (Rupees Three Crore Twenty Six Lakhs Two Thousand Four Hundred Thirty Three and Paise Ninety Only)** along with pendentellite and future interest @ 12.25% p.a. with monthly rests w.e.f. 24-04-2019 till realization and costs has become due against your (Jointly and Severally / Fully / Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing
4. You are hereby ordered to appear before the undersinged on **19-03-2024** at **10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will be liable to pay :
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

**Given under my hand and the seal of the Tribunal, on this date 06-02-2024.**

**(B.N.S.V.S.K. BANGARRAJU)**
**RECOVERY OFFICER**


# రైలు ఢీకొని ఇద్దరు కార్మికులు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

### ప్రమాదానికి అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటున్న మృతుల బంధువులు

### ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆర్‌పిఎఫ్ డిఎస్‌పి మురళీకృష్ణ

**తుగ్గలి,మార్చి 11,ప్రభాతవార్త** మండల పరిధిలోని రాంపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల కిష్టన్న(64),ఏకాసి ఓబులేసు(42)లు గుంతకల్లు వైపు నుండి డోన్‌కు వెళ్తున్న (07822 నంబరు) రైలు ఢీకొని దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని మద్దికెర,తుగ్గలి రైల్వేస్టేషన్ల మద య 341-22కి.మీ వద్ద రాంపల్లి గ్రామానికి చెందిన కొంతమంది ప్రైవేటు రైల్వే కార్మికులు రైల్వే లైను మరమత్తు పనులు చేస్తున్నారు. అయితే ఒకే సమయంలో ఒక లైన్‌లో తుగ్గలి నుండి మద్దికెరకు గూడ్స్ రైలు,మరొక లైన్‌లో మద్దికెర నుంచి తుగ్గలికి డెమో రైలు ఒకే సమయంలో రావడం జరిగింది. అయితే రైళ్ల శబ్దానికి రైల్వే లైన్ మరమత్తు పనుల్లో నిమగ్నమైన ప్రైవేటు కార్మికులను డెమో రైలు ఢీకొనడంతో రాంపల్లి గ్రామానికి చెందిన ప్రైవేటు కార్మికులు గుజ్జుల కిష్టన్న,ఏకాశి ఓబులేసులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కొప్పు కాశీ అనే వ్యక్తికి తీవ్ర గాయలయ్యాయి. రైలు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న మృతుల బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని రైల్వే లైన్ల మధ్య జీవులుగా పడి ఉన్న మృతదేహాలను చూసి బోరున విలపించారు. రైల్వేలైన్ మరమత్తు పనులు చేసే సమయంలో రైల్వే పనులను పరిశీలిస్తూ ప్రైవేటు కార్మికులకు తగు జాగ్రత్తలను చెప్పవలసిన రైల్వే అధికారులు కానీ సిబ్బంది కానీ ఆ ప్రాంతంలో లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతుల బంధువులు ఆరోపిస్తున్నారు. రైలు శబ్దాలను గమనించక లైను మరమత్తు పనిలో ఉన్న ఇద్దరు ప్రైవేటు కార్మికులను రైలు ఢీకొనడంతో వారు అక్కడికక్కడచి మృతిచెందారని మృతుల బంధువులు ఆరోపిస్తున్నారు. మృతిచెందిన గుజ్జుల కిష్టన్నకు ఇటీవల భార్య మృతిచెందారు. ఒక కుమారుడు,కుమార్తె ఉన్నారు. అలాగే మృతిచెందిన ఏకాశి ఓబులేసుకు భార్య లక్ష్మీదేవి, చిఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు వున్నారు. మృతిచెందిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ.30 చిలక్షలు నష్ట పరిహారం చెల్లించాలన్నారు.

## రూ.85వేల కోట్ల వ్యయంగల ఆరు వేల ప్రాజెక్టులు నేడు జాతికి అంకితం..

### - నేడు పట్టాలకెక్కనున్న వందేభారత్ రైళ్లు..



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ డిసిఎం మనోజ్

**గుంతకల్లు రైల్వే, మార్చి 11 ప్రభాతవార్త** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ రూ.85వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఆరు వేల భారీ ప్రాజెక్టులను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఈ నెల 12న మ ంగళ వారం వర్చువల్ ద్వారా జరిగే కార్యక్రమంలో ప్రారంభించడం తో పాటు, మరికొన్నింటిని శంకుస్థాపనలను చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డిసిఎం మనోజ్‌నాగరాజన్ తెలిపారు. చి సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశలో డిసిఎం సోమశేఖర్ నాయుడుతో కలిసి ఆయన మాట్లాడారు. గుంటూరు-గుంతకల్లు మధ్య చేపట్టిన 401.47 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గంలో ఇప్పటికే పూర్తి అయిన దాదాపు 303 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గానికి ప్రధాని మోదీ నేడు జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. చి ప్రయాణికులు సౌకర్యార్థం సికింద్రాబాద్-విశాఖపట్నం-సికింద్రాబాద్‌ల మధ్య అదనంగా మరో వందేభారత్ ఎక్స్ ప్రెస్‌తోపాటు, దేశ వ్యాప్తంగా 10 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వన్ స్టేషన్-వన్ ప్రోడక్ట్స్ పథకం కింద దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1650 రైల్వేస్టేషన్లలో ఉత్పత్తి విక్రయ కేంద్రాలను, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఏర్పాటు చేసిన 223, గుంతకల్లు డివిజన్ పరిధజలో 23 విక్రయ కేంద్రాలను ప్రధాని ప్రారంభించనున్నట్లు తెలిపారు. మూడవ గతిశక్తి కార్గో టెర్మినల్‌లలో, నక్కనదొడ్డి ఐఒసికి సంబంధించి ఒకటి, ముద్ద నూరు, ప్రసన్నాయనపల్లి రైల్వే స్టేషన్‌లలో గూడ్స్ షెడ్‌లను, చి తిరుపతిలో ఏర్పాటు చేసిన జన ఔషధ కేంద్రానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సాయి ప్రసాద్‌రావు, సుశ్రుల్ గుప్తా, హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతకృష్ణశర్మకు ఘన నివాళులు



**తిరుపతి,మార్చి 11ప్రభాతవార్తప్రతినిధి:** తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తనలను రాగిరేకుల నుండి పరిష్కరించి , గ్రంథస్తం చేయడంతో బాటు వందల కృతులను స్వరపరిచిన సంగీత సాహిత్య విద్వాంసుడు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ అని వక్తలు కొనియాడారు. 45వ వర్థంతిని పురస్కరించుకుని సోమవారం ఉదయం అన్నమాచార్య కళామందిరంలో, పద్మావతివర్సిటీ కూడలిలో ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణశర్మ, ఆచార్య రాళ్ళపల్లి దీప్త, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


**OFFICE OF THE RECOVERY OFFICER-II**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**FORM-17**
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)

**NOTICE FOR SETTLING A SALE PROCLAMATION**

**R.P.No. 232 of 2017 in O.A. No. 464 of 2015**

**Union Bank of India, Visakhapatnam**
**Versus**
**M/s SLS Agro Forms, Rep. by its prop. Mukala Satyavathi and others**

To
**(CD-1) M/s. SLS Agro Forms, Rep. by its prop. Mukala Satyavathi, W/o** Late Ramu Naidu, D.No. 1-6, Neela Kantarajupuram, Vepada Mandalam, Vizianagaram Dist
**(CD-2) Smt. Mukkala Satyavathi,** W/o Late Ramu Naidu, D.No. 1-6, Neela Kantarajupuram, Vepada Mandalam, Vizianagaram District
**(CD-3) Sri Salepu Sanyasi Rao,** S/o Late Appala Naidu R/at D.No. 48-3-24, BC Road, Gajuwaka, Visakhapatnam-26
**(CD-4) Sri Salepu Pentayya,** S/o Late Appala Naidu, R/at D.No. 48-3-24, BC Road, Gajuwaka, Visakhapatnam
**(CD-5) Sri M.V. Satyanarayana,** S/o Late Ramu Naidu, D.No. 1-6, Neela Kantarajupuram, Vepada mandalam, Vizianagaram District

Whereas in execution of Recovery Certificate dated **12.07.2017** in O.A.No. 464/2015 for **Rs.39,20,667.07 ps.** with future interest @11.50% p.a. with monthly rests from **01.07.215** till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the certificate debtors/Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fiexd for drawing up the proclamation of sale and settling the terms therof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

**SPECIFICATION OF PROPERTY : SCHEDULE PROPERTY NO. (BELONGS TO D2) : Item No. 1 :** All those land of an extent of Acs. 2.42 cents or 11712.80 sq. yds., in S.No. 12- 8 in patta No. 342 in Nallabilli village, Vepada Mandalam, Vizianagaram district and **bounded as follows**: East: Chakali Banda, West: Bandla Bata, South: Dry land of Mukula Nookam Naidu,North: Chakali Banda.

**Item No.2:** All those land of an extent of Acs. 3.42 cents or 16552.80 sq. yds., in S.No.13/2 in patta No. 342 in Nallabilli village, Vepada Mandalam, Vizianagaram district and **bounded as follows:** East: Dry land of Karri Demudu, West: Kakaravani Cheruvu, South: Dry land of Allaboni Satyam,North: Dry Land Vechalapu Venkata Rao

**SCHEDULE PROPERTY NO.2(Belongs to D2) :** All those land of an extent of Acs. 0.36 cents, and in that a House is situated only in Acs. 0.9 cents, or 436.3 sq. yds., in S.No. 173/4 in patta no. 153 in Chinagudipala Village, Vepada mandal, Vizianagaram District and **bounded as follows:** East: Road, South: Site belongs to Malla Ramulu,West: Site belongs to Simhadri Appadu, North: C.C. Road.

**SCHEDULE PROPERTY NO.3 (Belongs to D3 & D4) : Item No.1:** All piece of land of an extent of Acs. 0.11 cents, out of total extent of Acs. 0.22 cents situated in S.No. 375/14 Zeroith Mettu in Maredupudi Village, Sabbavaram SRO, Visakhpatnam District and **bounded as follows:** East: Salapu Appa Rao Zeroith Mettu West: Salapu Sannibabu Zeroithi Mettu, South: Salapu Veru Naidu Zeroith Mettu,North: Gedda.

**Item No.2:** Visakhapatnam District, Sabbavaram SRO, Maredupudi village, Zeroithi Mettu, S.No. 359/3, Patta No. 15, an extent of Acs. 8.02 cents.

**Item No.3:** Visakhapatnam District, Sabbavaram SRO, Maredupudi village, Zeroithi Mettu, S.No. 359/4, Patta No. 15, an extent of Acs. 4. 40 cents. Item No. 2 and Bounded as follows : East : Gedda, West : Vandnala Tata Zeroithi Mettu, South : Salapu Nilakanta Zeroithi Metttu, North : Egala Venkunaidu Zeroithi Mettu and Gedda.

Items 2,3 out of which Acs. 0.54 cents or 0.216 hectors i.e., 2613.6 sq.yds., or 2185.23 sq.meters only.

Total extent of Acs. 0.65 cents or 0.26 hectors i.e., 3146 sq.yds or 2630 sq.meters.

**(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 30th January, 2024)**

**(B.N.S.V.S.K.BANGARRAJU)**
**RECOVERY OFFICER-II**
**Debts Recovery Tribunal, Visakhapatnam**





వార్త

తమ కళ్ళమూలంగానే పక్షులు వలలో చిక్కుకుంటాయి. అలాగే తమ మాటల మూలంగానే మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటారు.

-ట్రోయ్‌గార్డెన్

# సంక్షేమం పేరుతో సంక్షోభం వద్దు

'దొంగతనంబునందు, దొంగతనంబునందు భాగ్యవంతునికి ఏదైనా బాధలేదు'ఇది ఎవరిని ఉద్దేశించి ఏ సందర్భంలో ఎంతకాలం క్రితం అన్నారోకానీ ఇందులో చాలా అర్థంఉంది. అంతకుపూర్వం కూడా శ్రీనాథ కవి ' సిరిగలవానికి ఎందరు భార్యలున్నా పర్వాలేదు కానీ బిచ్చమెత్తుకునే వాడికి నీకెందుకు ఇద్దరు భార్యలని' ఏకంగా పరమశివుడినే ప్రశ్నించాడు. అప్పుడే కాదు నేడు కూడా లక్ష్మీకాటక్షం లేకపోతే జీవనం సాగించడం ఎంత దుర్భరంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ, ప్రభుత్వం కానీ, సంస్థలు కానీ, కనీస ఆదాయం లేకుండా నడిపించడం సాధ్యంకాదనేది వాస్తవం. అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ బలహీన, బడుగు వర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు వివిధ పథకాల ద్వారా ప్రభుత్వాలు వెచ్చిస్తున్న ఈ రోజుల్లో పాలకులకు నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మనది సంక్షేమ ప్రభుత్వం. దారిద్ర్యరేఖకు దిగువనున్న నిరుపేదలకు చేయూతనందించాల్సిన అవసరం ఉంది. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. సంక్షేమ కార్యక్రమాలు లెక్కకు మించి అమలు చేస్తున్నప్పుడు నిధులు ఎంత అవసరమో ప్రస్తావించాల్సిన పనిలేదు. ఇందుకోసం ప్రజల మీద భారం వేయాల్సిందే. అధికారంలో ఎవరు ఉన్నా ఏదో ఒక రూపంలో ప్రజల వద్ద నుంచి డబ్బు వసూలు చేయడం తప్పదు. కానీ అందుకు ఒక పద్ధతి, విధానం ఉండాలి. మార్గం ఉండాలి. ఈ నిధుల సేకరణలో ప్రజలకు కష్టనష్టాలు ఉండకూడదు. అది మోయలేని భారంగా కాకూడదు. పన్నుల విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం వెనుకాడడం లేదు. పన్నుల కారణంగానే ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక్క నిత్యావసర వస్తువులే కాదు వైద్యం, విద్య, ఒకటేమిటి అన్ని రకాలుగా వ్యయం అందుకోలేనంతగా పెరిగింది. రోజూ రెక్కాడితే కానీ డొక్కాడని వారి సంగతే కాదు మధ్యతరగతి ప్రజలు, ఎగువ మధ్యతరగతి వర్గాలు అల్లాడిపోతున్నారు. సంక్షేమ కార్యక్రమాలు పెరిగేకొద్దీ ఆదాయం పెంచుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అప్పులు తీసుకున్నా వడ్డీల రూపంలో కూడా భారం పడుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా పన్నులు ఎక్కడ వేయాలి? ఎలా వేయాలి? అనేది పాలకుల నిత్యాన్వేషణగా మారిపోయింది. మద్యంవిషయంలో ప్రభుత్వం ఆర్థికపరంగానే కాదు, ఆరోగ్యపరంగా కూడా ప్రజలతో ఆడుకుంటుంది. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా మారిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. యేడాది యేడాదికి మద్యం ఆదాయం పెంచుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం తెలంగాణలోనే ఈ ఆర్థిక సంవత్సరంలో నలభైవేల కోట్ల రూపాయలకుపైగా ఆదాయం ఉంటుందని అంచనా వేస్తున్నారు. కేవలం ఆదాయం పెంచుకునేందుకే టార్గెట్‌లు పెట్టి మద్యం విక్రయాలు చేస్తున్నారు. బెల్టుషాపులతో ఎన్నికోట్ల మంది ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారో ప్రధానంగా అనారోగ్యానికి గురై కొందరు శాశ్వత రోగాలపాలై మంచం పట్టి కృంగి కృశించి పోతున్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరొకపక్క మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డుప్రమాదాల్లో అధికశాతంవాహన చోదకులు మద్యంమత్తులో ఉన్నవారేనని దర్యాప్తు అధికారులే అంగీకరిస్తున్నారు. ఇక అత్యాచారాలు, హత్యలు, దోపిడీలు, దొంగతనాలు లాంటి నేరాలు పెరగడానికి మద్యం మత్తే కారణమవుతున్నది. మద్యం మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి. మద్యపానానికి డబ్బు ఇవ్వలేదని సొంత తండ్రినే కుమారుడు చంపుతున్న ఉదంతాలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా ఆదాయం కోసం మద్యాన్ని వదిలిపెట్టే పరిస్థితుల్లో పాలకులు లేరు. వాస్తవంగా మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు మనకు అందించిన అమృతసందేశం. మద్యపానానికి బానిసలై, అనారోగ్యంపాలై కుటుంబాలే రోడ్డున పడుతుండడంతో ఆనాడు ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీనుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగానే రాయలసీమ, ఆంధ్రప్రాంతాల్లో ఆనాడు దీనిని విజయవంతంగాఅమలు చేశారు. మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగామద్యం తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలోనూఆనాడు ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా వ్యవహరించింది. తాగుబోతులు అంటే ప్రజల్లో ఆనాడు హేయభావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు విజయం సాధించారనే చెప్పొచ్చు. ఒకదశలో మద్యం రక్కసి రాష్ట్రాన్ని వదిలిపెట్టక తప్పదనే పరిస్థితి తీసుకువచ్చారు. కానీ కొందరు రాజకీయ నాయకుల జోక్యంతో మద్యపాన నిషేధానికి తూట్లు పొడవడం ఆరంభించి ఇప్పుడు ఆదాయం కోసం ప్రభుత్వమే తాగించే పరిస్థితికి చేరుకుంది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోతున్నది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచి పనులు చేసినా, ఎంత డబ్బు వెదజల్లినా మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా పాలకులు విశాల దృక్పథంతో ఆలోచించాలి. సంక్షేమం పేరుతో సంక్షోభం సృష్టించడం ఏమాత్రం సమంజసంకాదు.

నిన్నటి తప్పుల గురించి కాని రేపు రాబోయే కష్టం గురించి కాని దిగులుపడటమే అతి గొప్ప కాలహరణం.



మహాత్మాగాంధీ

ప్రతి వ్యక్తి గొప్పవాడు కావడానికి ప్రయత్నించవచ్చు. కాని అది ఇతరుల పతనం ద్వారా మాత్రం కాకూడదు.



జాన్సన్

## ప్రజావాక్కు



### శబ్దకాలుష్యంతో ఇబ్బందులు

ప్రతి నిత్యం దేవుని మందిరాల వద్ద, అనేక ఉత్సవాల సందర్భంగా, ఊరేగింపుల సందర్భంగా పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లతో, డీజేబాక్స్‌లతో పెద్దగా భరించరానంత శబ్దంతో పాటలు పెట్టడం ఈ మధ్యకాలంలో ఫ్యాషన్ అయిపోయింది. ఈ శబ్దకాలుష్యం మూలంగా పసిపిల్లలు, వృద్ధులు, వ్యాధిగ్రస్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. పసిపిల్లలు ఎంతో భయపడుతున్నారు. ఎంతో మందికి నిద్రాభంగం. రాత్రివేళల్లో ఎవరికీ ప్రశాంతత ఉండడం లేదు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు. చదువుపై ఏకాగ్రత చూపలేకపోతున్నారు. మానసిక రోగులకు,గుండె జబ్బులున్నవారికి మరీ ప్రమాదకరం. అధికారులు శబ్దకాలుష్యాన్ని అరికట్టాలి. శబ్దకాలుష్య నివారణలో అందరూ భాగస్వాములు కావాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపలి

### కృషి చేయాలి

రామప్పకి యునెస్కో గుర్తింపు వచ్చేందుకు కృషి చేసినట్టే వెయ్యి స్తంభాల గుడికి కూడా యునెస్కో గుర్తింపు వచ్చేందుకు కృషి చేయాలి. కాకతీయ రాజు రుద్రదేవుడు తన స్వతంత్రను ప్రకటించుకోవడానికి గుర్తుగా వేసిన హనుమకొండ శాసనం, కట్టిన రుద్రేశ్వర ఆలయం తెలంగాణ చారిత్రక ఆస్తి కాబట్టి యునెస్కో గుర్తింపు వల్ల మన చరిత్ర విశ్వవ్యాప్తంగా మారి ఎక్కువ మంది పర్యాటకులను కూడా ఆకర్షించే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. అది మాత్రమే కాదు ఓరుగల్లు కోట కూడా అందుకు అర్హమైనదే.

-భారత అవినాష్, జనగామ

### రక్షణ కల్పించాలి

చదువుల కోసం ఉన్న ఊరిని వదిలి వచ్చి వసతి గృహాల్లోఉంటున్నఅమ్మాయిలు తీవ్రఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. అమ్మాయిలు ఉంటున్న వసతి గృహంలోకి అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి అందులో ఉండే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అలాగే ఇటువంటి సంఘటనలు జరిగితేకానీ ప్రభుత్వం సమస్య పరిష్కారానికిసరైన చర్యలు తీసుకోవడం సమంజసం కాదు. కావునా ఇకనైనా అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లో, వసతి గృహాల్లో రక్షణ సదుపాయాలు మెరుగుపరచాలి.

-కె.ఆదిత్య, హైదరాబాద్

### నమ్మినవారికే ఓటు వేయండి

ఎన్నికలకాలం. తెల్లారకముందే వినపడుతున్న మైకుల శబ్దాల్లో తమ నాయకుల గొప్పతనాన్ని ప్రతినాయకులపై దూషణను వింటూనే నిద్ర లేస్తున్నాం. ప్రజల సమస్యల పరిష్కారాల వాగ్దానాలు వినపడుతున్నట్టు లేదు. పనిలేకుండా పాటల డిజి స్పీకర్ల గర్జింపులు, పాదయాత్రలతో పలకరింపులు, ఇవన్నీ మీ గుమ్మం గడప తొక్కి ఓటు కోసం మీ క్షేమాలు విచారిస్తున్నప్పుడు పొంగిపోకుండా,మీ మనసులో ఉన్న నాయకుల కోసం కుంగిపోకుండా రాష్ట్ర సంక్షేమం, విషయం కన్ఫ్యూజన్ లేకుండా గుర్తుచేయండి. మీ ఆలోచనలకు తగ్గ నాయకుడిని మీకు గుర్తించగలిగిన వానికి పార్టీతో పనిలేకుండా తప్పక ఓటు వేయండి. మనకెందుకులే అనుకూంటూ మనం నిద్రనటిస్తే గుక్కెడు నీళ్ల కోసం, పట్టెడన్నం కోసం కొత్తగా కొలువుదీరే ప్రభుత్వాల కోసం పడిగాపులు కాసే వాళ్లెంతోమంది శాశ్వత నిద్రలోకి జారుకుంటారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### కాంగ్రెస్ పార్టీలో కష్టజీవులెందరో

తాను చాయ్‌వాలానని చిన్నతనంలో గుజరాత్ రైల్వే స్టేషనులో చాయ్ అమ్ముకుంటూ తిరిగానని ప్రధాని నరేంద్రమోడీ తరచు చెబుతుంటారు. ఇది ఎంతవరకు నిజమో తెలియదు. కాని పెద్ద సంసారాన్ని పోషించడానికి తండ్రి పడుతున్న కష్టాన్ని చూడలేక చిన్నతనంలో ఇంట్లోంచి వెళ్లిపోయి రైల్వే స్టేషన్ సమీపంలో బూట్‌పాలిష్ కూలి పనిచేసి రైల్వేస్టేషన్‌లో తినుబండారాలు అమ్ముతూ రాత్రింబవళ్లు అదే రైల్వేస్టేషను ఫ్లాట్‌ఫారమ్‌లో ఉన్న లైట్ల కింద చదువుకొని అక్కడే పడుకుని ఇలా ఎన్నో కష్టాలు పడి ఉన్నత స్థితికి వచ్చారు. లాయరుగా, జడ్జిగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవడమే కాక కేంద్ర ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వశాఖలను కూడా సమర్థవంతంగా నిర్వహించిన వారు పి.శివశంకర్‌గారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### అవినీతిని అంతమొందించాలి

ఈ మధ్యకాలంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు బరి తెగించి ప్రజల నుండి ప్రభుత్వం ద్వారా తీసుకునే వేలాది రూపాయల వేతనాలు చాలక,మరీ కక్కుర్తికి,అత్యాశకుపోయి మామూళ్ల మత్తులో జోగాడుతున్న వైనం ఈ సమాజానికి సంబంధించి అత్యంత సిగ్గుచేటైనా, జుగుప్సాకరమైన విషయం.

-బి.మధు బేతంచెర్ల, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఈసారైనా నవభారతం ఆవిష్కృతమవుతుందా?

**త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక స్వాతంత్ర్యం తీసుకొచ్చినప్పటికీ ముస్లింలను, ఇతర మైనార్టీలను దేశ ద్వితీయ శ్రేణిపౌరులుగా చూస్తుండడం పట్ల ఆక్షేపణీయంగా ఉంది. మణిపూర్‌లో మియాలు కుకీల మీద చేస్తున్న దాడులు సభ్యసమాజం తలదించుకొనే విధంగాఉన్నాయి. జిఎస్టీప్రభావం చిరువ్యాపారులకు పెనుభారంగా మారింది. అవినీతి అనేది యధాతథంగా కొనసాగుతున్నది. పెద్దనోట్ల రద్దు ప్రభావం కూడా సా మాన్యుల ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. రెండు,మూడు వందల మంది నల్లకుబేరుల చేతుల్లో దేశం బందీగా మారిన మాట వాస్తవం. దరిద్ర భారతంవెళ్లి రైతు భారతం ద్వారా సమభావన, నవజీవన, సమసమాజ స్థాపనలతో నవభారతం ఆవిష్కృతం కావాలి. ఈ ఎన్నికల అనంతరం కొత్త పాలకుల ద్వారానైనా నవభారతం వస్తుందేమో వేచిచూడాలి.**

తిప్పినేని రామదాసప్ప నాయుడు

భారత రాజకీయ యవనిక మీద మరో ఎన్నికల సంగ్రామం ప్రారంభమైంది. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు దేశ సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికలు 17సార్లు జరిగినాయి.ఇందులో నాలుగుసార్లు మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. ఇప్పుడు 18వసారి ఎన్నికలకు జాతర ప్రారంభమైంది. డెబ్బైఐదు సంవత్సరాల వెనక్కి వెళ్లి ఆ తర్వాత జరిగిన జరుగుతున్న పరిణామాలను ఒకసారి పరిశీలిస్తే అనేక రకాల ఆసక్తికరమైన అంశాలు అవగతమవుతున్నాయి.మనదేశం, మన ఆత్మగౌరవం, మన రాజ్యాంగం, మన పాలనా విధానం అంటూ దేశ స్వాతంత్ర్యం కోసం లక్షలాది మంది అనేక విధాలుగా పోరాడి ఎన్నో అవస్థలుపడ్డారు. కోట్లాది ప్రజల భారత గొంతుకనాడు స్వరాజ్యం కోసం కదం కలిపింది. వేలాది మంది వీరులు అమరులయ్యారు. ఇలా వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రజల కోసం, ప్రజల కొరకు, ప్రజల చేత అనేవిధంగా ప్రజాస్వామ్యం ఏర్పడింది. మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికల ద్వారా త్వరితగతిన అభివృద్ధి సాధించబోతున్నామని చెప్పారు. ఇలా 17 సంవత్సరాలు పాలన సాగించారు. తర్వాత ప్రధానిగా వచ్చిన లాల్‌బహదూర్ శాస్త్రి కేవలం 18 నెలలు మాత్రమే అధికారంలో కొనసాగి కాంగ్రెస్ పార్టీపెద్దలు చెప్పినట్లు నడుచుకున్నారు. ఆ తర్వాత ఇందిరాగాంధీ ప్రధానిగా వచ్చారు. 'గరీబీ హఠావో, (పేదిరకం నిర్మూలన), నినాదాన్ని భుజానికెత్తుకొని దేశమంతా కలియతిరిగారు. మధ్యలో రెండున్నర సంవత్సరాలు మినహా ఈమె కూడా 1966 నుంచి 1984 వరకు ఇంచుమించు 17 సంవత్సరాలు పాలన సాగించారు. నియంతృత్వానికి చరమగీతం పాడి అసలైన ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ కాంగ్రెసేతర పార్టీలు అన్నీ ఒకేకూటమిగా ఏర్పడ్డాయి. 1977లో జనతా పార్టీ కూటమి అధికారంలోకి వచ్చింది.ఈ కూటమి తరపున మొరార్జీ దేశాయ్ ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఏవేవోకొన్ని కార్యక్రమాలు నిర్వహించారు. అనేక పార్టీల కూటమి కావడంతో రకరకాల లుకలుకలు వచ్చాయి.కూటమి చీలిపోయింది. ప్రభుత్వం కూలిపోయింది. పార్లమెంట్‌లో అడుగుపెట్టకుండానే చరణ్‌సింగ్ ఆరునెలలు ఆపద్ధర్మ ప్రధానిగా వ్యవహరించారు.మళ్లీ 1980లో ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నిక అయ్యారు. 1984లో అక్టోబరు 31న దారుణహత్యకు గురయ్యారు. ఇందిరాగాంధీ తర్వాత రాజీవ్ గాంధీ ప్రధానిగా వచ్చారు. 1989 వరకు ఆ పదవిలో కొనసాగారు. 'బేకారీ హఠావో' (యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన) నినాదాన్ని హోరెత్తించారు. 1989లో మళ్లీ కొన్ని పార్టీలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మరో గొడుగు కిందికివచ్చాయి.ఈకొత్త కూటమి ద్వారా 1989 ఎన్నికలలో రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఓడిపోయింది. జనతాదళ్ పార్టీ కూటమి ద్వారా విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రధానిగా ఎన్నికయ్యారు. జాతీయ పార్టీ బిజెపి, ఆ కూటమికి బయటి నుంచి మద్దతు ఇచ్చింది. వి.పి.సింగ్ సామాజిక న్యాయం అంటూ మండల కమిషన్‌ను తెరమీదకు తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా బిసిలకు అగ్రతాంబూలమంటూ 'మండల కమిషన్' సిఫార్సు మేరకు బిసిలకు 27 శాతం రిజర్వేషన్లు తీసుకువచ్చారు. ఇది మరో రూపంలో అవతలి వర్గాల ఆందోళనకు దారితీసింది. దాని ద్వారా విపి సింగ్ ప్రభుత్వం యేడాది కాలానికే కుప్పకూలింది. చంద్రశేఖర్ ఆరు నెలలుప్రధానిగా కొనసాగారు. 1991 మధ్యంతర పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఉన్న రాజీవ్ గాంధీ హత్య చేయబడ్డారు. పివి నరసింహారావు మొదట కాంగ్రెస్ (ఐ)పార్టీకి సారథిగా ఎన్నికై ఆ తర్వాత ప్రధానిగా ఎంపికయ్యారు. అయితే పివి కూడా మైనార్టీ కూటమి ద్వారానే అయిదేళ్లు పాలన సాగించారు. వీరు ఆర్థిక సంస్కరణలకు పెద్దపీట వేశారు. 1996లో పి.వి ప్రభుత్వం ఓడిపోయింది. కాంగ్రెసేతర పార్టీల కూటమి ద్వారా 'యునైటెడ్ ఫ్రంట్' అధికారం చేపట్టింది. దేవేగౌడ పియం పీఠం మీద ఆశీనులయ్యారు.వీరు కూడా యేడాది కాలానికే పదవి నుంచి తప్పుకున్నారు.ఆ తర్వాత ఐ.కె గుజ్రాల్ కేవలం నాలుగు నెలలు ప్రధానిగా కొనసాగారు. 1998 నుంచి 2004 వరకు ఏడు సంవత్సరాలు అటల్‌బిహార్ వాజ్‌పేయి బిజెపి కూటమి ద్వారా ప్రధానిగా వ్యవహరించారు. వీరు సుపరిపాలన, జాతీ యపాలన అనుసంధాన ప్రక్రియ అంటూ ముందుకు సాగారు. 2004లో కాంగ్రెస్ (ఐ) పార్టీ కూటమి అధికారంలోకి వచ్చింది. మన్మోహన్ సింగ్ పదేళ్లు ప్రధానిగా కొనసాగారు. పేదలకు, రైతు కూలీలకు అండదండలు అంటూ పారదర్శక పాలన అంటూ కొన్నిసంస్కరణలు తీసుకువచ్చారు. 2014 లో యుపిఏ కూటమివద్ద ఎన్డీయే కూటమిముందు అంటూ దేశ ప్రజలు మళ్లీ బిజెపి కూటమి అయిన ఎన్డీయేకు అధికారం అప్పగించారు. ఈ ఎన్నికలలో బిజెపికి మ్యాజిక్ ఫిగర్ దాటి 287 సీట్లు వచ్చాయి.నరేంద్రమోడీ ప్రధాని అయ్యారు. నల్లధనం వెలికితీత, నిరుద్యోగ నిర్మూలన, జాతీయస్థాయిలో నదుల అనుసంధానం, అవినీతి నిర్మూలన, పేదరిక నిర్మూలన అంటూ చెప్పారు. 2019ఎన్నికలలో మళ్లీప్రధానిగా మోడీయే ఎన్నికయ్యారు. ఈసారి బిజెపికి 303సీట్లు వచ్చాయి. ఇంకా మోడీ ప్రధానిగా కొనసాగుతున్నారు. పదేళ్లు పూర్తి చేసుకోబోతున్నారు.ఇలా ఎంతోమంది నేతలు ప్రధానులుగా కేంద్రమంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా పాలన అందించారు.అనేక రాజకీయ పార్టీలు దేశ సార్వభౌమాధికారాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుంటూ వస్తున్నాయి. అయినా నేటికీ 140కోట్ల భారత జనాభాలో నలభై కోట్ల మంది పేదలుగా ఇరవై కోట్లమంది అత్యంత నిరుపేదలుగా జీవిస్తున్నారు. కూడు, గూడు,గుడ్డలేని వారు కూడా చాలా మంది ఉన్నారు. నేటి మన పాలకుల విధానాల ద్వారా ధనవంతుడు మరింత ధనవంతుడిగా,పేదవాడు మరింత పేదవానిగా మారిపోతున్నాడు. సగటు మధ్యతరగతి ప్రజలు అప్పుల్లో పుట్టి, అప్పుల్లో పెరిగి అప్పుల్లోనే చనిపోతున్నారు. నాటి ప్రధాని నెహ్రూ మొదటి,రెండు పంచవర్ష ప్రణాళికల కాలాన్ని అప్పటి పరిస్థితులను బట్టి వ్యవసాయరంగానికి పెద్దపీటవేశారు. ఆ వ్యవసాయం రంగమే నేడు రైతులకు గుదిబండగా మారింది. నేటికీ మనదేశంలో 49శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు.రైతులకు గిట్టుబాటు ధర అనేది ఎండమావిగానే మిగిలిపోయింది. ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయికరణతోపాటు భూపరిమితి చట్టాన్ని తీసుకువచ్చి కొంతమేర పేదలకు భూములు పంచడం వంటివి చేశారు. అయితే ఆమె హయాంలో ప్రారంభమైన రాజకీయ అనైతిక పద్ధతులు నేడు వికృత రూపం దాల్చాయి. విపి సింగ్ ఆ రోజు చెప్పిన బిసిలకు రిజర్వేషన్లు అనేవి నేటికీ చట్టసభల్లో బిసిలబిల్లు అనేది అమలుకావడం లేదు. వాజ్‌పేయి హయాంలో జాతీయ స్థాయిలో తీసుకొచ్చిన కొన్ని అనుసంధాన విధానాలు కొంతమేర మంచిఫలితాలు ఇస్తున్నప్పటికీ నదుల అనుసంధానం అనేది ఇంకా పూర్తికాలేదు. నీటి కోసం కొన్ని ప్రాంతాల మధ్య, కొన్ని రాష్ట్రాల మధ్య యుద్ధాలు జరిగే ప్రమాదం ముంచుకొస్తున్నది. మన్మోహన్ సింగ్ హయాంలో తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడంలో నేటి పాలకులు సవాలక్ష కొర్రీలతో అడ్డుకట్టలు వేస్తున్నారు. ఉపాధి హామీ పథకం కూడా వారి హయాంలోనే వచ్చింది.దీనిని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేయవలసిఉంది. మోడీ హయాంలో 370 ఆర్టికల్ రద్దుద్వారా ఒకే దేశం ఒకే ప్రజ' అనేనినాదం బాగున్నప్పటికీ నాటి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ పరిస్థితులు అగుపిస్తున్నాయి అనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.' త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక స్వాతంత్ర్యం తీసుకొచ్చినప్పటికీ ముస్లింలను, ఇతర మైనార్టీలను దేశ ద్వితీయ శ్రేణిపౌరులుగా చూస్తుండడం పట్ల ఆక్షేపణీయంగా ఉంది. మణిపూర్‌లో మియాలు కుకీల మీద చేస్తున్న దాడులు సభ్యసమాజం తలదించుకొనే విధంగాఉన్నాయి. జిఎస్టీప్రభావం చిరువ్యాపారులకు పెనుభారంగా మారింది.అవినీతి అనేది యధాతథంగా కొనసాగుతున్నది. పెద్దనోట్ల రద్దు ప్రభావం కూడా సామాన్యుల ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్తం చేసింది.రెండు,మూడు వందల మంది నల్లకుబేరుల చేతుల్లో దేశం బందీగా మారిన మాటవాస్తవం.దరిద్ర భారతంవెళ్లి రైతు భారతం ద్వారా సమభావన,నవజీవన, సమసమాజస్థాపనలతో నవభారతం ఆవిష్కృతం కావాలి.ఈ ఎన్నికల అనంతరం కొత్త పాలకుల ద్వారానైనా నవభారతం వస్తుందేమోవేచి చూడాలి. •



# దేశంలో పేదరిక నిర్మూలన అంకెల్లోనే?

ఐ.పి.రావు

భారతదేశంలో ఐదు శాతం మంది గత దశాబ్దకాలంలో పేదరికం నుంచి బయటపడ్డారు అని ఘనంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2011-12 కుటుంబ వినియోగ వ్యయ సర్వేతో పోల్చుతూ నేడు నీతిఆయోగ్ నివేదిక పేర్కొంది. కానీ 2011-12 సర్వేలోని ప్రమాణికాలు పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం ప్రస్తుత ఈరోజు ఆదాయం, రుణాలు, ప్రభుత్వ ఉచిత పథకాలు ఆధారంగా పేదరికం తగ్గింది అని ప్రకటించారు.ఇది ఏమాత్రం సమంజసం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, అధిక ధరలు పేద,మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుంటే, పేదరికం తగ్గింది అని ఎలా చెప్పగలరు అని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూ లేనివిధంగా నిరుద్యోగం పెరుగుతుంది. ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో డిగ్రీలు, బి.టెక్ వంటి సాంకేతిక విద్యలో పట్టాలు పొంది మార్కెట్లోకి ప్రవేశిస్తున్న వారికి ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలు లేక అలమటిస్తుంటే, పేదరికం తగ్గింది అని చెప్పడం హాస్యాస్పదం. జాతీయ రహదారులు, పోర్టులు, విమానాశ్రయాలు, దేవాలయాలు, విగ్రహాలు నిర్మాణంచేస్తూ, సామాన్య ప్రజలకు అందుబాటులో లేని వందే భారత్ రైళ్లు ప్రవేశపెడుతూ ఇదే అభివృద్ధి అని, త్వరలో మూడోవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందుతుంది అని నేటి పాలకులు చెబుతూ పేదరికంపై అసత్య ప్రచారం చేస్తున్నారు. ప్రజల కనీస అవసరాలు అయిన కూడు, గూడు, గుడ్డ లేకుండా కొన్ని కోట్ల మంది ప్రజలు దేశంలో కాలం గడుపుతున్నారు. అందుచేతనే కదా అటు కేంద్రప్రభుత్వం,ఇటు రాష్ట్రప్రభుత్వం ఉచిత, సంక్షేమ పథకాలు పెంచుతూపోతున్నారు. వాస్తవంగా ప్రజలు పేదరికం నుంచి బయటపడితే ఉచిత సంక్షేమ పథకాలు తగ్గాలి కదా? మరి రోజురోజుకు పెరగడం ఏమిటి? అని ఆర్థిక నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిజంగా పేదరికం తగ్గితే వలసలు ఆగాలి కదా?రోజురోజుకు అంతర్గత, అంతర్జాతీయ వలసలు పెరగడం ఏమిటి? కనీసం తాగడానికి నీళ్ల లేని ఆవాసాలు దేశంలో అనేక రాష్ట్రాల్లో నేటికీ కనపడుతుంది. డోలీలు పైనే గిరిజనుల ప్రయాణాలు, విద్యుత్ లేని ఇల్లు లక్షల సంఖ్యలో ఉన్నాయి. ఆకలి సూచీలో మనం ఎక్కడఉన్నామో మన అందరికీ తెలుసు.నిత్యావసర వస్తువుల ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు ఎలా మండుతున్నాయో, ఆ మంటల్లో మన వేతనాలు ఎలా కరిగిపోతున్నాయో పాలకులకు తెలియడం లేదా? కేవలం సెన్సెక్స్ నిఫ్టీ సూచీలు రికార్డుస్థాయిలో రాణించడం, జిఎస్టీ ప్రతి నెలా 1.7 లక్షల కోట్ల రూపాయలు రావడంతో దేశం అభివృద్ధి చెందుతున్నది అని పాలకులు చెబుతున్నమాట. మేడిపండు చూడ మేలిమై ఉండు అన్నట్లు ఉంది. వాస్తవానికి పేద,మధ్యతరగతి ప్రజల జీవనప్రమాణాలు ఎలాఉన్నాయో ఇకనైనా పాలకులు గ్రహించాలి.విద్యావైద్య సేవలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలన చేయాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్లో కూడా వ్యవ సాయరంగానికి తక్కువ నిధులు కేటాయించారు. సబ్సిడీలు రాయితీలపై కోతలు విధించారు. ఉన్నత విద్యారంగానికి కేటాయింపులు అంతంత మాత్రమే జరిగాయి. ప్రత్యేకించి యు.జి.సికి 60 శాతం మేర నిధులు తగ్గించడం జరిగింది. నేటికీ దేశ ఆర్థిక వ్యవస్థకువెన్నుముకగా వ్యవసాయ రంగమే ఉన్నది. అటువంటి వ్యవసాయ రంగానికి రైతులకు బడ్జెట్లో నిధులు కోత పడింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో రైతులు పోరాడుతున్న 'కనీస మద్దతు ధర'కు నేటికీ కేంద్ర ప్రభు త్వం భరోసా ఇవ్వకపోవడం గమనార్హం.అంటే వ్యవసాయ రంగం, రైతులపై నేటి పాలకులు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో కనీసం ఎన్నికల వేళ పౌర సమాజం వాస్తవాలు గ్రహించాలి. రాబోయే ఎన్నికల్లో పేద మధ్యతరగతి, రైతులు, యువత ఆశయాలు నెరవేర్చే పార్టీలకు దేశ ప్రజలు అండగా నిలవాలి. •

# కాలుష్యంతోనే ఉష్ణోగ్రత పెరుగుదల

మోటె చిరంజీవి

మార్చి మొదలైంతో లేదో అప్పుడే సూర్యుడు ప్రతాపం చూపుతున్నాడు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో మనుషులే కాదు మూగ జీవాలు కూడా ఇబ్బంది పడుతున్నాయి. పలుచోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మార్చిలోనే ఎండలు ఇలా దంచికొడుతుంటేముమ్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఉదయం 9గంటలు దాటిన తర్వాత బయట అడుగుపెట్టేందుకు జంకుతున్నారు. సాయంత్రం ఎండ తీవ్రత తగ్గిన తర్వాత బయటకు వస్తున్నారు. మిగతా సమయాల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావడం లేదు. గతేడాది మార్చి నెలతో పోల్చితే ఈ యేడాది ఇదే నెలలో ఎండలు పెరగనున్నాయి. గతేడాది మార్చినెలలో 36డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈసారి పెరిగే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళ్లేవారు తెల్లవారుజామున పనికి వెళ్తున్నారు. ఉపాధి పనికి కూడా ఉదయాన్నే వెళ్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు అటకెక్కించిన కూలర్లను కిందికి దించుతున్నారు. కొందరు కూలర్లు కొనేందుకు సిద్ధమవుతున్నారు, మరికొందరు ఎసిలు, ఫ్యాన్లు, కూలర్లకు మరమ్మతులు చేయిస్తున్నారు. మధ్యాహ్నం కూల్‌డ్రింగ్ షాపులు, చెరుకురసం, పళ్ల రసాలు, కొబ్బరిబోండాల దుకాణాల వద్ద రద్దీ కనిపిస్తున్నది. ప్రజలు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు శీతలపానీయాలను ఆశ్రయిస్తున్నారు. ఎండకు తాళలేక చిరువ్యాపారులు మధ్యాహ్నం కాకముందే ఇళ్లకు చేరుకుంటున్నారు. మార్చిలోనే ఇంత ఉక్కపోతగా ఉంటే మరి ఏప్రిల్,మే నెలలో పరిస్థితి ఏంటి?ఈ విధంగా రోజురోజుకు వడగాలులు పెరగడానికి కారణం ఏమిటి అని పరిశీలిస్తే భూమిపై రోజురోజుకు అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మనదేశం సమశీతోష్ణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాతావరణంలో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం పర్యావరణ కాలుష్యం. భూమిపై వివిధ రకాల జీవులు,అవి ఏర్పరచుకునే సహజ నమూనాలు ప్రపంచ పర్యావరణం పనిచేయడానికి సహాయపడుతాయి. కలుషితమైన గాలి, నీరు, క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీ కూడా పర్యావ రణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలాలోహిత కిరణాలు, ఏరోసాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి. తీవ్రమైన వేడి, పొడి గాలుల కారణంగా సంభవించే అడవి మంటలు,



సముద్రపు ఆమ్లీకరణ,వేడెక్కడంవల్ల తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల కారణంగా, తీరప్రాంత వరదలు, అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు ఎక్కువ లోతులలో పెరగడం తరచుగా సముద్రపు వేడి తరంగాలు, పిహెచ్ విలువ తగ్గడం, సముద్రం వేడెక్కడం, మంచుపలకలు ద్రవీకరణ చెందడం ఇవన్నీకూడా పర్యావరణ మార్పులవల్ల వస్తున్నాయి.రానున్న రోజులలో మనదేశం తీవ్రమైన వడగాల్పులతో ఇబ్బందిపడుతుందని వాతావరణమార్పులపై అంతర ప్రభుత్వాలసంఘం నివేదిక గత సంవత్సరం హెచ్చరించింది. తాజాగా ప్రపంచ బ్యాంకు సైతం ఇదే విషయంపై అనేక ఆందోళనకర విషయాలను తెలిపింది. వేడిగాలుల వల్ల భారతదేశంలోని ప్రజల ఆయుష్షు తగ్గి,పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తాయని తెలిపింది. గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ నెలలో 46డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండాకాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. 1981-1990 మధ్యకాలంలో 413 రోజులు, 2011-2020 మధ్యకాలంలో 600 రోజులు తీవ్ర వడగాల్పులు వీచాయని భారత పర్యావరణ విభాగం వెల్లడించింది. అనగా 1990 నుండి 2019లో భారత్‌లో వడగాల్పుల తీవ్రత 15 శాతం పెరిగినట్లు లాన్సెట్ నివేదిక తెలిపింది. ఈ విధంగా ఉష్ణోగ్రతలు పెరగడంవల్ల వడగాలులు వీచి వాటి ప్రభావం అనేక వాటిపై కనిపిస్తుంది. రైతులు వివిధ కార్యాలయాల్లో సిబ్బంది పనిచేయలేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల భూమిపై ఉన్న జీవులపై కూడా ప్రభావం చూపుతుంది. కోళ్ల పెంపకం, గొర్రెల, మేకల పెంపకం, చెరవులలో పెంచే చేపల పెంపకంలో అనుకున్న స్థాయిలోకన్నా దిగుబడి తగ్గుతుంది. ఇవేకాక పాలిచ్చే జంతువులైన ఆవులు, గేదెల్లో కూడా పాల దిగుబడి తగ్గుతుంది. ఉష్ణతాపం రవాణా వ్యవస్థపై కూడా ప్రభావం చూపి, ఆహార ధాన్యాల రేట్లు పెరిగి, ప్రజలకు భారమవుతుంది. ఆహార ధాన్యాల నిలువల కోసం, వాటిని శీతలీకరణ గిడ్డంగుల్లో ఉంచడానికి, వాటిని చల్లపరచడానికి ఎసిలు, కూలర్లు, ఫ్యాన్లు అవసరమవుతాయి. తద్వారా కరెంటు బిల్లు కూడా అధికంగా వచ్చి నష్టపోయే అవకాశం ఉంది. పర్యావరణంలో ఉష్ణోగ్రతల తగ్గుదల కోసం అనేక చర్యలు చేపట్టాలి.చెట్లను అధికంగా నాటడం,వాటిని రక్షించడం ద్వారా కొంతమేర ఉష్ణోగ్రతను అరికట్టవచ్చు. ఒక్కొక్క గృహానికి అనేక వాహనాలు వాడడం, ఎసి రిఫ్రిజిరేటర్లు వాడడం వల్ల మొబైల్ వాడటం, వాటి టవర్ల నుండి వచ్చే రేడియేషన్ ద్వారా ఫ్యాక్టరీలనుండి వెలువడే వ్యర్థాలనుకాల్చడం ద్వారా, వాతావరణం కలుషితమైన భూమిపై కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదలైన ఓజోన్‌పై ప్రభావంచూపి,భూమిపై ఉష్ణోగ్రత, వడగాలులు పెరుగుతాయి.వీటిని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి,క్షేత్రస్థాయిలో ప్రతిష్టంగా అమలు చేసినట్లయితే భూమిపై ఉష్ణతాపాన్ని అరికట్టవచ్చు. •

# 112 జాతీయ రహదారి ప్రాజెక్టులకు పిఎం శంకుస్థాపన

## ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని

**గురుగ్రామ్, మార్చి 11:** ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేలోని హర్యానా సెక్షన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం గురుగ్రామ్‌లో ప్రారంభించారు. అలాగే దేశవ్యాప్తంగా 112 జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఇవి ఏకంగా లక్షకోట్ల రూపాయల విలువైనవి. ఎనిమిది లైన్ల హై-స్పీడ్ ఎక్స్‌ప్రెస్‌వే దేశంలోనే తొలి ఎలివేటెడ్ హైవే. ఈ రహదారి ఢిల్లీ-గురుగ్రామ్ మధ్య నేషనల్ హైవే 48పై ట్రాఫిక్‌ను తగ్గించి ప్రయాణాన్ని సులభతరం చేయనుంది. 19 కిలో మీటర్ల పొడవున్న ఈ ఎక్స్‌ప్రెస్‌వేను రూ. 4,100కోట్లతో నిర్మించారు. ఎక్స్‌ప్రెస్‌వే మొత్తం రూ. 10,000కోట్లతో నిర్మిస్తుండగా హర్యానా విభాగంలో రెండు ప్యాకేజీలు ఉన్నాయి. ఢిల్లీ-హర్యానా సరిహద్దు నుంచి బసాయి ఆర్‌ఒబి (10.2కి.మీ),బసాయి ఆర్‌ఒబినుంచి ఖేర్కి దౌలా (క్లోవర్‌లీఫ్ ఇంటర్‌చేంజ్) (8.7 కి.మీ) వరకు.

**మహిళా శక్తి అభివృద్ధిలో కొత్త అధ్యాయానికి లిఖిస్తా: ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ :** తాను మూడోసారి ప్రధానమంత్రిగా గెలిస్తే దేశంలో మహిళల అభ్యున్నతికి కొత్త అధ్యాయాన్ని లిఖిస్తానని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సశక్త్ నారీ-వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఏ



సమాజం అయితే మహిళల అభివృద్ధికి అవకాశాలు కల్పిస్తుందో ఆ సమాజం వృద్ధి చెందుతుందని తాను నమ్ముతానని అన్నారు. తమ ప్రభుత్వం వనితల కోసం అమలుచేసిన కేంద్ర ప్రభుత్వపథకాలను ఉదహరించారు. కార్యక్రమంలో భాగంగా స్వయంసహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జి) బ్యాంకు రుణాలుగా దాదాపు రూ. 8,000 కోట్లను మోడీ పంపిణీ చేశారు. రాబోయేలోక్‌సభ ఎన్నికల్లోఅధికారాన్ని నిలుపుకోగలమన్న విశ్వాసాన్ని ప్రధాని వ్యక్తం చేశారు. వివిధ ప్రభుత్వ పథకాల కింద రూ. 8 లక్షల కోట్లకుపైగా నగదును మహిళలకు పంపిణీ చేశామని ప్రధాని మోడీ తెలిపారు. ఇప్పటివరకు కోటి మంది స్త్రీలు లఖపతి దీదీలుగా మారారని ఆయన అన్నారు. మహిళలకు చిన్న సహాయం చేసినా వారు తిరిగి ఇతరులకు సహాయం చేస్తారనే విషయం తన అనుభవం ద్వారా తెలుసుకున్నానన్నారు. తమ కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించే రాజకీయ నాయకులు దీనిని ఎప్పటికీ అర్థం చేసుకోలేరని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాలు మహిళల అభివృద్ధికి ప్రాధాన్యమిచ్చేవి కావని తమ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో పథకాలను చేపట్టిందని తెలిపారు. మహిళలు గౌరవంగా జీవించడానికి వారికి మరుగుదొడ్లు ఏర్పాటుచేయడం, శానిటరీ ప్యాడ్‌ల వాడకం గురించి అవగాహన కల్పించడం, వంట చెరకు పొగ వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించడం వంటి మహిళల సమస్యల గురించి మాట్లాడిన మొదటి ప్రధాని తానే అని మోడీ పేర్కొన్నారు. ఇలా చేసినందుకు కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు నాడు తనను ఎగతాళి చేశాయని, అవమానించాయని గుర్తు చేసుకున్నారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా లబ్ధిదారులతో ఆయన మాట్లాడి వారి పని గురించి అడిగి తెలుసుకున్నారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ మద్దతుతో విజయం సాధించిన, స్వయం సహాయక బృందాల అభ్యున్నతికి సహకరిస్తున్న 'లఖపతి దీదీ'లను మోడీ సత్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంబంధిత ప్రయోజనాలకు కోసమే డ్రోన్‌లను ఆపరేట్ చేయడానికి ఎంపికైన 1,000 మంది 'నమో డ్రోన్ దీదీస్' మహిళలకు వాటిని అందజేశారు.


# ఆస్కార్ వేదికపై పరువు పోగొట్టుకున్న ట్రంప్



**న్యూఢిల్లీ, మార్చి 11:** ఆస్కార్ అవార్డుల వేదికపై డొనాల్డ్ ట్రంప్ నవ్వుల పాలయ్యారు. ఈ వేడుకల వ్యాఖ్యాతను ఉద్దేశించి ఆయన పోస్టు చేసిన గంటలోనే ప్రతిస్పందన వచ్చింది. అవార్డుల ప్రదానోత్సవంపై ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. దీనిలో వ్యాఖ్యాత జిమ్మీను విమర్శించారు. ఈ విషయం వేడుకలు జరుగుతుండగానే అతడి దృష్టికి వచ్చింది. ఇక ఉత్తమ సినిమా అవార్డు ప్రకటించే సమయంలో జిమ్మీ ప్రేక్షకులను ఉద్దేశించి మాటాడుతూ ఇప్పుడే తన పనితీరుపై ఓ సమీక్ష అందిందని పేర్కొన్నాడు. ట్రంప్ పేరు చెప్పకుండా సోషల్ మీడియా పోస్టును చదువుతూ 'ఆస్కార్ వేడుకల్లో జిమ్మీని మించిన చెత్త హోస్ట్ ఎవరూ లేరు. సాధారణ స్థాయి కంటే తక్కువ వ్యక్తి తనకు సాధ్యంకాని దాన్ని ప్రయత్నిస్తున్నట్లు ఉంది. అది ఎప్పటికీ జరగదు. ముందు అతడిని తొలగించి ఎవరైనా చౌకబారు వ్యక్తితో భర్తీ చేయండి అతడు కూడా వేదికను బలంగా చేయగలడు. బ్లా.. బ్లా.. బ్లా.. అని ' రాసుకొచ్చారని పేర్కొన్నాడు. ఇక దీనికి సమాధానంగా కిమ్మెల్ స్పందిస్తూ మీరు ఆ పోస్టును ఏ మాజీ అధ్యక్షుడు ట్రూత్ సోషల్లో రాసి ఉంటారో ఊహించగలరని అతిథులతో అన్నారు. ఇక ఈ కార్యక్రమాన్ని వీక్షించినందుకు ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆ తర్వాత ' మీ జైలు గడువు ఇంకా ముగియలేదా?' అని వెటకారంగా ప్రశ్నించాడు. ఈ మాటకు అక్కడున్న ప్రేక్షకులు గొల్లున నవ్వారు. అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే నాలుగు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. వాటికి సంబంధించిన విచారణలు కూడా వేగంగా జరుగుతున్నాయి. మరోవైపు ట్రంప్ 2024 ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

## సిఎం యోగి ఆదిత్యనాథ్ డీప్‌ఫేక్ వీడియో వైరల్..

**లక్నో, మార్చి 11:** సమాజానికి ముప్పుగా మారుతున్న డీప్‌ఫేస్ విడియోలు, ఫోటోల కట్టడికి కేంద్రం చర్యలు చేపడుతున్నా వీటి బెడద మాత్రం తప్పడం లేదు. మార్ఫింగ్ విడియోలను ప్రముఖుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. తాజాగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ డీప్‌ఫేస్ విడియో నెట్టింట వైరల్‌గా మారింది. దయాబెటిక్ ఔషధానికి ప్రచారం చేస్తున్నట్లు అందులో ఉంది. మధుమేహ బాధితులు ఔషధాన్ని కొనుగోలు చేయాలంటూ ఆదిత్యనాథ్ ప్రోత్సహిస్తున్నట్లు కేటుగాళ్లు ఈ విడియోను సృష్టించారు. ఓ న్యూస్ ఛానల్ క్లిప్‌లో ఆయన మాట్లాడుతున్నట్లుగా ఉంది.



హజ్రత్‌సింగ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ నకిలీ విడియోలు వైరల్‌గా మారిన విషయం విదితమే. వారు బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు ప్రచారం చేస్తున్నట్లు మార్ఫింగ్ చేశారు. తీవ్ర ముప్పుగా మారుతున్న నకిలీ సమాచార వ్యాప్తి కట్టడికి చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల పేర్కొన్నారు. తప్పుడు సమాచారాన్ని గుర్తించి వెంటనే తొలగించాలని సామాజిక మాధ్యమ సంస్థల ప్రతినిధులను కేంద్రం ఆదేశించింది.

# ఎన్నికల కమిషనర్ల నియామకంపై సుప్రీంకు కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మార్చి 11:** సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎన్నికల కమిషనర్ల నియామకం కొత్త వివాదానికి తెరలేపింది. కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను ఈ నెల 15వ తేదీలోగా భర్తీ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రధాని మోడీ నేతృత్వంలోని కమిటీ వీరిని ఎంపిక చేయనుంది. అయితే దీన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2023లో నాటి తీర్పును అనుసరించి ఈ నియామకాలు చేపట్టేలా ఆదేశాలివ్వాలంటూ పిటిషన్ దాఖలు చేసింది. గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ క్రమంలోనే ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్రం కసరత్తు మొదలుపెట్టింది. ప్రధాని మోడీ, కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌధరి, కేంద్ర మంత్రి సభ్యులుగా ఉన్న ఎంపిక కమిటీ మార్చి 15లోగా కొత్త కమిషనర్ల పేర్లను ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ ప్రక్రియను సవాల్ చేస్తూ మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత జయా ఠాకుర్ సుప్రీంకోర్టు పిటిష్ దాఖలు చేశారు. ఈసీల నియామకాలపై 2023లో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అనుసరించి తాజాగా నియామకాలు చేపట్టేలా ఆదేశాలివ్వాలని పిటిషనర్ అభ్యర్థించారు. ఎన్నికల కమిషనర్ల నియామకాలపై పార్లమెంటులో చట్టం చేసేవరకు, ప్రధానమంత్రి నేతృత్వంలో లోక్‌సభలో విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) కలిసి సిఇసి, ఇసి నియామకాలు చేపట్టాలని 2023 మార్చిలో





అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. అయితే గతేడాది డిసెంబరులో కేంద్రం దీనిపై కొత్త చట్టం అమల్లోకి తెచ్చింది. ఎంపిక కమిటీలో సిజెఐ స్థానంలో ప్రధాని సూచించిన కేంద్ర మంత్రిని చేర్చింది. ఈ కొత్త చట్టాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఎంపిక కమిటీలో కేంద్రానికి ఎక్కువ అధికారం ఉంటే, ఈసీ స్వతంత్రతకు ముప్పు వాటిల్లుతుందని ఆరోపించాయి. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై ఏప్రిల్‌లో విచారణ జరగనుంది.

## కరడుగట్టిన అల్ ఖైదా ఉగ్రవాది మృతి..


# అతడి తలపై రూ.40 కోట్ల రివార్డు

**వాషింగ్టన్, మార్చి 11:** ఉగ్రసంస్థ అల్-ఖైదా యెమెన్ శాఖ నాయకుడు ఖలీద్ అల్-బలర్ఫీ మృతి చెందినట్లు మిలిటెంట్ గ్రూప్ ప్రకటించింది. అతడి మృతికి గత కారణాన్ని మాత్రం వెల్లడించలేదు. అల్-ఖైదా జెండాలో చుట్టి ఉన్న మృతదేహాన్ని చూపుతూ ఓ విడియో విడుదల చేసినట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. అతని వయసు 40 యేళ్ల వరకు ఉంటుందని అంచనా. ఖలీద్ తలపై అమెరికా గతంలో దాదాపు రూ.40 కోట్ల రివార్డు ప్రకటించింది. అల్ ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్ మరణం తర్వాత అత్యంత ప్రమాదకరమైన గ్రూపుగా యెమెన్ శాఖ అవతరించినట్లు చెబుతుంటారు. ఇకపై సాద్ బిన్ అతేఫ్ అల్-అవ్లాకీ నాయకత్వ బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఉగ్రసంస్థ తాజా విడియోలో వెల్లడించింది. పలుసార్లు అమెరికాపై దాడికి పిలుపునిచ్చిన కారణంతో అక్కడి ప్రభుత్వం ఇతడిపైనా దాదాపు రూ.50 కోట్ల రివార్డు ప్రకటించింది. అమెరికాలో ఓ వాణిజ్య విమానాన్ని పేల్చివేసేందుకు అల్ ఖైదా యెమెన్ శాఖ 2009లో విఫలయత్నం చేసింది. 2015లో ఫ్రాన్స్‌లో జరిగిన దాడులు తమ పనే అని ప్రకటించింది. అప్పటి నుంచి అమెరికా ఈ గ్రూప్‌ను అత్యంత ప్రమాదకరమైనదిగా పరిగణిస్తూ వస్తోంది. 2020లో అమెరికా డ్రోన్ దాడిలో ఈ ఉగ్రసంస్థ నాయకుడు ఖాసీం అల్-రిమీ హతమయ్యాడు. అతడి నాయకత్వంలోనే సౌదీలోని అమెరికా నావికాస్థావరంపై దాడి జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు అమెరికన్ సైనికులు మరణించారు. అతడి మృతి తర్వాత ఖలీద్ అల్-బటర్ఫీ బాధ్యతలు తీసుకున్నాడు. సౌదీ అరేబియాలో పుట్టిపెరిగిన ఖలీద్ అల్-బటర్ఫీ 1999లో అఫ్ఘనిస్థాన్‌కు మకాం మార్చాడు. అక్కడ తాలిబన్లతో కలిసి అమెరికా సైన్యంపై దాడులకు పాల్పడ్డాడు. 2010లో అల్ ఖైదాలోచేరాడు. యెమెన్‌లోని అబ్యాన్ ప్రావిన్స్ ఆక్రమణలో కీలక పాత్ర పోషించినట్లు అమెరికా తెలిపింది. 2020లోనే అతడు అగ్ర రాజ్య సైనికుల చేతికి చిక్కినట్లు వార్తలు వచ్చాయి.

# ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం పనితీరు భేష్

**శ్రీహరికోట (తడ), మార్చి 11 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి గత నెల 17న ప్రయోగించిన ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం పనితీరు ప్రారంభించింది. ఈ శాటిలైట్‌లోని ఆన్‌బోర్డులో ఆధునిక ఇమేజర్, సౌండర్ పేలోడ్ల ద్వారా భూమి యొక్క అందం చిత్రీకరించబడింది. ఈ ఉపగ్రహంలోని అత్యంత సాంకేతిక ఉపకరణాలు అద్భుతంగా పనిచేస్తున్నట్లు ఇస్రో వర్గాలు పేర్కొన్నాయి. జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా షార్ నుంచి ఈ ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం అందిన మొట్టమొదటి డేటా భారతీయ శాస్త్రవేత్తలకు మిరియోలాజికల్ అధ్యయనాలు, వాతావరణ సూచనలతో పాటు వాతావరణ డైనమిక్స్‌ను అర్థం చేసుకోవడానికి కీలకమైన ఇన్‌పుట్‌గా ఉపయోగపడుతుందని ఇస్రో సోమవారం ఎక్స్‌లో పేర్కొంది. గతంలోను ఇన్‌శాట్ తరహా సమాచార, వాతావరణ అధ్యయనాలకు శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఉపగ్రహాలు భూకేంద్రాలకు ఇప్పటికీ సమాచారం అందిస్తూనే ఉన్నాయి. అయితే సరికొత్త సాంకేతిక విప్లవం ఈ ఇన్‌శాట్ 3డిఎస్ ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలకు అందడం మొదలుపెట్టింది.

**ముఖద్వారాల ప్రారంభం మళ్లీ వాయిదా:** శ్రీహరికోట సమీపంలో బంగాళాఖాతం, పులికాట్ సరస్సులు కలిసేచోట డ్రెజ్జింగ్ పనులకు మరోసారి అంతరాయం ఏర్పడింది. మంగళవారం పులికాట్ పూడిక తీత పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభోత్సవం చేస్తారని ప్రకటించి ఉన్నారు. ఇందుకు సంబంధించి తడలో ఏర్పాట్లు కూడా మొదలయ్యాయి. అయితే సోమవారం మధ్యాహ్నం ఈ కార్యక్రమం వాయిదా పడినట్లు స్థానిక అధికారులకు సమాచారం అందింది.



ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం తీసి పంపించిన భూమి

# 'ప్రథమ మహిళ'గా అధ్యక్షుడి కుమార్తె.. పాక్ కీలక నిర్ణయం

**ఇస్లామాబాద్, మార్చి 11:** పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) సహ చైర్మన్ ఆసిఫ్ అలీ జర్దారీ రెండో సారి దేశాధినేత పగ్గాలుచేపట్టారు. పాక్ 14వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ క్రమంలోనే దేశ ప్రథమ మహిళగా తన కుమార్తె 31 యేళ్ల ఆసిఫా భుట్టోను అధికారికంగా గుర్తిస్తూ ఆయన కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు పాక్ మీడియా కథనాలు సోమవారం వెల్లడించాయి. సాధారణంగా దేశాధ్యక్షుడి సతీమణికి ప్రథమ మహిళ హోదా లభిస్తుంది. అయితే జర్దారీ భార్య, మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో 2007లో హత్యకు గురైన విషయం విదితమే. ఆ తర్వాత ఆయన మరో వివాహం చేసుకోలేదు. 2008-13 మధ్య తొలి సారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన సమయంలో ప్రథమ మహిళ హోదాను ఖాళీగా ఉంచారు. ఈ క్రమంలోనే తాజా పదవీ కాలంలో ఈ హోదా చిన్న కుమార్తె ఆసిఫాకు ఇవ్వాలని జర్దారీ నిర్ణయించినట్లు కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఈ విషయంపై అధ్యక్షుడి పెద్ద కుమార్తె భక్తావర్ భుట్టో చేసిన పోస్ట్ ఈ కథనాలను మరింత బలపరుస్తోంది. 'కోర్టు విచారణలు, న్యాయపో



రాటం దగ్గర్నుంచి అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసే వరకు జర్దారీకి అన్ని వేళలా మా పాక్ ప్రథమ మహిళ ఆసిఫా వెన్నంటే నిలిచింది' అని ఆమె పోస్టు చేశారు. దీంతో పాక్ ప్రథమ మహిళగా ఆసిఫా భుట్టో ప్రకటన ఖాయమనే తెలుస్తోంది. 2020లో ఆమె తొలిసారిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అప్పటి నుంచి పిపిపి పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. జర్దారీ ప్రమాణస్వీకార కార్యక్రమానికీ ఆమో హాజరయ్యారు. అధ్యక్షుడి జీవిత భాగస్వామి కాలం చేస్తే ఆయన కుమార్తెలు, సోదరీమణులు లేదా మేనకోడళ్లకు ప్రథమ మహిళ హోదా ఇవ్వడం కొన్ని దేశాల్లో అధికారికమే. అమెరికా మాజీ అధ్యక్షుడు ఆండ్రూ జాక్సన్ తన హయాంలో తన మేనకోడలు, ఎమ్లీ డోనెల్సన్‌ను దేశ ప్రథమ మహిళగా ప్రకటించారు. అగ్రరాజ్యంలో మరో ఇద్దరు మాజీ అధ్యక్షుడు చెస్టర్ ఆర్థర్, గ్రోవర్ క్లీవ్ ల్యాండ్ తమ సోదరీమణులకు ఆ హోదా కల్పించారు.

# బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి ఎంపి రాహుల్ కాశ్వాన్



**జైపూర్, మార్చి 11:** రెండుసార్లు చురు నియోజకవర్గంనుంచి ఎంపిగా గెలిచిన షెకావత్‌ప్రాంత జాట్ నాయకుడు యువ లోక్‌సభ సభ్యుడు రాహుల్ కాశ్వాన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. న్యూఢిల్లీలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే సమక్షంలో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. 47 ఏళ్ల కాశ్వాన్ 2.94 లక్షల ఓట్ల మార్జిన్‌తో 2014ఎన్నికల్లో గెలిచారు. చురు లోక్‌సభ నియోజకవర్గం చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ మెజార్టీని ఆయన సాధించారు. తనతండ్రి రామ్‌సింగ్ కస్వాన్ తర్వాత ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 2019లో మరోసారిచురునియోజకవర్గంనుంచే కాశ్వాన్ ఎన్నికయ్యారు. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి రఫీక్ మాండేలియాపై సుమారు 3.34 లక్షల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఢిల్లీనుంచి డిగ్రీ పొందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సేల్స్‌నుంచి డిప్లొమా కూడా తీసుకున్నారు. విద్యార్థి దశనుంచేక్రియాశీలక రాజకీయాల్లో ఎక్కువ పాల్గొనే రాహుల్ సొంతంగా వ్యాపార సంస్థను నెలకొల్పారు. కశ్వాన్ పూర్వీకులు చురు జిల్లాలోని కల్రి గ్రామానికి వలసవచ్చారు. హర్యానాలోని భివాని జిల్లా మాతాని తహసీల్‌లో ఉంది. నీలు కాశ్వాన్‌ను 2000వ సంవత్సరంలో వివాహం చేసుకున్న రాహుల్‌కు ఇద్దరు కుమారులున్నారు. కాశ్వాన్ తాత దీప్‌చంద్ కాశ్వాన్ స్వాతంత్ర్య సమరయోధులు. తల్లి కమలా కాశ్వాన్‌కూడా సాదుల్‌పూర్‌నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. చురుజిల్లాలో ఆయనకు మంచి పలుకుబడి ఉంది. సీనియర్ బిజెపినేత మాజీ సీఎం వసుంధరరాజేకు అత్యంత ఆప్తునిగా కొనసాగారు. రాజస్థాన్‌లో 15శాతం వాటాతో ఉన్న పవర్‌ఫుల్ జాట్ తెగకు చెందిననాయకుడిగా మంచి పేరుంది. రైతుల ఉద్యమాన్ని అణిచివేసేందుకు చేసిన కుట్రలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. బిజెపికి ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎంపి పదవికి కూడారాజీనామాచేసారు. ఈసారి ఎన్నికల్లో కశ్వాన్‌కు పార్టీఇ టికెట్ ఇచ్చే ఉద్దేశ్యం లేదు. పారాలింపిక్స్ నక్రీడాకారుడు దేవేంద్ర ఝుఝూరియాకు చురు టికెట్ ఇస్తోంది. అందువల్లనే కాశ్వాన్ వెంటనే రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.

## ఐటి అప్పిలేట్ ట్రిబ్యునల్ ఉత్తర్వులను సవాల్ చేసిన కాంగ్రెస్

**న్యూఢిల్లీ,మార్చి 11:** ఆదాయపు పన్ను పెనాల్టి కేసుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ హైకోర్టులో అప్పీలుచేసింది. పిటిషన్‌ను అత్యవసర విచారణచేయాలన్న కాంగ్రెస్ విజ్ఞప్తికి హైకోర్టు అనుమతించింది. ఆదాయపు పన్ను అప్పిలేట్





ట్రిబ్యునల్ తమ అభ్యర్థనను తిరస్కరించడంపై స్టే ఇవ్వాలని కోరుతూ అప్పీలును ఇపుడు ఢిల్లీ కోర్టు విచారణ చేయనున్నది. 2018-19 సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను బకాయిలను జరిమానాతో సహా వసూలుకు ఐటి శాఖ నోటీసులు జారీచేసిన సంగతి తెలిసిందే. సీనియర్ న్యాయవాది వివేక్ ఠంకా ఈ పిటిషన్‌ను దాఖలుచేసారు. చీఫ్‌జస్టిస్ మన్మోహన్; జస్టిస్ తుషార్‌రావ్ గేదెల బెంచ్‌పై పిటిషన్ విచారణకు వచ్చింది. గత వారంలోనే ఐటిఎటి కాంగ్రెస్ అప్పీలును తిరస్కరించింది. పన్ను రిటర్నుల్లో గతసంవత్సరాలకు సంబంధించి ఉన్న లోపాలు, అవకతవకలపై భారీ జరిమానాలు విధించింది. పార్టీ అంతకుముందు ఐటి ట్రిబ్యునల్ ఉత్తర్వులనుకూడా హైకోర్టులో సవాల్‌చేసింది. లోక్‌సభ ఎన్నికల సమయంలోనే ఉద్దేశ్యపూర్వకంగా ఐటిశాఖ వ్యవహరించిందని వాదించింది. అయితే కాంగ్రెస్ అప్పీలును ట్రిబ్యునల్ తిరసనకరించింది. 210 కోట్లు చెల్లించాలని జారీచేసిన ఆదాయపు పన్నుశాఖ నోటీసులపై స్టేవిధిం చేందుకు తిరస్కరించింది.

# బిజెపి 'చోర్ బజార్'ను నాశనం చేస్తాం శివసేన (యుటిబి) చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే

**ముంబై, మార్చి 11:** లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 'దొంగ మార్కెట్'ను నాశనం చేస్తామని శివసేన (యుటిబి) చీఫ్ ఉద్ధవ్‌ఠాకరే అన్నారు. గతంలో తమ స్నేహాన్ని చూసిన బిజెపి ఇప్పుడు తమ ఎన్నికల గుర్తు అయిన కాగడ మంటల సెగ చూస్తుందని మండిపడ్డారు. ఆదివారం ముంబై సబర్బన్‌లో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఉద్ధవ్‌ఠాకరే మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ఎప్పుడూ ఏ ఉద్యమంలోనూ, పోరాటంలో పాల్గొనలేదని గుర్తు చేశారు. 'స్వాతంత్ర ఉద్యమంలో, సంయుక్త మహారాష్ట్ర పోరాటంలో లేదా మరాఠ్వాడా ముక్తి సంగ్రామంలో బిజెపి భాగం కాలేదు. దానికి లాక్కోవడమే తెలుసు. ఎన్నికల్లో బిజెపి 'చోర్‌బజార్'ను నాశనం చేస్తాం. బిజెపి మా స్నేహాన్ని చూసింది. ఇప్పుడు మన 'మషాల్' (ఎన్నికల చిహ్నం కాగడ) వేడిని చూస్తుంది' అని అన్నారు.





కాగా, బిజెపి అవినీతి కార్యక్రమాల్లో భాగం కావద్దని ముంబై పౌర అధికారులను ఉద్ధవ్‌ఠాకరే కోరారు. ముంబై వాయువ్య లోక్‌సభ స్థానం అభ్యర్థి అమోల్ కీర్తికర్ అని పునరుద్ఘాటించారు. మరోవైపు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన సిట్టింగ్ ఎంపి గజానన్ కీర్తికర్ కుమారుడు అమోల్‌ను అభ్యర్థిగా ఉద్ధవ్ ఠాకరే ప్రకటించడంపై 2019లో అక్కడి నుంచి పోటీ చేసి ఓడిన కాంగ్రెస్ నాయకుడు సంజయ్ నిరుపమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రధాని మోడీ 'అరుణాచల్'పర్యటనపై చైనా అక్కసు!

**బీజింగ్,మార్చి 11:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించడంపై చైనా తన అక్కసు వెళ్లగక్కింది. ఈ విషయమై భారత్‌తో దౌత్యపరంగా తమ నిరసనను తెలియజేసినట్లు సోమవారం వెల్లడించింది. 'జాంగ్నన్ ప్రాంతం తమ భూభాగమని, అక్కడ భారత్ వేస్తోన్న అడుగులు ..సరిహద్దు వివాదాన్ని మరింత క్లిష్టతరం చేస్తాయని డ్రాగన్ విదేశాంగ మంత్రి ప్రతినిధి వాంగ్‌వెన్‌బిన్ పేర్కొనడం గమనార్హం. అరుణాచల్‌ను చైనా 'జాంగనన్'గా పేర్కొంటోంది. జాంగ్‌నన్ ప్రాంతం చైనాలో భాగం. చట్ట విరుద్ధంగా ఏర్పాటుచేసిన అరుణాచల్‌ను మేం ఎన్నడూ గుర్తించలేదు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇరుదేశాల సరిహద్దు సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. జాంగ్‌నన్‌ను అభివృద్ధి చేసే హక్కు ఆ దేశానికి లేదు. ఇటువంటి చర్యలు సరిహద్దు వివాదాన్ని మరింత జటిలం చేస్తాయి. చైనా భారత్ సరిహద్దులోని తూర్పుప్రాంతంలో ఆ దేశ ప్రభుత్వాధినేత పర్యటనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నాం. ఈ విషయమై 'మా నిరసనను తెలియజేశాం' అని వెన్‌బిన్ తెలిపారు. చైనా-భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు



సైనిక బలగాలను సాయుధ సంపత్తిని తరలించేందుకు ఉపయోగపడే 'సేలా సొరంగ మార్గాన్ని ప్రధాని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా అరుణాచల్ ప్రదేశ్‌లో నేతలు పర్యటించినప్పుడల్లా డ్రాగన్ అభ్యంతరం తెలుపుతోంది. అయితే ఈ రాష్ట్రం తమ అంతర్భాగమని భారత్ పలు మార్లు తేల్చి చెప్పింది. గతేడాది ఇక్కడి 11 ప్రాంతాలకు బీజింగ్ కొత్త పేర్లు పెట్టడాన్ని కూడా తీవ్రంగా ఖండించింది.

## ప్రాణం తీసిన టెస్లా కారు రివర్స్

**వాషింగ్టన్,మార్చి 11:** అమెరికాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. డ్రైవింగ్ మోడ్‌లో ఉండాల్సిన టెస్లా కారును పొరపాటున రివర్స్ మోడ్‌కు మార్చడంతో అది చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అమెరికా రిపబ్లికన్ పార్టీ సెనెటర్ మిట్స్ మెకాకానెల్ బంధువు, ప్రముఖ షిప్పింగ్ కంపెనీ ఫార్‌మోస్ట్ గ్రూప్ సీఈఓ ఎంజెలా చావో (50) మృతి చెందారు. ఆమె మిత్రులతో కలసి టెక్సాస్‌లోని ఆస్టిన్ సమీపంలో ఉన్న తన ప్రైవేటు అతిథి గృహానికి వెళ్లారు.



# కుమార్తె గొంతు కోసి చంపిన ప్రొఫెసర్.. ఆ తర్వాత ఆత్మహత్య

**చండిగఢ్,మార్చి 11:** యూనివర్సిటీలో ప్రొఫెసర్ అయిన వ్యక్తి తన కుమార్తె గొంతుకోసి హత్యచేశాడు. ఆ తర్వాత అతను కూడా గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యూనివర్సిటీలోని ఆ ప్రొఫెసర్ ఆఫీస్‌లో ఇద్దరి మృతదేహాలను భార్య గుర్తించింది. హర్యానాలోని హిసార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 35 ఏళ్ల సందీప్ గోయల్ 2016నుంచి హిసార్‌లోని లాలా లజపత్ రాయ్ యూనివర్సిటీ ఆఫ్ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం 8ఏళ్ల కుమార్తెతో కలిస స్కూటర్‌పై రెడ్‌కు వెళ్తున్నట్లు భార్యకు చెప్పాడు. అయితే యూనివర్సిటీ తన కార్యాలయానికి కూతుర్ని తీసుకెళ్లాడు. అక్కడ సర్జికల్ బ్లేడ్‌తో ఆమె గొంతు కోసి చంపాడు. అనంతరం అదే బ్లేడ్‌తో తన గొంతుకోసుకని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా, భర్త సందీప్,కుమార్తె ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య ఆందోళన చెందింది. యూనివర్సిటీకి వెళ్లి చూడగా వెటర్నరీ సర్జరీ, రేడియోలజీ విభాగం బయట సందీప్ స్కూటర్ కనిపించింది. అక్కడ గేటు మూసిఉండడంతో సెక్యూరిటీ గార్డును పిలిచింది. ఆఫీస్ గదిలోకి వెళ్లి చూడగా భర్త సందీప్, కుమార్తె రక్తం మడుగుల్లో మరణించి ఉన్నారు. దీంతో షాకైన భార్య పోలీసులకు సమాచారం ఇచ్చింది. మరోవైపు ప్రొఫెసర్ సందీప్ డిప్రెషన్‌లో ఉన్నట్లు సహోద్యోగులు చెప్పారని పోలీసులు తెలిపారు. డాక్టర్‌తో మాట్లాడి ఆయన ఆరోగ్యపరిస్థితి గురించి తెలుసుకుంటామని అన్నారు. ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించి ఆధారాలు సేకరించారు. తండ్రి కుమార్తెల మృత దేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈసంఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

12-3pg6exHMNWJQE.qxd:12-3pg6exHMNWJQE.qxd 1/1/02 7:14 AM Page 1



# విద్యుత్ ఛార్జీలు పెరగవు

## : ఎపి ఇఆర్‌సి చైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి



విద్యుత్తు టారిఫ్‌ను ఆవిష్కరిస్తున్న ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి

**విజయవాడ,మార్చి11, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు వినియోగదారులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త తెలిపింది.కరెంటు చార్జీలు పెంచేదిలేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలో విద్యుత్తు చార్జీలు పెరుగుతాయనే ఆందోళన అవసరం లేదని ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్తు వినియోగదారులపై అదనపు భారం పెరగకుండా కొత్త టారిఫ్‌ను రూపొందించడం జరిగిందని వివరించారు.విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సమగ్ర జలవనరుల నిర్వహణ,. రైతు శిక్షణా కేంద్ర సభా ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన విద్యుత్తు టారిఫ్‌ను జస్టిస్ నాగార్జున రెడ్డి ఆవిష్కరించారు.చట్టప్రకారం టారిఫ్ రూపకల్పన జరిగిందన్నారు.ఇంధన ధల అంచనాలకు,వాస్తవికతకు తేడా ఉంటుందన్నారు.అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వార్షిక ఆదాయం అవసరాల నిమిత్తం ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ డిస్కమ్‌లు రూ.56,573.03 కోట్లకు ప్రతిపాదనలు పంపగా రూ.56,501.81 కోట్లకు కమిషన్ ఆమోదం తెలిపిందన్నారు. వార్షిక ఆదాయం అంతరం నిమిత్తం ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ డిస్కమ్‌లు రూ.13,624,67కోట్లు ప్రతిపాదించగా రూ.15,299.18కోట్లకు కమీషన్ ఆమోదించిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఈ మూడు డిస్కమ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.13,589,18కోట్లు సబ్సిడీ3 ఇవ్వ నుం దన్నారు.గత ఏడాదితో పోలిస్తే ఈ సంవ త్స రం రూ.3, 45 3. 96 కోట్లు ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనుందన్నారు. రైల్వే ట్రాక్షన్‌కు మినహా మరే ఇతర వర్గానికి చార్జీల పెంపు లేదన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.10,1355.22 కోట్లు రాయితీ పోలిస్తే వచ్చే ఆర్థిక సంవత్సరం మొత్తం 13,598.18 కోట్లు రాయితీ భారాన్ని భరించేందుకుఉ రాష్ట్ర ప్రభుత్వం ముందుకుఉ రావడంతో తద్వారా పంపిణీ సంస్థల ఆదాయలోటును పూడ్చుకోవడానికి, వినియోగదారులపై చార్జీలను పెంచాల్సిన అవసరాన్ని నివారించడంలో ప్రభుత్వం ఎంతగానో సహకరించిందన్నారు.

# రాష్ట్రంలో రూ.29,395 కోట్ల వ్యయంతో 1,134 కి.మీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం : ప్రధాని నరేంద్రమోడీ

## - వర్చువల్‌గా ఎపిలోని 35 జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని



ఎపిలో వర్చువల్‌గా ఏపీలోని 35 జాతీయ రహదారుల ప్రాజెక్టుల ప్రారంభం అనంతరం మాట్లాడుతున్న ప్రధాని మోడీ

**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో రూ.29,395 కోట్ల వ్యయంతో 1,134 కి.మీటర్లు పొడవైన జాతీయ రహదారులను నిర్మిస్తున్నారు.35 ప్రాజెక్టులుగా వీటి నిర్మాణం చేపడుతున్నారు. ఈ రోడ్లకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వర్చువల్‌గా ప్రారంభించారు.వీటన్నింటిని ప్రధాని మోడీ హర్యానాలోని గురుగ్రామ్ నుంచి ప్రారంభించారు.ఏపీలో ప్రారంభించిన జాతీయరహదారుల ప్రాజెక్టులతో పాటు ఆయన రూ.1లక్ష కోట్లకుపైగా వ్యయంతో 114 జాతీయ రహదారి ప్రాజెక్టులు ప్రారంభించారు.విజయవాడ నోవాటెల్ హోటల్‌లో జాతీయ రోడ్డు రవాణ ,జాతీయ రహదారి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన జాతీయ రహదారుల నిర్మాణ సమీక్ష సమావేశంలో జాతీయ రహదారుల సంస్థ అధికారులు ఈ ప్రాజెక్ట్‌లకు సంబంధించి ప్రధానికి వివరణాత్మకం తెలిపారు.ఆయన మాట్లాడుతూ దేశ,రాష్ట్ర ఆర్థిక పెరుగుదలకి.సమగ్రాభివృద్ధికి జాతీయ రహదారులు దోహదపడతాయన్నారు. విజయవాడ ఈస్ట్‌బైపాస్., బోగాపురం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం వల్ల భారీ పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు.ప్రధానంగా ప్రయాణీకుల భద్రతతో పాటు సురక్షిత.వేగవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తున్నామన్నారు.తద్వారా ట్రాఫిక్ తగ్గడమేగాక సమయం,డబ్బు ఆదా అయి ప్రయాణం సులభతరం అవుతుందని పేర్కొన్నారుఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా నేడు ప్రారంభించిన ప్రాజెక్టుల్లో 30శాతం ఏపీకి చెందినవే,.ద్వారకా ఎక్స్‌ప్రెస్ హైవేలోని హరియాణా సెక్షన్(ఢిల్లీ- గూర్‌గ్రామ్), ఏపీ దేశవ్యాప్తంగా పలు జాతీయ రహదారులను జాతికి ప్రధాని మోడీ అంకితం చేసారు. .2047 నాటికి వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.ప్రపంచవ్యాప్తంగా 3వ ఆర్థిక శక్తిగా భారత్ ఎదగాలన్నదే తమ లక్ష్యమన్నారు.ఎంపీ సీఎం రమేష్. ఎంపీ వల్లభనేని శౌరి.కెఆర్ రామకృష్ణరాజు,మాజీ ఎంపీ డి.పురందేశ్వరి, రాష్ట్రరోడ్లు,.భవనాల శాఖ కార్యదర్శి ప్రద్యుమ్న,ఎన్‌హెచ్ఏఆర్ రీజినల్ ఆఫీసర్లు రాకేష్‌కుమార్,ఆర్‌అండ్‌హెబి చీఫ్ ఇంజినీరింగ్ వి.రామచంద్ర, డిప్యూటీ జనరల్ మేనేజర్ నీరజ్‌గుప్తా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వీరంతా కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేసారు.

# పారిశ్రామిక ఉపాధి దిక్సూచిగా ఎపి

## - విశాఖ రాజధాని ఏర్పాటుతో మారనున్న రాష్ట్ర ముఖచిత్రం




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 11,ప్రభాతవార్త:** రానున్న ఐదేళ్ళలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక,ఉపాధి రంగాలకు దిక్సూచిగా నిలుస్తుందని ఏఎన్‌యు ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలో సోమవారం వాయిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అనే అంశంపై పరిశ్రమలు,ఉపాధి కల్పించే అధికారులకు అవగాహన సదస్సును విశ్వవిద్యాలయంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ విశాఖ పారిశ్రామిక రాజధానిగా దినదినాభివృద్ధి చెందుతుందని,మరో ఐదేళ్ళలో రాష్ట్ర యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందనాన్నరు.ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్,ఐటి ఇండస్ట్రీ అభివృద్ధి జరుగుతుందని వివరించారు.ఏపి ఎన్‌ఆర్‌టి చైర్మన్ ఎస్.వెంకట్ మేడపాటి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాదీవెన,వసతి దీవెన,విదేశీ విద్యాదీవెన,ఏపి ఎన్నార్టీ ద్వారా ఉచితంగా జిఆర్ఈ,టోఫెల్,ఐఈఎల్టీఎస్ కోచింగ్‌లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమి సీఈవో డాక్టర్ డివి రామకోటిరెడ్డి మాటాల్డుతూ మరో ఐదేళ్ళలో పారిశ్రామిక రాజధానిగా ఏపి గుర్తింపు పొందుతుందన్నారు.ఉద్యోగ,ఉపాధి అవకాశాలే ప్రధాన లక్ష్యంగా సీఎం జగన్మోహనరెడ్డి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని వెల్లడించారు.రాష్ట్రంలో ప్రతి ఏటా దాదాపు లక్షమంది విద్యార్థులు ఆయా కోర్సులు పూర్తి చేస్తున్నారని అందులో 60వేలమంది క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు.ఏ విద్యార్థి కూడా నిరుద్యోగిగా ఉండకూడదనే లక్ష్యంతో సీఎం రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తున్నారన్నారు.చెన్నై నుంచి హెచ్‌సిఎల్ ప్రతినిధిగా పాల్గొన్న వినోద్ మాట్లాడుతూ ఏపి ఐటిఏ,హెచ్‌సిఎల్‌లు సంయుక్తంగా డేటా ఇంజనీరింగ్,ఫుల్‌స్టాక్ జావా కోర్సుల్లో శిక్షణతోపాటు సర్టిఫికేట్ అందజేస్తామని వివరించారు.విజయవాడ హెచ్‌సిఎల్ ప్రతినిధి సిహెచ్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ కమ్యూనికేషన్స్ స్కిల్స్ మెరుగుపర్చుకోవాలని తద్వారా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని వివరించారు.టెక్ మహేంద్ర ప్రతినిధి వి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్న్‌షిప్,సర్టిఫికేషన్,. వ్యాల్యూయాడెడ్ కోర్సుల ద్వారా తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఫిక్కీటి ఎడెక్స్ ఉపాధ్యక్షుడు మూర్తి నిరంజన్,వర్సిటీ రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య,డీన్ ఆచార్య ఈ శ్రీనివాసరెడ్డి,ఏపిటిపిఏ కన్సార్టియం సెక్రటరీ డాక్టర్ ఎన్వి సురేంద్రబాబు,ఐక్యూ ఏసి అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ తౌసిఫ్ అహ్మద్,డాక్టర్ గోపికృష్ణ, టిపిఓలు, కోఆర్డినేటర్లు, అధ్యాపకులు,ఉద్యోగులు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకాణి చేష్టలు ఘోరం

## ఏ ఒక్క కేసులో నుంచి తప్పించుకోలేడు: మాజీ మంత్రి సోమిరెడ్డి



**నెల్లూరు క్రైం, మార్చి 11, ప్రభాతవార్త** వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేష్టలు అడవి మృగాలకన్నా ఘోరంగా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించాడు. సోమవారం నగరంలోని నెల్లూరు జిల్లా కోర్టుకి కాకాణి సృష్టించిన నకిలీ డాక్యుమెంట్లపై సోమిరెడ్డి సివిల్ పరువు నష్టం దావాకు సంబంధించి ఆయన కోర్టుకు వచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్‌రెడ్డి 2016 డిసెంబర్ 23న నాతోపాటు నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యికోట్ల ఆస్తులున్నాయని, నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి మీడియా ముందు పెట్టాడన్నాడు. నన్ను మానసికంగా, రాజకీయంగా, ఆరోగ్యపరంగా దెబ్బతీయాలనే కుట్రతోనే నకిలీ డాక్యుమెంట్లు, పాస్‌పోర్టులు, వీసాలు సృష్టించాడన్నాడు. ఈ కుట్రపై అప్పట్లోనే నేను క్రిమినల్ కేసు పెట్టడంతోపాటు సివిల్, క్రిమినల్, పరువునష్టం దావాలు వేశానని తెలిపాడు. సివిల్ పరువు నష్టం దావాలో ఇప్పడు విచారణ మొదలై, డాక్యుమెంట్ల మార్కింగ్ చేశారన్నాడు. మళ్ళీ 15న మరికొన్ని డాక్యుమెంట్ల మార్కింగ్ జరగనుందని, 21వ తారీఖున విజయవాడలోని ప్రత్యేక కోర్టులో క్రిమినల్ పరువు నష్టం కేసులోనూ విచారణ ప్రారంభం అవుతుందన్నాడు. క్రిమినల్ కేసుకు సంబంధించి హియరింగ్ కూడా త్వరలోనే మొదలు అవుతుందన్నాడు. మలేషియాలోని పలు బ్యాంకుల్లో నాకు నా కుటుంబానికి ఖాతాలు ఉన్నట్లు, నిలాయ్ సిటీలో 68ఎకరాల భూమి, కౌలాలంపూర్‌లో ప్లాటు, మలేషియాకి చెందిన ఇద్దరితో మాకు నగదు లావాదేవీలు జరిగినట్లు, బ్యాంకాక్‌లో పవర్ ప్రాజెక్టు ఉన్నట్లు, హాంకాంగ్, సింగపూర్‌లలోనూ ఆస్తులున్నట్లు కాకాణి నకిలీ పత్రాలు, స్టాంపులు, బ్యాంకు స్టేట్‌మెంట్లు తయారు చేయించాడన్నాడు. 2014 ఎన్నికల సమయంలో విషపూరితమైన నకిలీ మద్యాన్ని పంచి ఏడుగురి ప్రాణాలని బలితీసుకున్నాడని సోమిరెడ్డి చెప్పాడు. అవే కాకుండా వావిలేటిపాడులో రూ.25కోట్లు విలువ చేసే దళితుల భూములను కబ్జా చేశాడని ఆయన తెలియచేశాడు. ఉదయగిరి నారాయణ మృతదేహం పోస్టుమార్టమ్ రిపోర్టుని మార్చిన ఘనుడన్నాడు. వెంకటాచలంలో ఇద్దరు ముస్లింలను చంపిన ఎస్పైని వెనుకొచ్చాడు. ఈ పాపాలన్నింటికి కాకాణి ఫలితం అనుభవించకతప్పదన్నాడు. ఇకపై ఆయన పాత ఇనుముకోసం కోర్టు ఆవరణలోకి దొంగలు రాకూడదని, కుక్కలు అరిచి వారితో పైళ్ళ దొంగతనం చేయించే పరిస్థితులు తీసుకురాకూడదని కోరుకుంటున్నానని చంద్రమోహన్‌రెడ్డి అన్నాడు. గోవర్ధన్‌రెడ్డి దుర్మార్గపు పనులకి శిక్ష అనుభవించక తప్పదన్నాడు. నేను పెట్టిన ఏ ఒక్క కేసులోనూ ఆయన తప్పించుకోలేడన్నాడు.



# రైతులను ఆదుకోవటంలో జగన్ సర్కార్ వైఫల్యం

## -టిడిపి రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ ధ్వజం

**అమరావతి, మార్చి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణను విస్మరించి, రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్షానికి కారణమైన జగన్ సర్కార్, నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో ఘోరంగావిఫలమైందని టిడిపి రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలు, వైకాపా ప్రభుత్వ అసమర్ధత విధానాలతో రాష్ట్ర రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నారని అన్నారు. కరువు మండలాల ప్రకటన, కేంద్ర ప్రభుత్వం నుంచి కరువుసాయం పొందటంలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. రాష్ట్రప్రభుత్వం అనుసరించిన రైతు వ్యతిరేక విధానాలతోరాష్ట్రంలో సుమారు 93.2 శాతం సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణను జగన్ సర్కార్ పట్టించుకోనందునే రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్షం నెలకొందని తెలిపారు.. ప్రకృతి విపత్తులు, కరువు వల్ల రాష్ట్ర రైతాంగం రూ. 80వేల కోట్లు పంట నష్టపోయిందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో ధాన్యం సేకరణలో వైకాపా దళారుల దోపిడీతో వరిరైతులు 5 ఏళ్లలో రూ.21వేల కోట్లు నష్టపోయారని చెప్పారు. విద్యుత్ సబ్సిడీ ధర పెంపుతో ఆక్వా రైతులు రూ.10వేల కోట్లు నష్టపోతే , సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు లేక రైతాంగం రూ.10వేల కోట్లు నష్టపోయిందని అన్నారు. చంద్రబాబు పాలనలో ఖరీఫ్, రబీ సీజన్లలో కోటి 42 ఎకరాలు సాగైతే, జగనరెడ్డి హయాంలో 2023-24 రెండు సీజన్లలో కూడ కేవలం 30 లక్షల ఎకరాలు మాత్రమే సాగైందని తెలిపారు. టిడిపి ప్రభుత్వం గడచిన 5 ఏళ్లలో ప్రాజెక్టుల నిర్మాణం, రైతులకు యాంత్రీకరణ పరికరాల కోసం రూ.65 కోట్లు ఖర్చుచేస్తే, జగన్‌రెడ్డి ప్రభుత్వం కేవలం రూ.30వేల కోట్లు మాత్రమే ఖర్చుచేసిందని కనకమేడల విమర్శించారు.

# లోకేష్ 'శంఖారావం' సభకు భద్రత కల్పించటంలో పోలీసులు విఫలం

## -డిజిపికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ

**అమరావతి, మార్చి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కల్యాణదుర్గం, రాయదుర్గం శంఖారావం సభలకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయటంలో పోలీసులు వైఫల్యమంటూ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సోమవారం డిజిపికి లేఖ రాశారు.. భద్రతా ఏర్పాట్లు కల్పించాలని పోలీసులను ముందుగానే కోరినా, కావాలనే విస్మరించారని పేర్కొన్నారు. సభకు విచ్చేసిన అశేష ప్రజానీకం తోసుకోవటంతో లోకేష్ వ్యక్తిగత భద్రతా సిబ్బంది రాంబాబు గాయాలపాలయ్యారని తెలిపారు.. లోకేష్ యువగళం పాదయాత్రకు సైతం సరైన భద్రత కల్పించలేదని పేర్కొన్నారు.. కళ్యాణదుర్గం, రాయదుర్గం సభా ప్రాంగణాలకు సమీపంలోఒక్క పోలీసులు అధికారి కూడా కన్పించపోవటం ఆశ్చర్యం కల్గిస్తోందని తెలపారు. భద్రతా లోపాలకు సంబంధించి అనేక ఫిర్యాదులు గతంలోఇచ్చినా పోలీసు అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడటం లేదన్నారు.. ప్రతిపక్ష నేతలకు భద్రత కల్పించపోవటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. త్వరలో సాధారణ ఎన్నికలు రాబోతున్న తరుణంలోనైనా తగిన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు.

# బిజెపి, టిడిపి, జనసేన పొత్తు ఎపిలో ఘన విజయం సాధిస్తాం

## కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్



పవన్ కల్యాణ్.,గజేంద్ర షెకావత్

**విజయవాడ.మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపీ టీడీపీ జనసేన పొత్తుకు ఎట్టి పరిస్థితుల్లో ఘన విజయం సాధిస్తామమని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ స్పష్టం చేసారు.ఏపీలె ఇంత రాక్షసత్వంతో కూడిన పరిపాలన సాగిందపి ఉహించలేదన్నారు విజయవాడలో ఆయనను జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలు.ఇతరశాలు షెకావత్‌కు పవన్ కల్యాణ్ వివరించారు.మహాకూటమిలో అభ్యర్థుల ఎంపిక నిమిత్తం ఆయన ఒక్కడికి వచ్చాచు.పార్టీ కీలక నేతల సమావేశం అనంతరం ఆయనను పవన్ కలిసారు.పొత్తులో జనసేనకు 24 ఎంఎల్ఏలు,బీజెపి ఆరు ఎంపీ సీట్లు కేటాయించినట్లు ప్రచారం జరుగుతంది.తాము బిజెపి కలిసి వున్న తాము 30సీట్లు 10 అసెంబీ సీట్లు పోటీ చేసారు . మహాకూటమి పొత్తు ఏపీలో వైకాంగ్రెస్ గెలవదన్నాదన్న దీమాతో బిజెపి కూటమి ఉంది.పొత్తులో టీడీపీ బిజెపి- జనసేనను ఒక కూటమిగా పరిగణించి అడుగులు ముందుకు వేస్తోంది.ఈ క్రమంలో టీడీపీ జనసేనకు మూడు పార్లమెంటు సీట్లు కేటాయించినా బిజెపి,జనసేనను ఒక్కటి పరిగణించి కేవలం రెండు సీట్లు కేటాయించింది.ప్రస్తుతం చంద్రబాబు నివాసగృహంలో టీడీపీ.జనసేన- బిజెపికి కేటాయించే సీట్లపై అధ్యయనం చేస్తోంది.ఈ సమావేశంలో చంద్రబాబు.పవన్ కల్యాణ్,నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెనాయుడు, ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జగన్ వివక్షకు తెరపడుతుంది - దగ్గుపాటి పురందేశ్వని జగన్ బీసీ.ఎస్టీ,ఎస్సీ,మైనారీలకు.,మహిళల సంక్షేమానికి న్యాయం పేరుతో నిజమైన ఇతర సామాజిక వర్గాలకు సంక్షేమం అందింలేదని బిజెపి దగ్గుబాటు పురందేశ్వరి ఆరోరించారు.పథరాల లోపాలను గుర్తించి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.జగప్ మోసగాడన్నారు.రాష్ట్రంలో బిజెపి ఆధ్వర్యంలో మహాకూటమి దెబ్బకు వైకాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుని పోతుంది,కూటమిలో ఎవ్వరికి ఎన్ని సీట్లు అనే అంశంపై క్లారిటీ ఈ రోజు వచ్చే అవకాశం ఉందన్నారు. దేశంలోను,రాష్ట్రంలోను బిజెపి కూటమిదే విజయమన్నారు.

# బిజెపిలో అంతర్గతపోరు

**విజయవాడ,మార్చి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారతీయ జనతా పార్టీ టీడీపీ.జనసేన పొత్తుపై బిజెపిలో అంతర్గతపోరు సాగుతుంది.జనసేనతో కలిసి బీజెపీ టీడీపీ పొత్తులో భాగంగా కొత్త సమీకరణలు వెలుగు చేసాయిజ రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లు అడిగిన బిజెపి,చివరికి జనసేనతో కలిపి అన్నట్లుగా 30అసెంబ్లీ స్థానాలకు.10 లోక్ సభ స్థానాలకు పోటీ చేయాలని నిర్ణయించుకుంది.ఇప్పటి వరకు బిజెపి అభ్యర్ధులకు సంబంధించి లీకైన పేర్లు దగ్గుబాటు పురందేశ్వరి.కిరణ్‌కుమార్,సుజనా చౌదరి.సీఎం రమేష్‌తో సహా టీడీపీ వలసవాదేలకు అభ్యర్ధిత్వాలు ఇస్తున్నటున లీకులు వచ్చాయి ఈ సీట్లును గమనించినప్పుడు దశాబ్దాలు పార్టీ అంకిత భావంతో పనిచేసిన సోము వీర్రాజు,జీవీఎల్ నరసింహారావుకు సీటు దకే అవకాశాలు కన్పించడం లేదు.అమిత్‌షాను రాళ్ళకొట్టించిన ఘనత చంద్రబాబుకు ఉంటే,అందుకు స్కెచ్ వేసిన వ్యక్తి బిజెపిలో చేర్చుకోవడం తప్పయితే ఎంపీ సీటు ప్రాధాన్యతను ఇవ్వడాన్ని వారు తప్పుపడుతున్నారు.యురేనియం గనుల ద్వారా పదుగురి ప్రాణాలని ప్రయత్నించి.సీబీఐ నిందితుడైన ఒ నేతకు విజయవాడ వంటీ సీటు ఇవ్వడం దారుణమని వారు వాపోతున్నారు.ఏపీలో బిజెపి ప్రత్యమ్నయ రాజకీయ శక్తి అవుతుందిపి చెబుతున్నా చంద్రబాబుతో కలడడమేమిటపి వాదిస్తున్నారు.కుటుంబ పాలన కోసం పురందేశ్వరి బిజెపి చంద్రబాబుకు తాకట్టుపెట్గిందంటున్నారు.పురందేశ్వరి, చంద్రబాబుతో కలిసి ఒక సామాజిక వర్గ ప్రయోజనాలకు ప్రయత్నించిందని వారు ఆరోపిస్తున్నారు.

# ఉద్యోగులు, పెన్షనర్లుకు ఉపయోగపడేలా హెల్త్ కార్డ్స్ ఉండాలి

## నేటికి పూర్తి స్థాయిలో అమలు కాని ఎంప్లాయిస్ హెల్త్ స్కీం

## అవస్థలు పడుతున్న ఉద్యోగులు, పెన్షనర్లు చికిత్సలు అందాలంటే నెట్‌వర్క్ ఆసుపత్రులకు సకాలంలో ప్రభుత్వం డబ్బులు చెల్లించాలి

## ఏపిజేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

**సచివాలయం. మార్చి 11. ప్రబాతవార్త.** ఆంధ్రప్రదేశ్‌లో ఎం ప్లాయీస్ హెల్త్ స్కీం ద్వారా చికిత్సలు పొందేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, పెన్షనర్లు నెల వారి చందా చెల్లిస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందక ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఏపిజేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఎం ప్లాయీస్ హెల్త్ కార్డ్ మీద సీఈఓతో జరిగిన సమావేశంలో బొప్పరాజు మాట్లాడుతూ ఎం ప్లాయీస్ హెల్త్ స్కీంలో ఉన్న అనేక సమస్యలపై మంత్రి వర్గ ఉప సంఘం, ఉన్నతాధికారుల దృష్టికి అనేక పర్యాయాలు తీసుకెళ్లినప్పటికి ఎలాంటి ప్రయోజనం లేదని, ఇప్పటికైనా ఇ.హెచ్.యస్ ద్వారా క్యాష్ లెస్ ట్రీట్‌మెంట్ అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులు, పెన్షనర్లు ఇ.హెచ్.యస్ స్కీమ్‌కు సొంత డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ నెట్వర్క్ ఆసుపత్రుల ద్వారా పూర్తి స్థాయిలో వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు వైద్య సేవలు అందక పోవడానికి ప్రధాన కారణం నెట్ వర్క్ ఆసుపత్రులకు ప్రతి నెల చెల్లించాల్సిన బిల్లులను ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదన్నారు. అంతేకాకుండా అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు జరిగిప్పుడు కూడా ఉద్యోగులకు సకాలంలో వైద్య సౌకర్యాలు అందక ఇబంది పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు అవసరమైతే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం నెట్‌వర్క్ ఆసుపత్రులతో సమావేశాలు నిర్వహించి టారిఫ్‌లను మార్చుకొనేలా ఒప్పందాలు చేసుకొని ఉద్యోగులు, పెన్షనర్లుకు సరైన వైద్య సౌకర్యాలను క్యాష్ లెస్ పద్ధతిలో అందేలా చూడాలని కోరారు.

# రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఎండి వాసుదేవారెడ్డిని బదిలీ చేయండి

## -కేంద్ర ఎన్నికల సంఘానికి అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, మార్చి 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డి.వాసుదేవారెడ్డిని బదిలీ చేయాలని పేర్కొంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు సోమవారం ఒక లేఖలో విజ్ఞప్తి చేశారు.. ఎపిలో మద్యం ఉత్పత్తి చేస్తున్న డిస్టిలరీలు ఎక్కువ శాతం అధికార పార్టీ నాయకుల ఆధీనంలో ఉన్నాయని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. మద్యం ఉత్పత్తి నఉంచి అమ్మకాలు వరకు మొత్తం ఎపి బేవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోనడుస్తోందని తెలపిఆరు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఓటర్లకు లిక్కర్ పంపిణీ చేసేందుకు అధికార పార్టీ వైకాపా నాయకులు ఇప్పటికే పెద్దఎత్తున స్టాక్ పెట్టుకున్నారని తెలపిఆరు.. అందుకు ఎపి బేవరేజెస్ కార్పొరేషన్, ఎక్సయిజ్ శాఖ, పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగం సహకరిస్తోందని తెలిపారు.. ప్రభుత్వ అవుట్‌లెట్లలో లిక్కర్ అమ్మకాలు చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సైతం వెఎస్సార్సీకి చెందిన కార్యకర్తలే అని అన్నారు. వైకాపా పార్టీ సమావేశాలకు ప్రజలను ప్రలోభ పెట్టి తీసుకెళ్లేందుకు అధికార పార్టీ నాయకులు ఇప్పటికే లిక్కర్ పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన ఐఆర్‌టిఎస్ అధికారి డి.వాసుదేవరెడ్డికి రాష్ట్రంలోని అధికార పార్టీ లిక్కర్ మాఫియాతో దగ్గర సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు.

# కొలిక్కిరాని టిడిపితో బిజెపి సీట్ల పంచాయితీ

## - వాళ్లకు వద్దు.. వీళ్లకు వద్దు అని ఫిర్యాదుల పరంపర

## - మార్చి 14, 15 తేదీల్లో ఫైనల్‌గా ఖరారయ్యే అవకాశం

**అనంతపురం, మార్చి 11 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన కూటమి భారతీయ జనతా పార్టీతో ఎట్టకేలకు పొత్తు ఖరారైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ మూడు పార్టీలు ఏప స్థానాలు భారతీయ జనతాపార్టీకి వదలాలి, ఆయా స్థానాల్లో అభ్యర్థులు ఎవరన్న విషయం సంప్రదింపులు ప్రారంభమయ్యాయి. కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు వైజయంతి పాండెలు బిజెపి తరుపున సోమవారం విజయవాడకు వచ్చి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నివాసం ఉన్న ఉండవల్లికి వచ్చి చర్చలు జరిపారు. ఈ చర్చల్లో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. అంతకు ముందు బిజెపి రాష్ట్ర నాయకులతో కూడా కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సమాలోచనలు చేశారు. టిడిపి, జనసేనతో బిజెపి నేతలు చేసిన చర్చలు ఒక మేర సత్ఫలితాలు ఇచ్చినా పూర్తి స్థాయిలో కొలిక్కి రాలేదని సమాచారం. మంగళవారం కూడా కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు పాండె విజయవాడలోనే ఉండి ఆంధ్రప్రదేశ్ బిజెపి నాయకులతోనూ అభ్యర్థులతోనూ పూర్తిస్థాయిలో సమాలోచనలు చేయనున్నట్లు అందులో భాగంగా టిడిపి, జనసేన అభిప్రాయాలను కూడా వారికి చెప్పనున్నట్లు తెలియవచ్చింది. ఈ నెల 14వ తేదిన బిజెపి పార్లమెంటరీ కమిటీ సమావేశం ఉందని ఆ సమావేశంలోనే బిజెపి తరుపున ఏప లోక్ సభ, ఏప అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను బరిలో దింపాలన్నది ఖరారవుతుందని పార్లమెంటరీ కమిటీ సమావేశం జరగకముందే ఏదీ ఖరారయ్యే కాదని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా టిడిపి, జనసేన కూటమి బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో కొందరిలో సంతోషం ఉన్నా, కొందరిలో ఇబ్బందిపడేవారు కూడా ఉన్నారు. తమ సీట్లకు ఎసరు పెడతారేమోనని తెలుగుదేశం నాయకుల్లో అంతర్మదనం కొనసాగుతోంది. గతంలో తెలుగుదేశం పార్టీలో ఉండి ప్రస్తుతం బిజెపిలో ఉన్న రాష్ట్ర నాయకులకు టికెట్లు ఇవ్వవద్దని కొందరు బిజెపి నాయకులు పార్టీ అధిష్టాన వర్గానికి గతంలో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సీఎం రమేష్, సుజనా చౌదరి లాంటి ముఖ్య నేతలకు టికెట్లు ఇవ్వవద్దని అప్పట్లో పార్టీలో మొదటి నుంచి ఉన్న కొందరు బిజెపి నాయకులు ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. సోమవారం విజయవాడలో అంతర్గతంగా జరిగిన చర్చల్లో సోము వీర్రాజు, జెవిఎల్, సూర్యనారాయణరాజు లాంటి బిజెపి ముఖ్య నాయకులకు ప్రస్తుతం టికెట్లు ఇవ్వవద్దని వారికి గతంలో వైసీపీ వారితో సంబంధాలు ఉన్నాయని కొందరు టిడిపి నేతలు బిజెపి ముఖ్యులకు ఫిర్యాదులు చేసినట్లు తాజా సమాచారం. విశ్వహిందూ పరిషత్ లాంటి సంస్థలు పార్టీ ముఖ్యులకు దృష్టికి తీసుకుపోవడంతో స్థానాలు కుదిరినా, వాటితోపాటు అభ్యర్థుల ఎంపిక మరికొంత జాప్యం జరిగే అవకాశం కనిపిస్తోంది.



# కలవలపల్లి రామాలయంలో విగ్రహాల ఏర్పాటు

## 1 లక్షా 50వేలు బహూకరించిన దొరస్వామి

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం మామిడివాడ శివారు చిన్న కలవలపల్లిలో శ్రీ రామాలయంలో సీతారాముల విగ్రహాల ఏర్పాటుకు గాను బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ భారతీయ భాగస్వామి దొరస్వామి 1 లక్ష 50వేల రూపాయలు విరాళంగా బహూకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల కరుణా కటాక్షాలు కలవలపల్లి గ్రామస్థులందరిపైనా ఉండాలని శ్రీఘ్రంగా ఆలయ నిర్మాణం పూరి_ కావాలని ఆకాంక్షించారు. భక్తితో కూడిన ఆధ్యాత్మిక శోభతో గ్రామాల్లో ఐక్యత శాంతి వర్ధిల్లుతాయని అన్నారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు యువతతో స్థానిక పరిస్థితుల మిగతా 8లో

# సిద్ధం సభలకు హాజరవుతున్న ప్రజలే వైసీపీకి బలం



### పొత్తులను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు -మరో వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రావచ్చు -మీ ఇంటిలో మంచి జరిగిందని అనుకుంటే వైసిపికి ఓటేయండి

విశాఖసిటీ, మార్చి 11 ప్రభాతవార్త

గడిచిన నాలుగున్నర సంవత్సరాల పదినెలల్లో రాష్ట్రంలో ప్రతిఇంటిలో మంచిజరిగిఉంటే వారు తిరిగి ఆశీర్వదించాలని తమ అధినాయకుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రఅభివృద్ధి చేసిన వారికే దమ్మున్న మాటలు మాట్లాడగలుస్తారని చెప్పారు. ఎన్నికలకోసం మా పార్టీ క్యాడర్‌కు, ప్రజలకు సిఎం ఒక సందేశాన్ని అందించారన్నారు. ఇటీవల జరిగిన ఈ నాలుగు సభల్లో హాజరైన కార్యకర్తలు,ప్రజలు ఇదే మా పార్టీ బలం. మీ అందరి దయతో, మిగతా 8లో

## ఏపీలో ప్రధాని మోదీ పర్యటన ఖరారు

15న విశాఖలో ప్రధాని మోదీ రోడ్‌షో 8లో

## ఆధునీకరించిన శివాజీ పార్కును ప్రారంభించిన నగర మేయర్



8లో

# అభివృద్ధితో విశాఖ కొత్త రూపు

ఖ్యాతిని పెంచుతున్న రహదారులు -దేశంలోనే ఉన్నత రోడ్లంటూ ప్రజల కితాబు -రూ.150 కోట్లతో విస్తరణ పనులు -రూ.6 కోట్లతో పోలమాంబ జంక్షన్ నుంచి బీచ్ వరకు స్మార్ట్ రోడ్ -రూ.11.36 కోట్లతో జంక్షన్ల అభివృద్ధి -జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ





9లో

## జగనన్న పాలనలో మహిళలే మహారాణులు : అవంతి



8లో

## ఐపిఎస్‌ల బృందం విశాఖ పోర్టు సందర్శన



8లో

## ఆటో కార్మికుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కెకె రాజు



8లో

## నూతన సచివాలయం, అమూల్ మిల్క్ సెంటర్‌లు ప్రారంభం

యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు



8లో



## అత్తను హతమార్చిన కోడలు

కుటుంబ కలహాల నేపథ్యంలోనే హత్య

12లో

# వాగ్దానాలను నెరవేర్చిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి





8లో

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మహిళలకు సమాన హక్కు ఉండాలి : ఎంపీ డా.భీశెట్టి సత్యవతి



12లో

19వ వార్డు పెదజాలరిపేట నుంచి 2వేల మంది

## వైఎస్సార్సీపీ లోకి భారీ చేరికలు

పార్టీ కండువ వేసి ఆహ్వానించిన ఎంపీ ఎంవివి సత్యనారాయణ



8లో

## మొదరమెట్ల సభకి 50 నియోజకవర్గాల ప్రజలను తరలించారు

సరైన సౌకర్యాలు లేవు: జిల్లా టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



8లో

## నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం

8లో

## ఆపదలో ఉన్న దివ్యాంగులకు అండగా ఉంటాం

విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ -అంధ విద్యార్థులకు దిశా దివ్యాంగ సురక్షపై అవగాహన



12లో

## ఆధునీకరించిన శివాజీ పార్కును ప్రారంభించిన నగర మేయర్

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

నగర ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పనే ధ్యేయంగా విశాఖ నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరివెంకుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె 3వ జోన్ వార్డు పరిధిలోని శివాజీ పార్క్ ఆధునీకరణ కొరకు సుమారు రూ. 1.53కోట్ల వ్యయంతో ఆధునీకరించిన శివాజీ పార్కును పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ కార్పొరేటర్ గేదెల లావణ్యతో కలిసి ప్రారంభించారు ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదర కొరకు విశాఖ నగరంలో పార్కులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. శివాజీ పార్కు సుమారు 2.53కోట్ల రూపాయాలతో వాటర్ ఫౌంటైన్‌లు, మోడరన్ ఓపెన్ యాంపీ థియేటర్, మరుగుదొడ్లు ఆధునీకరణ, సెంట్రల్ ప్లాజా శివాజీ విగ్రహంతో పాటు పలు ఫౌంటైన్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడంమైనదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వ ంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దామని ప్రతి వార్డులో ప్రజలు ఆహ్లాదం కొరకు పార్కులను జీవీఎంసీ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జివిఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో పాటు వైఎస్ఆర్సిపీ నాయకులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సచివాలయం, అమూల్ మిల్క్ సెంటర్‌లు ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం యునగపాక మండలం నాగవరం గ్రామంలో నియోజ కవర్గం శాసనసభ్యులు యు వి రమణమూర్తిరాజు(కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) చేతుల మీదుగా నూతన సచివాలయం 43.60లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయం, నూతన ఆమూల్ మిల్క్ సెంటర్ నిర్మించిన వ్యయం 15.64లక్షలతో ఘనంగా ప్రారంభించారు. ఈకా ర్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సచివాల యం సిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## మొదరమెట్ల సభకి 50 నియోజకవర్గాల ప్రజలను తరలించారు

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

మెదరమెట్ల సభకి 50నియోజకవర్గాల ప్రజలు అని, వేలాది మందిని పిలిచి సరైన సౌకర్యాలు చెయ్యలేదు సభకి అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదరమెట్లలో అబ్బాదాల విషం వేదజల్లారు అని అన్నారు. వేలదా మందిని పిలిచి సరైన సౌకర్యాలు చెయ్యలేదు అని50నియోజకవర్గాల జనాలను తరలించారు గాజువాక నుంచి కూడా తరలించారు. ఒక్కో బస్‌కి రెండు లక్షలు ఖర్చు చేశారు. మొన్న పిసినికాడలో ఒక్కరు మృతి చెందారు నిన్నమెదరమెట్లలో ఒక్కరు సభ పెట్టి ప్రతి చోట ఒకరు ప్రాణం తీస్తున్నారు అని అన్నారు కల్తీ మద్యంతో 35వేల మంది లివర్ సమస్యలతో బాధపడుతున్నారు.జాబ్ క్యాలెండర్ లేదు మోగా డిఎస్‌పి అన్నారు. దగా డిఎస్‌పి చేశారు. మరి మెదరమెట్లలో 99శాతం హామీలు అమలు చేసామని ప్రగల్భాలు పలుకుతున్నారు వారంలో సిపిఎస్ రద్దు అని ఉద్యోగులతో అటలాడుకున్నారు అని ఎద్దేవా చేశారు. ఈ జగన్ విద్యుత్ ఛార్జిలు 8సార్లు పెంచారు చంద్రబాబు సోలార్ విద్యుత్ ప్రోత్సహించారు జగన్ 19.50పైసలకు పెంచారు. ఇసుక ధరను పెంచేశారు. భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేసారు. అమ్మ ఓడిని కుదించారు. రైతు భరోసా సహాయం తగ్గించేశారు. బసి ఎస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మింగేశారు. పుదలు యువత, ఉద్యోగులతో అంగన్వాడీ కార్యకర్తలతో ఆడుకున్నారు. అందుకే ప్రజలు చూస్తున్నారు. అని అన్నారు సిద్ధం సభ పెడితే జాతీయ రహదారి రాకపోకలు అడ్డుకున్నారు. ఎంతో మంది ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారు అని పేర్కొన్నారు.

## ఐఏఎస్‌ల బృందం విశాఖ పోర్టు సందర్శనం

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

ఐఏఎస్‌గా పదోన్నతులు పొందిన వివిధ రాష్ట్రాల క్యాడర్‌కు చెందిన 16మంది సభ్యులతో కూడిన ఐఏఎస్‌ల బృందం, భారత్ దర్శన్‌లో భాగంగా విశాఖపట్నం పోర్టును సోమవారం సందర్శించారు. పోర్టు డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేష్‌కుమార్ దుబే పదోన్నతి పొందిన ఐఏఎస్‌ల బృందానికి సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఎగుమతులు, దిగుమతు లకు సంబంధించిన వివరాలు వాణిజ్య పరమైన అవకాశాలు పోర్టులో జరుగుతున్న ఆధునీకరణ, యాంత్రీకరణ పనులకు సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈసందర్భంగా పోర్టు డిప్యూటీ చైర్‌పర్సన్ పదోన్నతలు పొందిన ఐఏఎస్‌లతో ఇంటరాక్ట్ అయ్యారు. పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు.పోర్టు ఉన్నతాధికారులకు పదోన్నతి పొందిన ఐఏఎస్ అధికారులు కృతఘ్నతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పోర్టు విభాగాధిపతులు పాల్గొన్నారు. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి టివేణుగోపాల్ మీడియాకు అందజేశారు.

## ఆటో కార్మికుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కెకె రాజు

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయ్యపాలెం షాదీఖానా కళ్యాణమండపంలో విశాఖ ఉత్తర నియోజ కవర్గం పరిధిలో ఆటో కార్మికుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం హాయాంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆటో కార్మికుల కోసం పాదయాత్రలో ఆటో కార్మికుల కష్టాలు చూసి ప్రతి ఆటో కార్మికుని ప్రతి సంవత్సరం వాహనమిత్ర అనే పదం తీసుకొచ్చి వారికి చేదోడుగా నిలుస్తున్నారని అన్నారు. త్వరలో విశాఖను రాజధానిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేయబోతున్నారని దీనివలన విశాఖలో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని తద్వారా మీ ఆటో కార్మికులకు ఎక్కువ ఉపాధి లభిస్తుందని అన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వైయస్సార్సీపీ గెలుపుకు సహకరించాలని ఈసందర్భంగా ఆగా కోరారు. అనంతరం ఆటో కార్మికుల కోసం పండుగ వస్త్రాలు పంపిణీ చేశారు ఈ సమావేశంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్రావు,కార్పొరేటర్లు సాడిపద్మ రెడ్డి, సారిపల్లి గోవింద్ ఆళ్ల లీలావతి, శ్రీనివాస్ రేయి వెంకటరమణ, కె వి యన్ శశికళ మండల అధ్యక్షుడు కృష్ణ రావు మాస్టర్ జెసిఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్ శర్మ మురళీ కృష్ణ రెడ్డి వార్డు ఇంచార్జ్ పీలా వెంకటలక్ష్మి, నీలిరవి, డైరెక్టర్ నూకరాజు, రాయుడు శ్రీను, యన్ రవికుమార్, దిడి రమేష్, బోడేటి కిరణ్, హబీబ్ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డు పెదజాలరిపేట నుంచి 2వేల మంది..

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 19వ వార్డు ఇన్చార్జి సూరద వెంకటలక్ష్మీ దాస్ సమక్షంలో ఆదివారం స్థానిక ప్రియదర్శిని కాలనీ, బాపూజీనగర్, ఆదర్శనగర్ ప్రాంతానికి 2వేల మందికి పైగా ఆదివారం వైయస్సార్సీపీ పార్టీలో చేరారు. ఈసమావేశంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పార్టీ కార్యాలయంలో ఎం వి వి సత్యనారాయణ పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో జాయిన్ అయిన వారిని ఎంవివి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంవివి మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం అభివృద్ధి చూసి వార్డులో ఉన్న స్థానికులు వైసీపీ పార్టీలోకి రావడం హర్షణీయమని అన్నారు.వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి స్ఫూర్తిగా తీసుకుని స్థానిక నాయకులు ఇలా వైసీపీ పార్టీలోకి మందుకు రావడం చాలా సంతోషం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజల జీవనం చిగురించిందన్నారు. అభివృద్ధి సంక్షేమంతో పేద మధ్యతరగతి ప్రజల ఇబ్బందులు తొలగాయని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి అదే వైభవం కొనసాగాలంటే మళ్ళీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికల్లో అధిక మెజారిటీ సాధించి జగన్ కి కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. కుల మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అర్హులకు సంక్షేమ పథకాలు అందించారని ఇప్పటికే 19వ వార్డులో కోట్ల రూపాయల వ్యయంతో ఆలయాలు అభివృద్ధి సమాజ భవనాల అభివృద్ధి మత్స్య కారులకునెట్ రిపేర్ సెంటర్లు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ ప్రాంతంలో గెడిచిన మూడు పర్యాయాలు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని నన్ను మళ్ళ వైయసార్ కుటుంబంలోకి చేరిన మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న ప్రతి రూపాయి కూడి కొన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధిపనులు చేశామన్నారు. నా మీద నమ్మకంతో పార్టీలో చేరిన మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను హామీ ఇచ్చారు కాలనీలో ఉన్నవారికి గానీ వ్యక్తిగత సమస్యలు గానీ వ్యక్తిగత సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే విధంగా నా సాయి శక్తుల కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా ప్రజలు అభివృద్ధిని గమనించి రాను ఎన్నికల్లో ఏపీ సీఎంగా వైఎస్‌జగన్మోహన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నా స్థానికులను కోరారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ అధ్యక్షుడు వాడమొదుల గణేష్ గ్రామ పెద్దలు తెడ్డు రామారావు, తెడ్డురవనాఖ్ ర్నా రాజారావు వాసుపల్లి శ్రీను, మదుపాడ రాము వార్డు మహిళా అధ్యక్షురాలు బెహ్రా వసంత, కారి శ్రీలక్ష్మి, ఆదినారాయణ పలిసెట్టి జోగారావు, అధిక సంఖ్యలో మహిళలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఏపీలో ప్రధాని మోదీ పర్యటన ఖరారు

విశాఖసిటీ, మార్చి 11, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది. రానున్న సార్వత్రిక ఎన్నికలకోసం ప్రచారంలో పాల్గొనేందుకు మోదీ రానున్నారు. ఢిల్లీ నుండి ప్రధాని ప్రత్యేకవిమానంలో ఈనెల 15 న విశాఖ చేరుకుంటారు. అదేరోజు బీజేపీ నేతలతోపాటు మూడు పార్టీల నాయకులతో ఆయన చర్చిస్తారు. అనంతరం ఆయన నగరంలో రోడ్ షోలో పాల్గొంటారు. తరువాత 17వ తేదీన చిలకలూరిపేటలో బీజేపీ –టీడీపీ–జనసేన ఉమ్మడి సభలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. అక్కడ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. అనంతరం ఆయన ఢిల్లీకి ప్రత్యేక విమానంలో పయనం అవుతారు.

## కలవలపల్లి రామాలయంలో విగ్రహాల ఏర్పాటు..

7వ పేజీ తరువాయి..

గురించి అడిగి తెలుసుకున్నారు మహిళలకు ఉపాధి అవకాశాల పరంగా బ్రాండిక్స్ సంస్థ గొప్ప యేయూత ఇస్తున్నదని అదేవిధంగా కంటి చికిత్స శిబిరాలు ఎంతగానో మేలు చేస్తున్నాయని గ్రామస్తులు చెప్పారు.గ్రామ సర్పంచ్ అప్పలనరస ఎంపీడీసీ సేనాపతి సన్యాసిరావు బోడ్డేటి భాస్కరరావు కలవలపల్లి మహాలక్ష్మీ, కలవలపల్లి సత్యనారాయణ కలవలపల్లి కాశీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానాలను నెరవేర్చిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 8వ వార్డు సాగర్ నగర్‌లో వైయస్సార్ చేయూత 4వ విడత కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంకి విచ్చేసిన ముత్తంశెట్టి స్థానికులు నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘణమైన సాదర స్వాగతం పలికడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా రాబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రిని చేయడానికి మీరు సిద్ధమా అని మహిళా అక్కాచెల్లెళ్ళను ముత్తంశెట్టి శ్రీనివాసరావు అడగ్గానే మేమంతా సిద్ధం అంటూ ముక్తకంఠంతో పలికారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా అవంతి మాట్లాడుతూ ఈ నాలుగున్నర ఏళ్ళలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయం వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధిని చేసి చూశామని మనకంటూ ఉన్నతి దేవుడి దయ ప్రజాబలం కనుక మనం ప్రజలకు అయితే మంచి సేవలు అందించడం జరుగుతుంది కానీ వాటిని ప్రజలకు ప్రచారం చేసుకోలేకపోతున్నాం కనుక ప్రతీ గడపలో ఏదో ఒక పథకం అందించాం కనుక ప్రజల మధ్యకు మీరే క్యాంపెయినర్లులా వెళ్లి వారికి మనం చేసిన మందితో పాటు మరల వైసీపీ ప్రభుత్వం రాకపోయినా జగనన్న సీఎం కాకపోయినా భీమిలిలో ఎమ్మెల్యే రాకపోయినా గత ప్రభుత్వాలు పాలనలో ఉన్న లంచాలు పార్టీ చూసి పథకాలు అమలుచేసే విధానం ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి వస్తుందని వాలంటీర్ వ్యవస్థను తీసేస్తారని ఇప్పుడు అందిస్తున్న సంక్షేమ పథకాలు తీసేస్తారని వివరించి, మళ్ళీ జగనన్న అందించే సుపరిపాలన కావాలంటే మళ్ళీ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భీమిలిలో వైసీపీని గెలిపించాలని ప్రతీ ఒక్కరు బాధ్యతతో పని చేయాలని, గత ప్రభుత్వాలు పాలనలో కంటే వైసీపీ ప్రభుత్వం జరగనన్న పాలనలో మీ మహిళా అక్కాచెల్లెళ్ళకు పదవుల్లో పెద్దపీట వేసి అంతటితో ఆగిపోకుండా ప్రతీ మహిళా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని వారు చిరు వ్యాపారవేత్తలకుగా ఎదిగేలా చేసిన ఘనత జగనన్నదే అని, ఈరోజు సమాజంలో మీకుంటూ ఓ ప్రత్యేమైన విలువ ఉందంటే అది జగనన్న మీకు కల్పించిన సుమిచిత స్థానం కల్పించారు. కనుక ఆయన మళ్ళీ వస్తేనే మీకు బాగుంటుందని కనుక ఇదే భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం 8వ వార్డు సాగర్ నగర్‌లో 1014మంది లబ్ధిదారులకు 1కోటి 90లక్షల 12వేల 500రూపాయలు వైయస్సార్ చేయూత 4వ విడత చెక్కును మహిళా అక్కాచెల్లెళ్ళకు అందివ్వడంజరిగింది. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు 8వ వార్డు వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు సచివాలయంకన్వీనర్‌లు గృహసారధులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్ధం సభలకు హాజరవుతున్న ప్రజలే వైసీపీకి బలం

7వ పేజీ తరువాయి..


మద్దతుతో గత నాలుగున్నర సంవత్సరాల పది నెలల కాలం ప్రభుత్వాన్ని నడిపామని జగన్‌చెప్తున్నారన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల పదినెలల్లో మీ కుటుంబానికి మంచి జరిగిందనుకుంటే,ఆర్థిక స్థితులు మారాయనుకుంటే రాబోయేకాలంలో మీ పిల్లల విద్య ద్వారా స్థితిగతులు మారాయనుకుంటే తిరిగి అవకాశం ఇవ్వండని జగన్‌మోహనరెడ్డి కోరుతున్నారన్నారు.ఏ నాయకుడు కూడా ఇలాంటి మాటలు చెప్పలేదని తెలిపారు. ఐదు సంవత్సరాలు పరిపాలన చేసిన తర్వాత ఏ నాయకుడైనా తలనుండి కాలికి, కాలి నుండి తలకు మెళికలు తిప్పి మాట్లాడుతారని, చంద్రబాబునాయుడైతే అన్ని అసత్యాలే మాట్లాడుతారని ఆయన ఆరోపించారు. నేడు ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఈ ఐదు సంవత్సరాల్లో మా మ్యానిఫెస్టో ఇది నూటికి నూరుశాతం నెరవేర్చానని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని, తిరిగి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారన్నారు. మీ మనసుల్లో ఏముందో, మీ ఆలోచనలు ఎలా ఉన్నాయో, మీజీవన విధానాన్నిమార్చడానికి కార్యక్రమాన్ని ఏవిధమైన కార్యక్రమాలుచేపట్టాలో దిశా, నిర్దేశం చేస్తానని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారన్నారు.ఇది చాలా గర్వకారణం మని, అందుకే ప్రజలు, కార్యకర్తలకు పూర్తి నమ్మకంతో, ఎన్నికల్లో ఓటు వేసి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు.మరో వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని లక్షలాది మంది ప్రజలకు, కార్యకర్తలకు రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహనరెడ్డిని చూడాలని కోరుకుంటున్నారన్నారు. గత వారం రోజులుగా రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ఢిల్లీచుట్టు తిరుగుతూ పొత్తులకోసం వెంపర్లాడు తున్నాడని, పొత్తులు ప్రజాస్వామ్యంలో సహజమని కాని ఇంతదారుణంగా వెంపర్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ఏమి చేసాడో చెప్పలేకపోతున్నాడన్నారు. గతంలో బిజెపి చంద్రబాబునాయుడు వెన్నుపోటుదారుడని చెప్పి, ఇప్పుడు ఆయనతోనే చేతులుకలిపారన్నారు. ఆంధ్రాప్రజలు ఏమనుకుంటారోననుకుని కనీసం ఆలోచన చేయాలని హితవు పలికారు. రాష్ట్రం అభివృద్ధికోసం అధికారంలో ఉన్నప్పుడు ఆలోచన చేయలేదని,పొత్తులు పెట్టుకునేటప్పుడు కూడా ఆలోచన చేయలేదని ఆయన ఆరోపించారు. ఇప్పుడు పొత్తులుపెట్టు కున్నారుకదా, స్టీల్‌ప్లాంట్ కోసం ఏమి చెప్తారని ఆయన ప్రశ్నించారు.చరిత్రలో తమకు ఒక పేజీ ఉండాలని, అధికారం కాదు ముఖ్యం అన్నారు. జగన్ అకారంలోకి వచ్చాక అందరికి అందుబాటులో సచివాలయాలు, ఉన్నత విద్యలు తీసుకువచ్చారన్నారు. ప్రపంచంలో ఉన్న అన్ని విద్యాసంస్థల్లో ఆన్‌లైన్ పరీక్షలకు ఏర్పాట్లు చేసారన్నారు.

## జగనన్న పాలనలో మహిళలే మహారాణులు : అవంతి

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు ప్రియాంక ముఖ్య అతిధిలుగా వార్డు ప్రెసిడెంట్ బొట్టా అప్పలరాజు ఆధ్వర్యంలో 6వ అవంతి ఫంక్షన్‌హాల్‌లో వైయసాసర్ చేయూత 4వ విడత కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంకి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్థానికులు నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘనస్వాగతం పలకడం జరిగింది. 6వ వార్డు పరిధిలో కొమ్మాది రిక్షా కోలనీ బక్కన్నపాలెం షిపియార్డ్ లే అవుట్ కె 1 కే 2, కే 3, లలో సిసి రోడ్లు డ్రైనీజీలు సామాజిక భవనం ఓపెన్ జిమ్ నిర్మాణం కై జీవీఎంసీ సాదారణ నిధులు అంచనా విలువ 1కోటి 58లక్షల రూపాయలు అవంతి ప్రియాంక చేతుల మీదుగా శంకుస్థాపన చేయడంజరిగింది. కార్యక్రమంలో భాగంగా రాబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రిని చేయడానికి మీరు సిద్ధమా అని మహిళా అక్కాచెల్లెళ్ళను అవంతి అడగ్గానే మేమంతా సిద్ధం అంటూ యుక్తకంఠంతో పలికారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనాలుగున్నర ఏళ్ళలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా కూడా లంచం లేకుండా సచివాలయం వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరుకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి ని చేసి చూశ్శామని మనకంటూ ఉన్నది దేవుడి దయ ప్రజాబలం కనుక మనం ప్రజలకు అయితే మంచి సేవలు అందించడం జరుగుతుంది కానీ వాటిని ప్రజలకు ప్రచారం చేసుకోలేకపోతున్నాం కనుక ప్రతీ గడపలో ఏదో ఒక పథకం అందించాం కనుక ప్రజల మధ్యకు మీరే క్యాంపెయినర్లులా వెళ్ళి వారికి మనం చేసిన మందితో పాటు మరల వైసీపీ ప్రభుత్వం రాకపోయినా జగనన్న సీఎం కాకపోయినా భీమిలిలో ఎమ్మెల్యే రాకపోయినా గత ప్రభుత్వాలు పాలనలో ఉన్న లంచాలు పార్టీ చూసి పథకాలు అమలు చేసే విధానం ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి వస్తుందని వాలంటీర్ వ్యవస్థను తీసేస్తారని ఇప్పుడు అందిస్తున్న సంక్షేమ పథకాలు తీసేస్తారని వివరించి మళ్ళీ జగనన్న అందించే సుపరిపాలన కావాలంటే మళ్ళీ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భీమిలిలో వైసీపీని గెలిపించాలని ప్రతీ ఒక్కరు భాద్యతతో పని చేయాలని గత ప్రభుత్వాలు పాలనలో కంటే వైసీపీ ప్రభుత్వం జరగనన్న అందించే సుపరిపాలన కావాలంటే మళ్ళీ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి భిమిలి లో వైసీపీ ని గెలిపించాలని ప్రతీ ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని గత ప్రభుత్వాలు పాలనలో కంటే వైసీపీ ప్రభుత్వం జరగనన్న పాలనలో మీ మహిళా అక్కాచెల్లెళ్ళకు పదవుల్లో పెద్దపీట వేసి అంతటితో ఆగిపోకుండా ప్రతీ మహిళా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని వారు చిరు వ్యాపారవ్తేతలుగా ఎదిగేలా చేసిన ఘనత జగనన్నదే అని, ఈరోజు సమాజంలో మీకుంటూ ఓ ప్రత్యేకమైన విలువ ఉందంటే అది జగనన్న మీకు కల్పించిన సుమిచిత స్థానంకల్పించారు కనుక ఆయన మళ్ళీ వస్తేనే మీకు బాగుంటుంది కనుక ఇదే భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం 8వ వార్డు సాగర్ నగర్ 1014మంది లబ్దిదారులకు 3కోటి 16లక్షల 31వేల 250రూపాయలు వైయస్సార్ చేయూత 4వ విడత చెక్కును మహిళా అక్కాచెల్లెళ్ళకు అందివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో 6వ వార్డు కార్పొరేటర్ డా ముత్తంశెట్టి ప్రియాంక, ప్రభుత్వ అధికారులు, 6వ వార్డు వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు సచివాలయం కన్వీనర్లు గృహసారధులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతూరు డియఫ్‌వోగా భాధ్యలు చేపట్టిన బబిత



చింతూరు డిశంబర్ 11ప్రభాతవార్త

చింతూరు డియఫ్‌వోగా బబిత సోమవారం సాయంత్రం భాధ్యతలు చేపట్టారు.దాంతో ఆమెను అటవిశాఖ స్థానికి అధికారులు స్వాగతం పలికారు.ఆమెను కల్సిన వారిలో చింతూరు ఫారెస్టు రేంజ్ అధికారి యం.వి.వి.సత్యనా రాయణ, కూనవ రం రేంజ్ అధికారి కె.విజయ లక్ష్మి,మోతుగూడెం రేంజ్ అధికారి నానాజి,వి. ఆర్.పురం రేంజ్ అధికారి శ్రీనివాసరావు,డిపో రేంజ్ అధికారి కొండలరావు, యఫ్‌యస్‌వో బిక్షం, సాయి తదితరులు డియఫ్‌ను కల్సి పుష్పగుచ్చం అందజేశారు.

## నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం

విశాఖసిటీ, మార్చి 11 ప్రభాతవార్త

ముస్లింలకు పవిత్రమైన రంజాన్ మాసం నేటి నుండి ప్రారంభమైంది. సౌదీలో నిన్నరాత్రి నెలవంక కనిపించడంతో నేటి నుంచి అక్కడ ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభించారు. మంగళవారం నుంచి భారుత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ తదితర దక్షిణాసియా దేశాల్లో దీక్షలు ఆరంభిస్తారు, ఏప్రిల్ 10

## హలీమ్ సిద్ధం అల్ గఫార్ ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త



గాజువాక బీసీ రోడ్డులో రంజాన్ మాసం సందర్భంగా హలీమ్ సిద్ధం అల్ గఫార్‌ను గాజువాక వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తిప్పల దేవన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్‌ఎండి గౌస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిలాల్ మస్జిద్ ప్రెసిడెంట్ చోటూ భాయి, సర్ధార్, షాహిద్ హుస్సేన్, మోతిభాయ్, జహీర్ భాయ్, షహీద్, లక్కాన్, వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై ఆర్డీవో దాడి

### 256 బస్తాల రేషన్ బియ్యం సీజ్ -జిసిసి గౌడౌన్‌కు తరలింపు



చింతూరు డిశంబర్ 11ప్రభాతవార్త

చింతూరు మండలం గంగన్నమెట్ట గ్రామములోని ఒక ఇంట్లో నిల్వ ఉంచిన 256 బస్తాల రేషన్ బియ్యాన్ని చింతూరు ఆర్డీవో కావూరి చైతన్య సోమవారం సాయంత్రం సీజ్ చేశారు.అధికారులకు అందిన పక్కా సమాచారంతో గంగన్నమెట్ట క్రషర్‌కు సమీపంలోని ఒక ఇంట్లో బియ్యం నిల్వ ఉన్నట్టు ఆ ప్రాంతానికి చేరుకొని తనిఖీలు నిర్వహించారు. రెవెన్యూ,పోలీసు అధికారులు అక్కడకు చేరుకొని తాళాలు తెరిచి బియ్యాన్ని స్వాధినం చేసుకున్నారు.అక్కడి నుండి రాత్రికి జిసిసి గౌడౌన్‌కు తరలించటానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.మంగళవారం ఉదయం కాటాలు నిర్వహించి మొత్తం పట్టుబడ్డ బియ్యం ఎన్ని క్వింటాళ్ళు,పంచనామ,కేసు నమోదు అంశాలు చేపట్టనున్నారు.

## రైతుభరోసా కేంద్రంలోనే వ్యవసాయ సలహాలు, సూచనలు :ఎంపిపి



మాకవరపాలెం మార్చి 11 ప్రభాతవార్త

రైతులకు మరి ముఖ్యంగా ప్రజలందరికి నాణ్యమైన సేవలు అందుబాటులో తీసుకురాలనే కార్యాలయాలు ఏర్పాటుచేయడం జరిగిందని ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అన్నారు. ఈమేరకు సోమవారం మండలంలోని శెట్టిపాలెంలో నిర్మించిన రైతు బరోసాకేంద్రాన్ని రాష్ట్ర ఉమెన్ దవలఫ్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గొర్లి బాలవరలక్ష్మితో కలిసి ప్రారంభించారు. అదే విదంగా బీమబోయినపాలెంలో నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయాన్ని ఎంపిపి చేతుల మీదగా ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పరంగా అవసరమైన సాంకేతిక సలహాలు సూచనలు తీసుకోవలసిన జాగ్రత్తలు అధికారులు తెలియజేయడం జరుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా అవసరమైన అన్ని సేవలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మండల వైస్సార్‌పార్టీ అధ్యక్షులు రుత్తలశ్రీనువాసు ఎంపిడిఓ చంద్రరరావు ఇఒపిఆర్‌డి సీతామహలక్ష్మి వైసిపి నాయకులు గొర్లి వాసుదేవనాయుడు పెట్ల బద్రాచలం డీలర్ అప్పారావు బొద్దు గోవిందరావు శెట్టిపాలెం బీమబోయినపాలెం గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గోన్నారు.

## అవంతి కళాశాలలో బహుముఖం చిత్రం మొదటి పాట టీజర్ విడుదల



మాకవరపాలెం మార్చి 11 ప్రభాతవార్త

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో బహుముఖం సినిమా మొదటిపాట విడుదల డీజర్ జరిగింది. ఈమేరకు సోమవారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అవంతి పూర్వవిద్యార్థి హర్షివ్ కార్తీక్ దర్శకత్వం వహించి నిర్మించి హీరోగా నటించిన బహుముఖం సినిమా పాటను తన గురువులు సమక్షంలో విడుదల చేసారు.అవంతి కళాశాల విద్యార్ధులు అధ్యాపకులు సిబ్బంది సమక్షంలో సోమవారం సాయింత్రం 3గంటల 7నిమిషాల సుభముహూ ర్తాన బహుముఖం సినిమా మొదటిపాట టీజర్ తనకు చదువు చెప్పిన గురువులచే ప్రారంభిం పచేసారు.ఈసందర్భంగా చిత్రం కథానాయుడు హర్షివ్ కార్తీక్ మాట్లాడుతూ నామొదటి సినిమా మొదటిపాట నాగురువులు చేతుల మీదగా విడుదల చేయడం అనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో బహుముఖం చిత్రం సంగీతదర్శకుడు ఫిణికళా ్యణ్ కళాశాల వైస్.ప్రిని ్సపాల్ డాక్టర్ అర్.ప్రసాద్‌రావు టి.శ్రీనివాసరావు అధ్యాపకులు డాక్టర్ గోవింద్ అవంతి కళాశాల పరిపాలనాధికారి డేనియల్‌రాజు అధిక మొత్తంలో ఇంజనీరింగ్ విద్యార్ధులు పాల్గోన్నారు.

## నేడు రెండు వందేభారత్ రైళ్లను ప్రారంభించనున్న డిఆర్‌ఎం ...

### అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు -డిఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ వెల్లడి... -విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు రెండు వందేభారత్‌లు -విశాఖ నుంచి భువనేశ్వర్‌కు కూడా ఒక వందేభారత్...

జ్ఞానాపురం ,మార్చి 11, ప్రభాతవార్త



విశాఖపట్ఠణము నుంచి రెండు వందేభారత్ రైళ్ళను మంగళవారం ప్రధాని నరేంద్రమోది వర్చువల్ రీతిలో ప్రారంబించనున్నారు. ఈ మేరకు వాల్తేరు డివిజన్ రైల్వే జనరల్ మేనేజర్ (డిఆర్‌ఎం) సోమవారం సాయంత్రం మీడియాతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన విశాఖ నుంచి భువనేశ్వర్, విశాఖ–సికింద్రాబాద్‌లకు వందేభారత్ రైళ్ళను ప్రధాని ప్రారంబించను న్నట్టు ఆయన తెలిపారు. వీటతో పాటు ఇప్పటికే అందుబాటులో ఉన్న వందేభారత్ రైళ్ళు కూడా విశాఖకు అదనపు సౌఖర్యంగా ఉంటుందన్నారు. అలాగే కొత్తవలస నుంచి కోరాపుట్, కోరాపుట్ నుంచి రాయఘడల డబులింగ్ ప్రాజెక్టులను కూడా ప్రదాని మోది ప్రారంబించనున్నారు. అలాగే టిట్లాఘర్ మూడో లైను ప్రాజెక్టు, వన్ స్టేషన్ వన్ ప్రాజెక్ట్ స్టాల్స్‌ను కూడా ప్రధాని భారత్‌కు అంకితం ఇవ్వనున్నట్టు డిఆర్‌ఎం ప్రసాద్ తెలిపారు. దేశంలో భారత్ రైల్వేలు 41 వందేభారత్ రైళ్లను నడుపుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ రైళ్ళు 24 రాష్ట్రాలు, 256 జిల్లాలను కలుపుతూ నడుస్తున్నట్టు ప్రసాద్ తెలిపారు. వాల్తేర్ డివిజన్ 15 జనవరి 2023లో విశాఖకు వందేభారత్ రైలు సికింద్రాబాద్‌కు మంజూరు జరిగి ప్రజాదరణతో నడుస్తుందన్నారు. ఈ నెల 12వ తేదీన ప్రారంభంకానున్న మరో వందే భారత్ రైలు కూడా సికింద్రాబాద్‌కు నడుపుతున్నట్టు ఆయన తెలిపారు. దీంతో సికింద్రాబాద్‌కు రెండు వందెభారత్ రైళ్ళు నడువనున్నాయి. రైల్వే పరిదిలో రైలు కోచ్ రెస్టారెంట్ ఏర్పాటు కూడా ప్రజాదరణ పొందుతుందన్నారు. రైల్వే అన్ని ప్రధాన రైల్వే స్టేషన్‌లలో ఈ తరహా రైల్‌కోచ్ రెస్టారెంట్‌లు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ రెస్టారెంట్‌ల ద్వారా ప్రయాణికులు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించడంతో పాటు ఎంప్లాయిమెంట్ ఏర్పడుతుందన్నారు. రైల్వేలు మరో కొత్త ప్రాజెక్టుకు అంకురార్పణం చేస్తున్నారని తెలిపారు. వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ (ఒఎస్‌ఒపి) స్కీమును ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ స్కీము ద్వారా స్థానిక , స్వయం ఉపాది వంటి ఏర్పాట్ల ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. దీని ద్వారా ఆయా స్థానికులైన ప్రొటర్స్, హేండ్‌లూమ్ వీవర్స్, క్రాఫ్ట్‌మెన్స్ వంటి చేతి వృత్తి పనివారికి ఉపాది లబిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా 16ఒఎస్‌ఒపి స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. అలాగే నూతన గూడ్స్‌షెడ్స్ ఏర్పాటును రైల్వేలు నిర్వహిస్తున్నాయన్నారు. రూ. 3.5 కోట్లతో దుమ్‌రిపుట్‌లో ఏర్పాటు చేసిన నూతన గూడ్స్‌షెడ్‌ను ప్రధాని మంగళవారం ప్రారంబించనున్నారు. 2014–2023 మధ్య 25,871 కిలోమీటర్ల రైల్వే ట్రాక్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ట్రాక్స్‌లో 75 శాతం పురోగతి సాదించినట్టు ఆయన తెలిపారు. 2022–23లో రోజుకు రికార్డు స్థాయిలో 14 కిలోమీటర్ల ట్రాక్‌ను వేసినట్టు డిఆర్‌ఎం తెలిపారు. 2014లో 14,337 కిలోమీటర్ల రైల్వే లైను డబులింగ్ పనులు ప్రారంబించినట్టు తెలిపారు. అలాగే 5,750కిలోమీటర్ల పొడవు గేజ్ మార్పుల పనులు కూడా రేపు మోది ప్రారంబించనున్నారు. కోరాపుట్–కొత్తవలస–డబులింగ్ పనులను రూ. 123 కోట్లతో , కొత్తవలస–కోరాపుట్ డబులింగ్ లైను బొడ్డవర వరకు 7.3 కిలోమీటర్లు, సుమారు 47 కోట్లతో కోరాపుట్–రాయఘడ–బైగుడ డబులింగ్ లైను14.6 కిలోమీటర్లు,విజయనగరం–టిట్లాఘర్ మూడో లైను 9.2కిలోమీటర్ల పనులురూ. 142 కోట్లతో ఏర్పాటైన అన్ని ప్రాజెక్టులను మంగళవారం మోది ప్రారంబించనున్నట్టు డిఆర్‌ఎం ప్రసాద్ తెలిపారు.భువనేశ్వర్– విశాఖ–భువనేశ్వర్ (20841) వందేభారత్ రైలు సోమవారం మినహా అన్ని రోజులు నడుస్తుందన్నారు. ఈ రైలు భువనేశ్వర్‌లో ఉదయం 05.15 గంటలకు బయలుదేరి అదే రోజు ఉదయం 11 గంటలకు విశాఖ చేరుకుంటుందన్నారు. అలాగే ఈ రైలు తిరుగు ప్రయాణంలో (20842) విశాఖలో మద్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 9.30 గంటలకు భువనేశ్వర్ చేరుకుటుందన్నారు. సికింద్రాబాద్–విశాఖ వందేభారత్ రైలు (20707) సికింద్రాబాద్‌లో ఉదయం 5.05 గంటలకు బయలుదేరి అదే రోజు మద్యాహ్నం ఒంటిగంటన్నరకు విశాఖ చేరుతుందన్నారు. అలాగే విశాఖ నుంచి ఈ రైలు తిరుగు ప్రయాణంలో (20708) మద్యాహ్నం 2.35 గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 10.30 గంటలకు సికింద్రాబాద్ చేరుతుందన్నారు. ఈ రైలు వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోటల మధ్య నిలుస్తుందన్నారు.

# అభివృద్ధితో కొత్త రూపు



విశాఖపట్నం, మార్చి 11 ప్రభాతవార్త

విశాఖ అంటేనే సిటీ ఆఫ్ డెస్టినీ.. సుందర నగరం.. ప్రపంచ పటంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.. కొత్త సొయగాలతో అందుబాటులోకి తెచ్చిన థీమ్ పార్కులు, సరికొత్త అందాలతో సిద్ధమౌతున్న రహదారులు, విద్యుద్దీపాల కాంతుల్లో జిగేల్ అంటున్న విశాఖను ఏకో వైజాగ్ కాన్సెప్ట్ క్లీన్ సిటీ గాను కాలుష్యరహిత నగరంగాను మార్చిన ఘనత జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మకే దక్కిందని అనడంలో అతిశయోక్తి లేదు. కాగా విశాఖ రూపురేఖలను మరింత సుందరంగా మార్చడానికి జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ సరికొత్త ప్రణాళికలతో ముందుకెళ్తున్నారు. రోడ్లను మోడ్రన్‌గా



మార్చుతున్నారు. ఫౌంటేన్లను తలదన్నేలా రోడ్లకు ఇరువైపులా పచ్చదనం మధ్యలో కాంతులు వెదజల్లే విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. దానికి తోడు అన్ని జంక్షన్లలో అతి సుందరంగా థీమ్‌లు ఉండటంతో ప్రజలను, పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ట్రాఫిక్‌కు అనుగుణంగా పర్యాటకులకు ఆహ్లాదకరంగా జంక్షన్లు కనువిందు చేస్తున్నాయి.. దేశంలోనే విశాఖ రహదారులను బెస్ట్‌గా నిలపడానికి జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ రోడ్లకు మరింత అందాలను జోడిస్తున్నారు.

**రూ.150 కోట్లతో రోడ్లకు విస్తరణ పనులు..**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 27 ప్రధాన రహదారుల రూట్లలో రహదారి విస్తరణ పనులు చేస్తున్నారు. దాదాపు రూ.150 కోట్లతో ఈ రోడ్ల పనులు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని రోడ్ల పనులు పూర్తి అవ్వగా ఇంకా మరికొన్ని పనులు జరుగుతున్నాయి. జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్టాఫీసు జంక్షన్ వరకు రోడ్డు పొడిగింపు చేశారు. అదేవిధంగా పోలమాంబ దేవాలయం, మానసిక సంరక్షణ ప్రభుత్వ ఆసుపత్రి (జీహెచ్ఎంసీ) మధ్య బీచ్‌రోడ్డు, అక్కయ్యపాలెం రోడ్డు, గాజువాక 100 అడుగుల రోడ్డు, కతెరి రోడ్డు, కె.నగరపాలెం నుంచి ఎన్‌హెచ్-16 రోడ్డు, విశాలాక్షి నగర్ రోడ్డు, జోడుగుళ్లపాలెం, సీతకొండ, బి.ఆర్.టి.ఎస్ఎన్ఏడి జంక్షన్ నుండి పెందుర్తి వరకు రోడ్డు ప్రజా భద్రత కోసం కొన్ని రోడ్లు పొడిగించారు. దీంతో పాటు పెందుర్తి, గాజువాక, అనకాపల్లి ప్రాంతాల్లో కూడా కొన్ని రోడ్లకు విస్తరణ పనులు చేశారు. అలాగే మధురవాడ, రుషికొండతోపాటు భీమునిపట్నం ప్రాంతాల్లోని పలు రూట్లు అభివృద్ధి చేశారు.



**రోడ్ల అభివృద్ధి ఇలా..**

విశాఖ సరికొత్తగా ఆవిష్కృతమయ్యింది. పెరుగుతున్న నగర అవసరాలకు అనుగుణంగా రహదారులు అభివృద్ధి చేశారు. ఇప్పటికే ఆధునిక బస్ బేలతో సుందరంగా దర్శనమిస్తున్న విశాఖ నగరం..ఇటు విశాలమైన రోడ్లు, అటు జంక్షన్ల అభివృద్ధితో పాటు స్మార్ట్ రోడ్లతో నగరవాసులకు మరింత సౌకర్యాలను మెరుగుపరిచింది. ఇక రోడ్ల అభివృద్ధి విషయానికొస్తే రూ.2.32 కోట్లతో లా కాలేజీ, ఎండాడ, డెయిరీఫారం హనుమంత జంక్షన్లను అభివృద్ధి రూ.40లక్షలతో గురుద్వారా జంక్షన్, రూ.35లక్షలతో



ఉషోదయ జంక్షన్, రూ.45లక్షలతో కురుపాం జంక్షన్ల అభివృద్ధి రూ.కోటి నిధులతో లంకెలపాలెం, గాజువాక వద్ద ట్రాఫిక్ జంక్షన్ల అభివృద్ధి పనులు రూ.45 లక్షలతో గాజువాకలోని శ్రీనగర్ జంక్షన్, మరో రూ.45 లక్షలతో గాజువాక పోలీస్ స్టేషన్ జంక్షన్ల అభివృద్ధి కోసం ఇంకా జాతీయ రహదారి సంస్థ నుంచి అనుమతులు రావాల్సి ఉంది. అనుమతులు వచ్చిన వెంటనే ఈ పనులను కూడా ప్రారంభించాలని జీవీఎంసీ నిర్ణయించింది. రూ.35 లక్షలతో చేపట్టిన సింహాచలం జంక్షన్ల అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. రూ.1.30 కోట్లతో ఆర్‌ఆండ్ జంక్షన్, కాకానీనగర్ జంక్షన్లను కూడా అభివృద్ధి చేయాలని జీవీఎంసీ నిర్ణయం. అంతేకాకుండా రూ.85 లక్షలతో తాటిచెట్లపాలెం జంక్షన్, రూ.1.29 కోట్లతో ఎన్ఏడీ రాజా జంక్షన్ రూ.96 లక్షలతో అక్కయ్యపాలెం జంక్షన్, రూ.7 లక్షలతో కైలాసగిరి జంక్షన్లు కూడా కొత్త రూపు సంతరించుకుంటున్నాయి.

**రహదారులు మరింత విశాలం...**

పెరుగుతున్న జనాభా, ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా కొత్త రోడ్లను అభివృద్ధి చేశారు. అంతే కాకుండా ఇప్పటికే ఉన్న రోడ్లను మరింత వెడల్పు చేయడంతో పాటు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వ్యవ హరించారు. సుమారు రూ.10 కోట్లకుపైగా వ్యయంతో కొత్తగా 30 రోడ్లను అభివృద్ధి చేయాలని జీవీఎంసీ నిర్ణయించింది. ఇందులో మాస్టర్ ప్లాన్ రోడ్లతో పాటు పెరుగుతున్న సిటీ అవసరాలకు అనుగుణంగా వీటిని ఎంపిక చేశారు. కాగా ఇప్పటికే దాదాపు రోడ్ల అభివృద్ధి పూర్తి అయినట్టు తెలుస్తుంది.

**జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ కృషి అద్వితీయం...**

ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొత్తం 30 ప్రధాన రహదారులను అభివృద్ధి చేస్తున్న జీవీ ఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ కృషి అద్వితీయం. ప్రధానమైన జంక్షన్లను కొత్త రూపు సంతరించు కున్నాయి. నగర ప్రజలకు ఎప్పటికప్పుడు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచడంతో పాటు నగరాన్ని మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్న జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ సేవలను ప్రజలు కొనియాడుతున్నారు.

## విశాఖ ఎంపిగా డా.కెఏ పాల్‌ను గెలిపించుకుందాం

జగదాంబ, మార్చి 11, ప్రభాతవార్త



విశాఖ ఎంపిగా డా.కెఏ పాల్‌ను గెలిపించుకుందామని విశాఖపట్నం పరిధిలోని క్రిస్టియన్ సమావేశంలో జాతీయ అధికార ప్రతినిధి జిలకర రవికుమార్ పిలుపునిచ్చారు.విశాఖపట్నం పరిధిలోని గాజువాక ఎస్.కోట భీమిలి విశాఖ ఈస్ట్,విశాఖ వెస్ట్,విశాఖ వెస్ట్,విశాఖసౌత్ విశాఖ నార్త్ క్రిస్టియన్ లీడర్‌లంతా సమావేశమైన ఈ సమావేశానికి రెడ్డి ఏసుపాదం అధ్యక్షతవహించగా ముఖ్యఅతిధిగా జాతీయ అధికార రపతినిధి జిలుకర రవికుమార్ పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి రవికుమార్ మాట్లాడుతూ విశాఖలో ఉన్న క్రైస్తవులంతా ఏకమై డాక్టర్ కెఏపాల్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో అరాచకం ఎక్కువైపోయిందని బిజెపి, టిడిపి, జనసేన, కాంగ్రెస్, వైసిపి,ఎస్సీఎస్టీబిసి మైనార్టీ క్రిస్టియన్స్‌కు అభివృద్ధి ఏమి చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.ఈ ప్రభుత్వం మొన్న జరిగిన మణిపూర్లోగాని ఒక సంఘీభావం కూడా తెలుపలేదని గుర్తుచేసారు. విశాఖలో ఉన్న ఆరువేల చర్చిల పాస్టర్‌లంతా ఏకంకావాలని క్రైస్తవులందరికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ కో ఆర్డినేటర్ బాబోజీరావు మాట్లాడుతూ డాక్టర్ కెఏ పాల్ వంటి వ్యక్తి ఏ రాజకీయ పార్టీలను లేదని అటువంటి వ్యక్తిని మనం ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యేసురత్నం జోనాథన్ జాన్‌డేవిడ్ నిహారికిరణ్ సోలమన్‌రాజు, యోబుజాషువా సత్యనారాయణరాజు తిమోతి,రమేష్‌భరత్‌రవిప్రసాద్ జాషువా, కెన్నిటి చిట్టిబాబు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల కోసం జాయింట్ కలెక్టర్‌కు ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కేటాయింపు గురించి మీకు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. జర్నలిస్టులకు మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయింపు వెంటనే జరిగేందుకు వీలైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. జిల్లాలో కమిటీలు ఇప్పటికే జాబితాలను తయారు చేశాయి. ఫిబ్రవరిలో మరోవారం రోజులు దరఖాస్తులకు అవకాశం కల్పించడం ద్వారా మరికొందరు జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేశారు. తుది జాబితాను తయారు చేయాలని విజ్ఞప్తి చేసాం అని అన్నారు. జాబితాలోని జర్నలిస్టులకు ఆయా మండలాల్లో జిల్లా కేంద్రంలో ఎంతభూమి అవసరమో అంచనాలు తయారుచేసి అందుబాటులో ఉన్న భూమి వివరాలను సేకరించాలని భూమి అందుబాటు ఉన్న ప్రాంతాల్లో ధర నిర్ణయస్తే అందుకు అనుగుణంగా జర్నలిస్టులు సంసిద్ధులవుతారని పేర్కొన్నారు. ఆర్థికంగా బలహీనస్థితిలో ఉన్నవారికి కనుక తగినంత సమయం ఇస్తే బాగుంటుందని అభ్యర్థిస్తున్నారు. మా విన్నపాన్ని రాష్ట్ర ప్రభుతా ్వనికి మీ ద్వారా తెలియజేసి త్వరితగతిన జర్నలిస్టులకు మూడు సెంటర్ల ఇంటిస్థలం కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని ఇందుమూలంగా మిమ్మలను కోరడమైనది దీనిపై జేసీ స్పందిస్తూ ఆనందపురం అగనంపూడిలలో ఇళ్ల స్థలాలు పరిశీలించామని త్వరలో నిర్ణయం తీసికొ ంటామని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌కు వినతి పత్రం సమర్పించిన వారిలో ఆంధ్ర పదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్న లిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఏపీడబ్ల్యుజెఎఫ్ ఉపాధ్యక్షులు బండారు శివప్రసా ద్ జాతీయ కౌన్సిల్ సభ్యులు జి శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు రూప వరప్రసాద్ దేవ్‌లు ఉన్నారు.

## ఎంవిపి కాలనీలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పట్టాభిరామ్ ప్రచారం

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలో ఎంవిపి కాలనీ సెక్టార్ 3లో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పట్టాభిరామ్ ప్రచారం నిర్వహించారు. అందరికీ కరపత్రాలు పంపిణీ చేసి విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా వెలగపూడి రామకృష్ణబాబు ని, ఎంపీ అభ్యర్థిగా మతుకుమిల్లి శ్రీభరత్‌ని గెలిపించాలని అని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, జనసేన గెలుపు ఇక్కడ వెలగపూడి, భారత్ గెలుపు ఖాయమని చెప్పారు. ఈకార్యక్రమంలో నెక్కంటి సత్తిబాబు, పూసపాటి రాజు రాజు చినపిల్లీ నరేంద్ర కళావతి, వాసు, దేముడు బాబు, ఈశ్వర్ రావు, కాకి శివ, కనక తదితరులు పాల్గొన్నారు.

## భక్తి మార్గంలో ఆరోగ్యం పెంచే రంజాన్ మాసం

### దక్షిణ నియోజకవర్గం నేత సీతంరాజు సుధాకర్




విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

నగరంలోని జగదాంబ జంక్షన్ దరి దండు బజార్ వద్ద ఏర్పాటు చేసిన దిల్ సే హైదరాబాద్ హాలీం షాప్‌ను దక్షిణ నియోజకవర్గం సీనియర్ నేత సీతంరాజు సుధాకర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గత 13ఏళ్లగా హాలీం షాప్ నిర్వహణ చేస్తున్నారు అన్నారు. ముస్లింలకు పవిత్రమైన మాసం రంజాన్ అన్నారు. ప్రపంచంలో సైన్స్ అభివృద్ధి చెందని రోజుల్లో ముస్లిం మత పెద్దలు నమాజ్, సాయం త్రం ఆహారం, భక్తి మార్గంలో ఆరోగ్యం పెంచే అలవాట్లు చేశారు. అని కోనియాడారు. ముస్లిం సోదరులు సంపాదనలో కొంత భాగం పేదకు దానాలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. స్థానిక 29వ వార్డు కార్పొరేటర్ ఉరికూటి నారాయణరావు మాట్లాడుతూ తన వార్డులో హాలీం సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. నిర్వాహకుడు జుబేర్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో కుల మతాలకు అతీతంగా హాలీం సెంటర్ నిర్వహణ అందుబాటు ధరల్లో నాణ్యత కలిగిన ఆహారం అందజేస్తున్నాము అని తెలిపారు. ఇక్కడ మటన్ హాలీం ఫ్యామిలి ప్యాక్ రూ. 600, సా ్మల్ 150, మీడియం రూ.35-0, వుంటుంది అన్నారు. అలాగే చికెన్ హాలీమ్ ఫా ్యమిలి ప్యాక్ రూ.350స్మాల్ రూ. 120, మీడియం రూ. 200, వుంటుందని తెలిపిరు. ఈకార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో ఇందిరమ్మ అభయంపై ఇంటింటా ప్రచారం

ఆరిలోవ, మార్చి 11, ప్రభాతవార్త




పేద కుటుంబాలకు ప్రతి నెల రూ.5 వేలు అందించే ఇందిరమ్మ అభయం కార్యక్రమం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొంప గోవిందరాజు అన్నారు. ఈ మేరకు సోమవారం ఆరిలోవ ప్రాంతంలో ఇంటింటికి ఇందిరమ్మ అభయం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అమలు చేసే పథకాలపై ఇందిరమ్మ అభయం కరపత్రాలను ఇంటింటా పంచుతూ ప్రచారం చేశారు.కాంగ్రెస్ పార్టీ వచ్చిన వెంటనే పేద మహిళలకు బ్యాంక్ ఖాతాలో అభయ హస్తంలో భాగంగా 5 వేలు వేస్తామని తెలిపారు. ప్రత్యేక హోదా తెచ్చేది ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తూర్పు ఇంచార్జ్ గుత్తుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకినాడ చినబాబు, బిసిసెల్ స్టేట్ చైర్మన్ మూల వెంకటరావు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో ఆరిలోవలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఆరిలోవ, మార్చి 11, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పించేందుకు సోమవారం ఆరిలోవలోని వివిధ ప్రాంతాల్లో పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ఆదేశాల మేరకు ఆరిలోవ సీఐ జి. గోవిందరావుతో పాటు శాంతిభద్రతల ఎస్.ఐ.వై. కృష్ణ, కేంద్ర పోలీస్ బలగాలుతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎలాంటి విభేదాలకు తావు లేకుండా ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అసాంఘిక శక్తులకు సహకరించ వద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం, అసాంఘిక చర్యలకు పాల్పడే వారి సమాచారం తెలిస్తే పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు.

## ఆహారంలో బాదంను చేర్చుకోవడం తప్పనిసరి

జగదాంబ, మార్చి 11, ప్రభాతవార్త

అనేక పోషకాలు కలిగిన బాదపప్పులను నిత్యం తీసుకునే ఆహారంలో భాగం చేయడం తప్పనిసరి అని ప్రముఖ న్యూట్రీషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి అన్నారు. కాలిఫోర్నియా ఆల్మండ్‌స సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోనొ హోటల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఒక సర్వేప్రకారం, కోవిడ్-19 మహమ్మారి తర్వాత దాదాపు ప్రతి ఇద్దరు భారతీయులలో ఒకరు న్యాయామాలు చేయడానికి ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తున్నారన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేసే వారికి, ప్రొటీన్, కాంప్లెక్స్ కార్బొహైడ్రేట్లు ఆరోగ్యకరమైన కొవ్వులు తగినంతగా ఉండేలా చూసుకోవాలన్నారు. బాదంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు యాంటీఆక్సిడెంట్ విటమిన్ ఇ ఉన్నాయన్నారు. ఆల్మండ్ బోర్డ్ ఆఫ్‌కాలిఫోర్నియానిధులు సమకూర్చిన తాజా అధ్యయనంలో బాదంపప్పులు తీసుకోవడం వల్ల కండరాలు పనితీరు మెరుగు పడుతుందన్నారు.బాదంపప్పులు పోషకాలు అవసరమైన విటమిన్లు ఖనిజాలను కలిగి ఉంటాయన్నారు.

## పద్మశాలి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం అక్కయపాలెం షాదీఖానా కళ్యాణ మండపంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో పద ్మశాలి కమిటీ సభ్యులతో ఆత్మీయ సమావేశం ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తూ ప్రజల అభ్యున్నతే లక్ష ్యంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించాలని కోరారు. అంతరం పద్మశాలి కుటుంబ సభ్యులకు పండుగ వస్త్రాలు పంపిణీ చేశారు ఈ సమావేశంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, సత్యనారాయణ, త్రినాథ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా స్వయం సహాయక బృందాలకు 200 డ్రోన్‌లను అందించిన కోరమాండల్ ఇంటర్నేషనల్

ఆరిలోవ, మార్చి 11, ప్రభాతవార్త


భారతదేశంలో సుప్రసిద్ధ అగ్రి సొల్యూషన్స్ ప్రదాత అయిన కోరమాండల్ ఇంటర్నేషనల్ నమో డ్రోన్ దీదీ పథకం ద్వారా దేశ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలనే భారత ప్రభుత్వ మిషన్‌లో భాగమైనట్లు వెల్లడించింది. వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జి)కు చెందిన మహిళలకు 200 డ్రోన్‌లను పంపిణీ చేసున్నట్లు కోరమాండల్ ఇంటేర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అరుణ్ అళగప్పన్ తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని మాణిక్యమ్మగూడ, ఏపీ లోని గుంటూరుతో సహా దేశంలోని 11 ప్రాంతాలలో రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ అందించిన 200 డ్రోన్‌లతో సహా వేయి డ్రోన్‌లను వివిధ ఎస్‌హెచ్‌జిల సభ్యులకు వర్చ్యువల్‌గా అందజేశామన్నారు. కోరమాండల్ సరఫరా చేసిన డ్రోన్‌లను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని మహిళా ఎస్‌హెచ్‌జి సభ్యులు ఉపయోగిస్తారన్నారు. ఈ డ్రోన్‌లను ఆపరేట్ చేయడానికి కంపెనీ స్థానిక మహిళా పైలట్‌లకు శిక్షణ కూడా ఇచ్చిందన్నారు. అంతేకాకుండి కోరమాండల్ ఇంటర్నేషనల డెలివరీ చేసిన డ్రోన్‌లను కంపెనీ అనుబంధ సంస్థ, దేశంలోని ప్రముఖ డ్రోన్ తయారీదారు. దక్ష అన్‌మ్యాన్డ్ సిస్టమ్స్ తయారు చేసిందని, ఈ డ్రోన్‌లను రైతుల విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందించిన విస్తృత శ్రేణి అత్యాధునిక పరిష్కారాలను కలిగి ఉంటాయని తెలిపారు.

## యే దిల్ మాంగే మోర్ ప్రచారాన్ని యష్‌తో ప్రారంభించిన పెప్సీ

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన పాప్ సంస్కృతికి నివాళిగా సమకాలిన స్ఫూర్తిని ఆలింగనం చేసుకుంటూ దాని గొప్ప వారసత్వం నుంచి స్ఫూర్తిని పొందుతూ పెప్సీ సాహసోపేతమైన కొత్త ప్రపంచం బ్రాండింగ్‌ను ఆవిష్కరించిందని పెప్సికో ఇండియా సంస్థ పెప్సీ కోలా కేటగిరి లీడ్‌శైలజా జోషి అన్నారు. సమష్టిగా పెప్సి ఆర్ భారతదేశంలో సూపర్ స్టార్ యాష్‌ని కలిగి ఉన్న తన క్లాసిక్ యే దిల్ మాండే మోర్ ప్రచారాన్ని కూడా ప్రారంభించిందన్నారు. యే దిల్ మాంగే మోర్ అనేది జీవితంలో మరింత ఎక్కువ కోసం తహతహలలాడే వారికి ఒక నివాళిగ ఆభివర్ణించారు. ఇది ఒక శక్తివంతమైన పిలుపు యువత తమ అపరిమితమైన సామర్థ్యాన్ని వెలికితీయాలని ఎల్లప్పుడూ మరిన్నింటి కోసం ప్రయత్నంచాలని కోరుతుందన్నారు. యే దిల్ మాంగే మోర్ అనే స్ఫూర్తితో రాకింగ్ స్టార్ యస్ కనిపించగా, యువత తమ అభిరుజులను హృదయపూర్వకంగా స్వీకరించాలని పెప్సీ టివిసి కోరుతుందన్నారు. నూతన పెప్సి ఆర్ ప్రచారం టివిసి సమగ్ర ప్రచారంతో టీవీ డిజిటల్ అవుట్‌డోర్ సోషల్ మీడియా అంతటా విస్తరించబడుతుందని చెప్పారు.

## క్వీన్ ఈవెంట్ ఆధ్వర్యంలో బ్రైడ్స్ ఆఫ్ ఇండియా 2024 పోటీలు..



విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

విశాఖ నగరంలో క్వీన్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలుతో పాటుగా బ్రైడ్స్ ఆఫ్ ఇండియా 2024పోటీలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో నిర్వాహకురాలు ఉషారాణితో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలు రంగాల్లో విశేష కృషి చేసిన మహిళలకు అతిధులు చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా బ్రైడ్‌స ఆఫ్ ఇండియా 2024 అవార్డును జాహ్నవి కైవసం చేసుకున్నారు. అనంతరం ముఖ్య అతిధిగా హాజరైన శ్రీనిధి ఇన్ఫ్రా ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ విజయస్వాతి చేతుల మీదుగా బ్రైడ్‌స ఆఫ్ ఇండియా అవార్డును జాహ్నవి కి అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు ఎప్పుడు వంట గదికే పరిమితం కాకుండా పలు రంగాల్లో విశేష సేవలందివస్తున్న కృషిని వెలికితీసేలా ఈ అవార్డులు ప్రధానం చేసినట్లు తెలిపారు. వీరందరినీసత్కరించుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగానే పలువురు మహిళలు చేసిన డ్యాన్స్‌లు పాటల కార్యక్రమం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది ఈకార్యక్రమంలో రమ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ గ్లకోమా అవగాహన వారోత్సవాలు

విశాఖసిటీ, మార్చి 11 ప్రభాతవార్త




ప్రపంచ గ్లకోమా అవగాహన వారోత్సవాలు ఈ నెల 10 నుండి 16 వరకు నిర్వహిస్తున్నామని సంస్థ ప్రోగ్రాం మేనేజర్, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూరింటెండెంట్ డాక్టర వీ.మీనాక్షి తెలిపారు. సోమవారం గ్లకోమా వ్యాధి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.జోతిర్మయి మట్లాడుతూ 40 సంవత్సరములు పై బడిన ప్రతి ఒక్కరూ గ్లకోమా పరీక్షలు చేయించుకోవాలని షుగర్, బీపీ ఉన్న వారు తప్పక పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈమేరకు కర పత్రాలను కూడా ఆవిష్కరిచారు. రోగులకు వారితో వచ్చిన బంధువులకు కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు.ఇంకా ఈ వారం రోజులు కూడా వివిధ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గ్లకోమా వ్యాధి పైన అవగాహన కార్యక్రం నిర్వహిస్తామని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ మీనాక్షి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణ, గ్లకోమా కన్సల్టెంట్ డాక్టర్ సౌజన్య, డాక్టర్ వాణిశ్రీ, పిఎంఓలు ఉమా శ్రీనివాస్, సురేష్ హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్బలక్ష్మి, సుజాత తోపాటు ఇతర వైద్యులు పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు సిబ్బంది, వైద్యం కోసం వచ్చిన రోగులు పాల్గొన్నారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**స్టీల్ ప్లాంట్ టౌన్‌షిప్ బ్రాంచ్ - 09551**
సెక్టార్-5, ఉక్కునగరం, స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530031.
ఫోన్: 0891-2546811/812. ఇ-మెయిల్ : ubin0809551@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To:
(1). శ్రీ పర్వతనేని శ్రీనివాస్ (అభ్యర్థి - ప్రొపర్టీ ఓవర్ డ్రాఫ్ట్), డి.నెం. 9-1-229, సిబిఎమ్ కాంపౌండ్, రామాటాకీస్, విశాఖపట్నం-530003, (2). శ్రీమతి పర్వతనేని శారద (చిరునామా-01) (సహ-అభ్యర్థి -ప్రొపర్టీ ఓవర్ డ్రాఫ్ట్), డి.నెం. 9-1-229, సిబిఎమ్ కాంపౌండ్, రామాటాకీస్, విశాఖపట్నం-530003, (3). శ్రీమతి పర్వతనేని శారద (చిరునామా-02) (సహ అభ్యర్థి - ప్రొప్రర్టీ ఓవర్ డ్రాఫ్ట్), డి.నెం. 9-42-24, ఎస్‌బిఐ అడ్మిన్ ఆఫీసు రోడ్డు, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003, (4). M/s. శ్రీ శ్రీనివాస ఎగ్జిమ్ ఎంటర్‌ప్రైజెస్ (చిరునామా-01) (ప్రొప్రయిటర్: శ్రీ పర్వతనేని శ్రీనివాస్), ప్లాట్‌నెం. 1, కొత్త ఆటోనగర్, కానూరు గ్రామం, విశాఖపట్నం-520007, (5). శ్రీ పర్వతనేని శ్రీనివాస్ (ప్రొప్రయిటర్: M/s. శ్రీ శ్రీనివాస ఎగ్జిమ్ ఎంటర్‌ప్రైజెస్, డి.నెం. 9-1-229, సిబిఎమ్ కాంపౌండ్, రామాటాకీస్, విశాఖపట్నం-530003.
డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా స్టీల్‌ప్లాంట్ టౌన్ షిప్ బ్రాంచ్ నందలి **శ్రీ పర్వతనేని శ్రీనివాస్ మరియు శ్రీ పర్వతనేని శారద మరియు మెస్సర్స్ శ్రీ శ్రీనివాస ఎగ్జిమ్ ఎంటర్‌ప్రైజెస్** అనే పేరు గల మీ లోన్ ఖాతాను తేది **04.02.2024**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 05.02.2024 నాటికి క్రింద చూపిన విధముగా **రూ. 1,53,47,633.51 (అక్షరాల ఒక కోటి యాభై మూడు లక్షల నలభై ఏడు వేల ఆరు వందల ముప్పై మూడు రూపాయలు మరియు యాభై ఒక్క పైసలు)** మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| ప్రొపర్టీ ఓవర్ డ్రాఫ్ట్ (పర్వతనేని శ్రీనివాస్) | రూ.1,76,00,000.00 | రూ. 1,42,00,271.87 |
| టర్మ్ లోన్ (మెస్సర్స్ శ్రీ శ్రీనివాస ఎగ్జిమ్) | రూ.19,00,000.00 | రూ. 11,47,361.64 |
| మొత్తం | రూ.1,95,00,000.00 | రూ. 1,53,47,633.51 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ. 1,53,47,633.51 (అక్షరాల ఒక కోటి యాభై మూడు లక్షల నలభై ఏడు వేల ఆరు వందల ముప్పై మూడు రూపాయలు మరియు యాభై ఒక్క పైసలు)** మరియు తేది. 06.02.2024 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**

**పెదగంట్యాడ ఎస్‌ఆర్‌ఒ, డాక్యుమెంట్ నెం. 535/2009 ప్రకారం M/s. శ్రీ శ్రీనివాస ఎగ్జిమ్ ఎంటర్‌ప్రైజెస్ ప్రొప్రయిటర్: శ్రీ పర్వతనేని శ్రీనివాస్ పేరున గల ఆస్తి).** విశాఖపట్నం, గాజువాక మండలం, వడ్లపూడి గ్రామంలో సర్వే నెం. 60 భాగం మరియు పకీర్‌తాకియా గ్రామంలో సర్వే నెం. 34 భాగం, సమీప డి.నెం.31-47-94, ఇండస్ట్రియల్ పార్కు, బ్లాక్-ఇ నందు మొత్తం 4143.79 చ॥మీ॥ లేదా 4955.97 చ॥గ॥ విస్తీర్ణం గల ప్లాట్ నెం. 2-B. హద్దులు: స్థలానికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.3-A, దక్షిణం: ప్రైవేట్ భూమి, పడమర: ప్లాట్ నెం.2-A, ఉత్తరం: 18 మీ. వెడల్పు రోడ్డు.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.

2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.

3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్నీ ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

**తేది: 17.02.2024, స్థలం: విశాఖపట్నం** **సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

## రాష్ట్ర అభివృద్ధి కోసమే ఉమ్మడి పొత్తు



అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు ఏర్పాటు జరిగిందని తెలుగుదేశం నియోజక వర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. పట్టణంలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఉప్పల చంద్రశేఖర్ కళ్యాణ మండపంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలకు అండగా ఉండడం, అనకాపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలోని భావితరాల భవిష్యత్తు, అభివృద్ధి కోసమే టీడీపీ-జనసేన-బీజేపీల పొత్తు పెట్టుకోవటం జరిగిందని అన్నారు. టీడీపీ శ్రేణులందరూ ఉమ్మడి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ, పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్, టీడీపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమానికి 28 ఫిర్యాదులు

### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: జిల్లా అదనపు ఎస్పీ విజయభాస్కర్

అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త




ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసింది గా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా అదనపు ఎస్పీ బి.విజయ్ భాస్కర్ ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. సోమవారం పోలీసు స్పందన కార్యక్రమానికి 28 ఫిర్యాదు వచ్చాయి. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులు సమస్యలను అదనపు ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్టపరిధిలో తక్షణన్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## స్పందన అర్జీల పరిష్కారం వేగవంతం : జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి



అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమంలో సమర్పించే దరఖాస్తుల పరిష్కారం మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులకు సవివరమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. దరఖాస్తు లేదా ఫిర్యాదుపై తిరస్కరణ గూర్చిన కారణాలను వివరంగా తెలియజేయాలన్నారు. కలెక్టరుతో పాటు డి.ఆర్.ఓ. బి.దయానిధి, కె.ఆర్.సి.సి. ఉప కలెక్టరు ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, భూసర్వే సహాయ సంచాలకులు ఎస్.గోపాలరాజ డిఆర్‌డిఎ పి.డి.శచీదేవి దరఖాస్తులు స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 246 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

## ఎన్నికలలో మీడియా పాత్ర కీలకమైనది : డిపిఆర్ఓ డి.సాయిబాబా

అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త



ఏ ఎన్నికలలోనైనా ప్రింట్ ఎలక్ట్రానిక్ సోషల్ మీడియాల ప్రభావం కీలకంగా మారిందని డిపిఆర్ఓ డి.సాయిబాబా తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాలానుగుణంగా మీడియాలో పలు మార్పులు సంభవిస్తూ ఉన్నాయని చెప్పారు. వార్తలు వ్యాసాలు విశ్లేషణలు తమ స్వరూప స్వభావాలను ఆధునీకరించుకోవడం జరుగుతుందన్నారు. వివిధ పార్టీల ప్రతినిధులు రాజకీయ నాయకులు ఉపన్యాసాలు కొత్త రూపం సంతరించుకుంటున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎంసిఎంసి టీమ్ మరింత ప్రతిభావంతంగా ఆలోచిస్తూ పెయిడ్ న్యూస్ లను గుర్తించవలసి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను క్షుణ్ణంగా అవగతం చేసుకొని వార్తా పత్రికలు, వార్తా చానళ్లు, సోషల్ మీడియా మొదలైన మాధ్యమాలలో వివిధ పార్టీలకు సంబంధించి అనుకూలంగా వ్యతిరేకంగా ప్రజల దృష్టిని మళ్లించేలా ఉండే వార్తలను పెయిడ్ న్యూస్‌గా గుర్తించవలసి ఉంటుందన్నారు. జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ అధికారి జి.గోవిందరావు మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రకటనలకు ముందస్తు అనుమతి, ఆడిట్ విధివిధానాలను గురించి వివరించారు. అనంతరం ఎంసీఎంసీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణా కార్యక్రమాల కో-ఆర్డినేటర్ డిఎం సివిల్ సప్లైస్ జయంతి, ఎంసిఎంసి సభ్యులు దామోదరం సంజీవయ్య న్యాయ కళాశాల రాజనీతి శాస్త్ర ఉపన్యాసకులు డా.టి.వై.నిర్మలాదేవి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కంప్యూటర్ లెక్చరర్ జి.గిరీష్ రెడ్డి డిఐపిఆర్ఓ కే.ఇంద్రావతి, డిఎల్‌డిఓ నాగమణి ఎల్‌డిఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి, ఫిబ్రవరి పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



### సమ్మె కాలం అగ్రిమెంట్ వెంటనే అమలు చేయాలి

ముంచంగిపుట్టు, మార్చి 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల విద్యా శాఖ కార్యాలయం ముందు ప్లకార్డ్స్ పట్టుకొని సమగ్ర శిక్షా ఉద్యోగులు భోజన విరామ సమయంలో జనవరి, ఫిబ్రవరి పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది. సమగ్ర శిక్షా జెఏసి జిల్లా అధ్యక్షులు మండి అనిల్ కుమార్ మాట్లాడుతూ సమ్మె విరమణ చేసి రెండు నెలలు అవుతున్న ప్రభుత్వం సమ్మెకాలంలో గౌరవ విద్యా శాఖ మంత్రి చర్చలో ఇచ్చిన హామీలు వెంటనే జీఓ రూపంలో ఇచ్చి మా సమగ్ర శిక్షా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి. అలాగే గత రెండు నెలలు జనవరి, ఫిబ్రవరి పెండింగ్ వేతనాలు బడ్జెట్ విడుదల చేయాలని ఇచ్చే అర కొర జీతం సకాలంలో చెల్లించక పోవడపోవడం వలన అప్పులు పాలు అవుతున్నము కావున ప్రభుత్వం వెంటనే స్పందించి మా పెండింగ్ జీతాలు, సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు సురేష్, ఈశ్వర్, సూర్యనారాయణ గౌరి,డేటా ఎంట్రీ ప్రసాద్, ఆఫీస్ సబార్డినేట్ కామేష్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని ర్యాలీ

### పనుల్లో గిరిజన కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్


అరకులోయ, మార్చి 11, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లాలో పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం అరకులోయ మండల కేంద్రంలో అల్లూరి జిల్లా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యం లో (సిఐటియు) తాపీ మేస్త్రీలు, కార్మికులు ర్యాలీ నిర్వహించారు. మైదాన ప్రాంతాల నుంచి వచ్చి స్థానికంగా ఉంటూ ప్రభుత్వ టెండర్ పనులు, ఇతర భవనాలు నిర్మిస్తూ స్థానికంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకు పొట్ట కొడుతున్నారని ఈ సందర్భంగా కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సంక్షేమ బోర్డు ద్వారా అందించే పథకాలు నిలిపివేసిందని, బోర్డులో ఉన్న నిధులన్నీ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని అన్నారు. కరోనా సమయంలో పనులు లేక ఉపాధి కోల్పోయిన కార్మికులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. తక్షణం బయట నుంచి వచ్చే కాంట్రాక్టర్లు స్థానికంగా ఉన్న కూలీలతో, తాపీ మేస్త్రీలతో పనులు చేయించుకోవాలని డిమాండ్ చేశారు. రాడ్ బెండింగ్, కార్పెంట్, పెయింటింగ్ తదితర కార్మికులకు ఆర్థిక ఇబ్బందులతో పనులు లేక ఎదుర్కొంటున్నారని తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక గిరిజన భవన నిర్మాణ కార్మికులకు ప్రాధాన్యత ఇచ్చేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రామచందర్, శంకర్ల సత్తిబాబు, ప్రేమానందర్, సింహాచలం, ధర్మలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులు సహకరించాలి: ఎండిఓ శ్రీనివాసరావు

నక్కపల్లి, మార్చి 11, ప్రభాతవార్త



కొద్ది రోజుల్లో 2024 ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ రానున్నదని దాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే గ్రామాల్లో ఎన్నికల ప్రశాంతంగా జరిగే విధంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సహకరించే విధంగా ప్రయత్నం చాలని మండల పరిషత్ ప్రజాప్రతినిధులకు ఎండిఓ వి.శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజులు కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో ఎన్నికల సమయంలో కమిషన్ ఆదేశాలకు ఏ విధంగా వ్యవహరించాలి నిబంధనలకు లోబడి ఎటువంటి చర్యలు తీసుకోవాలో అనేది తెలిపారు. ఎన్నికలు సక్రమంగా జరిగేటట్టు అధికారులకు సహకరించాలని సమావేశంలో హాజరైన ఎంపీటీసీలకు కోరారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావుతోపాటు ఎంపీటీసీ సభ్యులు లోడగల చంద్రరావు, కుంచె మధు, ఆకేటి గోవిందరావు, కొండ్రకాసులు, గొర్ల గోవిందు, దుర్గ, వీసం దేవి, బచ్చల రాజుతోపాటు పలువురు అధికారులు నాగభూషణం, నాగేంద్రలు పాల్గొన్నారు.

## ఏపీ టూరిజం ఆప్కాస్ ఉద్యోగులకి వేతనాలు పెంచండి: సిఐటియు డిమాండ్




అరకులోయ, మార్చి 11, ప్రభాతవార్త

ఏపీ టూరిజం కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఆప్కాస్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో ఉద్యోగులతో నిజంగా సమావేశం జరిగింది. అనంతరం సమావేశంలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కిలో వనాది మాట్లాడుతూ కార్పొరేషన్ ఆప్కాస్ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు. ఇటీవల చేసిన ఉద్యమంలో యాజమాన్యం కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలు పెంచి, ఆప్కాస్ ఉద్యోగులకు వేతనాలు పెంచలేదని తెలిపారు. కార్పొరేషన్‌లో కాంటాక్ట్, మేన్ పవర్, డైలీ వేజ్ కార్మికులు సమానంగా పనిచేస్తుంటే యాజమాన్యం ఐక్యతను దెబ్బ కొట్టేందుకు ఒకరికి పెంచి మరొకరికి పెంచకుండా అన్యాయం చేసిందని అన్నారు. అప్కాస్ ఉద్యోగులకు తక్షణమే వేతనాలు పెంచకపోతే భవిష్యత్తులో టూరిజను పనిచేస్తున్న ఆప్కాసు ఉద్యోగులంతా ఉద్యమిస్తామని కార్పొరేషన్‌కు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియు ఆప్కాస్ ఉద్యోగుల ఉద్యమానికి తోడ్పాటు అందిస్తుందని, ఐక్యంగా ఉండాలని తెలిపారు. పోరాటాల ద్వారా సమస్యల పరిష్కరించుకోవాలని తెలిపారు. అనంతగిరి జడ్పిటిసి డి. గంగరాజు మద్దతు తెలియజేసి మాట్లాడారు. సమావేశానికి సురేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మ, అప్పాలస్వామి, బుద్ధరాజు, బొర్రా, తైడా, అనంతగిరి, మయూరి, పున్నమి, లంబసింగి యూనిట్లు నుండి ఉద్యోగుల హాజరయ్యారు.

## గిరిజన విద్యార్థులకు పాఠశాలలలో మౌళిక సదుపాయాలు

### ఐటిడిఎ చొరవతో పాడేరు మండలం పరిషత్ డెస్క్ టాప్ ప్రాజెక్ట్



పాడేరు, మార్చి11,ప్రభాతవార్త

నాడు- నేడు పనులతో పలు పాఠశాలల్లో మంచి మార్పు ను చూశామని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ అన్నారు. సోమవారం పాడేరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో పిఒ డెస్క్ టాప్ ప్రాజెక్ట్‌కు ముందుకు వచ్చిన సర్పంచ్‌లను అభినందించారు. మండలంలో సుమారు 90 పాఠశాలల్లో 2200 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, నాడు-నేడు కింద ఎంపికైన పాఠశాలలు మినహా మిగిలిన పాఠశాలల్లో విద్యార్థులు డెస్క్ బెంచ్‌లు లేక నేలపై కూర్చొని విద్యను అభ్యసించడం బాధాకరమని ఆవేదన వ్యక్త పరిచిన పిఒ గతంలో పాడేరు మండల సర్పంచ్‌లతో సమావేశమయ్యారు. ఆ అవేదనలో నుంచి ఒక కొత్త ఆలోచన రూపు దిద్దుకొంది. అదే నేలపై కూర్చుని విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అవసరమైన 600 డెస్క్ బెంచీలు ఏర్పాటు. మరి నిధుల విషయానికి వస్తే మండలంలోని సర్పంచ్‌లతో సమావేశమైన ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వారిముందు ఇదే విషయాన్ని ప్రస్తావించగా వారంతా ఉత్సాహంతో 15వ ఆర్థిక సంఘం నిదులనుండి డెస్క్ బెంచీల మంజూరుకు నిధులు అందజేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి సోమవారం మొదటి దశగా 60 బెంచీలను అందజేశారు. దీంతో విద్యార్థులకు నేలపై కూర్చుని విద్యను అభ్యసించే సమస్య తొలగిపోయింది. ఈ సందర్భంగా పిఒ మండలంలోని డెస్క్ టాప్ ప్రాజెక్ట్‌కు ముందుకు వచ్చిన సర్పంచులను అభినందిస్తూ మిగిలిన మండలాలలోని సర్పంచులు కూడా డెస్క్‌టాప్ ప్రాజెక్ట్ అమలుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంపిపి ఎస్. రత్నకుమారి, ఎంపిడిఓ నవీన్ కుమార్, పలువురు సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పివిటిజి రైతులకు పవర్ టిల్లర్లు, పవర్ వీడర్లు పంపిణీ

### రూ.29.99 లక్షల విలువైన 14 పవర్ టిల్లర్లు -రూ.1.57 కోట్ల విలువైన 140 పవర్ వీడర్లు పంపిణీ : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు,మార్చి11,ప్రభాతవార్త



పివిటిజి గిరిజన రైతులు వ్యవసాయ యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ పేర్కొన్నారు. ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో రూ.29.99 లక్షల విలువైన 14 పవర్ టిల్లర్లు, రూ.1.57కోట్ల విలవైన 140 పవర్ వీడర్లను గిరిజన రైతులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడతల వారీగా సివిటిజి రైతులకు పవర్ టిల్లర్లు, పవర్ వీడర్లు పంపిణీ చేస్తామన్నారు. రూ.2 లక్షల 14 వేల విలువైన పవర్ టిల్లరుకు ఉద్యాన వన మిషన్ నుండి రూ.75వేలు, ఐటిడిఏ నుండి రూ.75వేలు రాయితీ మంజూరు చేయడం జరుగుతుందని, లబ్ధిదారుని వాటా కింద రూ.54 వేల రెండు వందలు చెల్లించాలని చెప్పారు. రూ.1 లక్ష 12 వేల పవర్ వీడర్లకు ఉద్యాన వన మిషన్ నుండి రూ.50 వేలు, ఐటిడిఏ నుండి 44 వేల 900లు రాయితీ అందిస్తారని లబ్ధిదారుని వాటా కింద రూ.17,300లు చెల్లించాలని చెప్పారు. వ్యవసాయ ఉపకరణాలతో రైతులకు సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. పవర్ టిల్లర్లను, పవర్ వీడర్లను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్.ప్రభాకరరావు, ఎం.వేంకటేశ్వరరావు, ప్రాజెక్టు ఉద్యాన వన అధికారి ఎన్. అశోక్, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్ రావు, ఉద్యానవన అధికారులు, గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నాటుకోళ్ళ పెంపకం దారులకు రైస్ మిల్స్ పంపిణీ



పాడేరు,మార్చి11,ప్రభాతవార్త

వాస్సన్ ఆధ్వర్యంలో నాటుకోళ్ళ పెంపకం దార్లు 10 మందికి రైస్ మిల్స్‌ను పాడేరు పశు సంవర్ధక శాఖ సంచాలకులు సిహెచ్. నర్సింహులు, అసిస్టెంట్ డైరెక్టర్ రాజా రవి కుమార్, వాస్సన్ ప్రతినిధులు సన్ని, నర్సింగరావు, దామోదర్, చరణ్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. నాటు కోళ్ళ పెంపకదార్లు తవుడు, నూకలు బయట నుండి కొనడానికి ఇబ్బంది పడుతున్న అలాగే దానా కొరతకు రైతులు ఎక్కువ డబ్బులు వ్యయం చేయవలసి వస్తుందని ఈ రైస్ మిల్స్ ఎవ్వడం వలన స్వగ్రామంలో రైతులందరికీ ధాన్యం ఆడించి ఇవ్వడం వలన తమకు తవుడు, నూకలు మిగులుతాయనీ రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పాడేరు పశు సంవర్ధక శాఖ సంచలకులు సిహెచ్.నర్సింహులు, అసిస్టెంట్ డైరెక్టర్ రాజా రవికుమార్, వాస్సన్ ప్రతినిధులు సన్ని, నర్సింగరావు, దామోధర్, చరణ్, రిస్సి డిపిఎం భాస్కరరావు హాజరయ్యారు. గిరిజన రైతులు హాజరయ్యారు.

## ఎన్నికల ప్రక్రియకు ఏర్పాటు వేగవంతం

### అరకు రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు,మార్చి11,ప్రభాతవార్త



ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహిం చడానికి ఏర్పాట్లు వేగవంతం చేయాలని అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ ఆదేశిం చారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అరకు అసెంబ్లీ నియోజక వర్గానికి కేటా యించిన స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ హాలులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా ఈవిఎంలు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, రిసెప్షన్ కౌంటర్లు, ఫుడ్ కౌంటర్లు ఎక్కడెక్కడ ఏవిధంగా ఏర్పాటు చేయాలో సూచించారు. డిస్ట్రిబ్యూషన్లకు మండలాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. డిగ్రీ కళాశాల మైదానంలో పూర్తిగా విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పక్కాగా బారికేడింగ్ నిర్మించాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది, ఈవిఎంలు తరలించడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. రిసెప్షన్ సెంటర్ ఏవిధంగా ఏర్పాటు చేయాలో సూచించారు. కౌంటింగ్ సిబ్బంది, పొలిటికల్ పార్టీల ఏజెంట్లుకు ప్రత్యేకంగా ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ డివిఆర్ఎం రాజు, అరకు తహశీల్దార్ పి.సోమేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ డి.ఇ.అనుదీప్ పాల్గొన్నారు.

## దీక్ష శిబిరంలో నినాదాలు చేస్తున్న ఆదివాసి గిరిజనులు

హుకుంపేట, మార్చి 11, ప్రభాతవార్త



గిరిజనేతరుల అక్రమ కట్టడాలు కూల్చేయాలని నిరసిస్తూ మండల కేంద్రంలో చేపడుతున్న రిలే దీక్ష సోమవారని 14వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా దండ కారణ్య విమోచన సమీతి రాష్ట్ర అధ్యక్షుడు పెనుమల రంజిత్ కుమార్ పాల్గొని మద్దతు ప్రకటించి అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనేతరాలు బుడ్డిగా కొండమ్మ అక్రమ నిర్మాణాలు ప్రభుత్వం వెంటనే కూల్చాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని ఆయన కోరారు. మండల కేంద్రంలో అక్రమ దారులపై ఎల్‌టిఆర్ కేసు నమో దు చేయాలన్నారు. ప్రభుత్వ స్థలాలు రెవెన్యూ అధికారులు కాపాడలన్నారు. బుడ్డిగా కొండమ్మ వెలుగు కార్యాలయాన్ని కబ్జా చేస్తూ రెండంతస్తులు హెూటల్ నిర్మాణం చేపడితే రెవెన్యూ అధికారులు ఎందుకు కనిపించ లేదని ఆయన ప్రశ్నించారు. గిరిజనేతరులకు నిర్మాణాలకు ఆర్‌ఐ వితర్‌లు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు గిరిజనుల పక్షాన పని చేయాలని లేకపోతే గిరిజన ద్రోహులుగా మిగిలిపోతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజనులు కే నూకరాజు, రాజు, రామారావు, దిల్షాన్ బాలన్న, రమణ,ఆనంద్, పాల్గొన్నారు.

## 15న వంద రోజులు పూర్తి చేసుకున్న ఉపాధి కూలీలు హాజరుకావాలి..

హుకుంపేట, మార్చి 11, ప్రభాతవార్త

వంద రోజులు పూర్తి చేసుకున్న ఉపాధి కూలీలు ఈ నెల 15న స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి హాజరుకావాలని ఎంపీ డిఓ వెంకట్రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు వంద రోజులు పూర్తి చేసుకున్న యువతి యువకులు పదవ తరగతి ఉత్తీర్ణత చెంది ఉన్నవారు. వివిధ కోర్సులలో మూడు నెలలు ట్రైనింగ్ ఇచ్చే నిమిత్తము తమ ఉపాధికార్డు, రేషన్ కార్డు, ఆధార్ కార్డుతో హాజరుకావాలని లన్నారు.మండలంలో వందరోజుల పూర్తి చేసుకుని 18సం.ల నుండి 35సం.ల వయసుగల వారు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

## ఎన్నికల బాండ్ల వివరాలను బయటపెట్టాలి : సిపిఎం నిరసన

నక్కపలి, మార్చి 11, ప్రభాతవార్త




సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల బాండ్ల వివరాలు బయట పెట్టాలని కోరుతూ సోమవారం సిపిఎం పార్టీ అఖిల భారత కమిటీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా జరిగిన నిరసనలో భాగంగా నక్కపల్లిలో స్టేట్ బ్యాంక్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ లు మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధమైన, అప్రజాస్వామిక మైన ఎన్నికల బాండ్లను రద్దు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ అఖిలభారత కమిటీ సుప్రీంకోర్టు కోర్టులో వేసిన కేసుపై గత నెలలో భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు కోర్టు ఎన్నికల బాండ్లను రద్దు చేయాలని తీర్పు ఇచ్చింది.ఆ ఎన్నికల బాండ్ల వివరాలును మార్చి మూడవ తేదీ నాటికి కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్ర కార్యాలయానికి ఆదేశించారు. ఎన్నికల కమీషనర్ మార్చి పదమూడవ తేదీ నాటికి ఆ ఎన్నికల బాండ్లు ఏయే పార్టీలకు, ఏయ్ కంపెనీ ఎంత వరకు ఎన్నికల బాండ్ల రూపంలో విరాళాలు ఇచ్చారో బహిర్గతం చేయాలని ఆదేశించారు. అయితే ఎన్నికల బాండ్ల రూపంలో కార్పొరేట్ కంపెనీలు వద్ద అత్యంత మొత్తంలో విరాళాలు పొందిన బిజెపి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై వత్తిడి చేసి ఆ వివరాలు జూన్ నెలాఖరు వరకు బయట పెట్టకుండా అడ్డుకునేందుకు చూస్తున్నారని తెలిపారు. 2017-2018 ఆర్థిక సంవత్సరం నుండి 2022-2023 ఆర్థిక సంవత్సరం వరకు 30 దఫాలు గా 16,518 కోట్లు రూపాయలు విలువ చేసే బాండ్లు ను కార్పొరేట్ కంపెనీలు వివిధ రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వగా అందులో 6,565 కోట్లు రూపాయలు బిజేపీకే దక్కాయి. ఈ విధంగా కార్పొరేట్ ల వద్ద నుండి అక్రమంగా విరాళాలు పొంది దేశ సంపదను క్విడ్ ప్రో కో పద్దతులో కార్పొరేట్ కంపెనీలకు అమ్మడం, ప్రైవేటీకరణ చేయడం చేసి, ఆ విరాళాలు రూపంలో వచ్చిన డబ్బులతో ఎన్నికల్లో విపరీతంగా ఖర్చు చేసి, ప్రత్యర్థి పార్టీలు వారుని పార్టీలు ఫిరాయింపులు చేయించడం, నాయకులను కొనుగోలు చేయడం చేసి రాజ్యాంగాన్ని, ఎన్నికల నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించి దేశ వ్యాప్తంగా బిజెపి విస్తరణకు ప్రయత్నం చేస్తుందని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటిస్తే బిజెపి బండారం బట్టబయలు అవుతుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా 48 కోట్లు ఖాతాదార్లు ఉండి, అత్యంత డిజిటలైజేషన్‌తో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ విధంగా ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించడానికి జూన్ వరకు సమయం అడగటం సమంజసం కాదని, బిజెపి వత్తిడికి లొంగకుండా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉండాలని, సుప్రీంకోర్టు ఆదేశాలు వెంటనే పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.భూలోక, బి.నూకరాజు, సిహెచ్.సోమేష్, ఎం.లోవరాజు, ఎం.బాబ్జీ పాల్గొన్నారు.

## నక్కపల్లి మండల పరిషత్ బడ్జెట్ ఏకగ్రీవంగా ఆమోదం...

నక్కపల్లి, మార్చి 11, ప్రభాతవార్త



మండల పరిషత్ 2024- 2025 ఆర్థిక సంవత్సరానికి నక్కపల్లి మండల పరిషత్ వార్షిక బడ్జెట్ ఎండిఓ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన సభలో ప్రవేశపెట్ట గా ఏకగ్రీవంగా ఎంపీటీసీ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా బడ్జెట్ వివరాలను మండల పరిషత్ అధ్యక్షురాలు ఏనుగుపల్లి రత్నం చాంబర్లో సోమవారం కార్య నిర్వహణ అధికారి దెందుకూరు సీతారామరాజు ముందుగా సభలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 60 కోట్ల 84 లక్షల 48 వేల రూపాయలు వివిధ రూపాల్లో రాబడులు రాగా మండల పరిషత్ అభివృద్ధి విషయమై వివిధ విభాగాలకు 60 కోట్ల 82 లక్షల 77,700 ఖర్చు రూపంలో చూపిస్తూ 1,70,300 రూపాయలు ముగింపు నిల్వలతో 2024 25 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్ను సిద్ధం చేశారు. ఆ సంవత్సరంలో 66 కోట్ల 92 లక్షల 92 వేల 800 రూపాయల రాబడులు వస్తాయని అందులో సాంఘిక భద్రత, సంక్షేమానికి గ్రామీణ ఉపాధి, వేతనాలకు ప్రజా పనులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, ఎస్సీ, ఎస్టీ కే టెంపుల్ తోపాటు సీనరైజ్ బకాయిలు వీటన్నిటిని క్రోడీకరిస్తూ 66 కోట్ల 90 లక్షల 30 వేల 370 ఖర్చుగా గుర్తించి 2024-25 ఆర్థిక సంవత్సరం మూసేసరికి 2 లక్షల 62 వేల 430 రూపాయలు ముగింపు నిల్వలతో చూపించిన బడ్జెట్ను ఆమోదం తెలిపారు. వేసవిలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో ఎంపిటిసి సభ్యులు ఆకేటి గోవిం దరావు, లోడగల చంద్రరావు, బచ్చల రాజు కుంచె మధు, గొర్ల దుర్గ, కొండ్ర కాసులు తదితరులు అధికా రులను కోరారు. తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి పెట్టి అన్నీ సచివాలయాలకు సమాచారం అందజేసి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా నాలుగు నెలల 18 రోజులకు సంబంధించి ఎంపిటిసిలు గౌరవ వేతనం టెక్నికల్ కారణంగా నిలిచిపోయాయని అధికారుల నుంచి ఉన్నత ఆదేశాలు వచ్చిన అనంతరం చెల్లింపులు అకౌంట్ ద్వారా చేస్తామని దెందుకూరు సీతా రామరాజు సభ్యులకు తెలిపారు. వీసం నానాజీ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా మండల పరిషత్ అభివృద్ధికి సహకరించిన తోటి సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మండల పరిషత్ నుంచి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దామని కోరారు. ఇప్పటికే మండల పరిషత్తు సాధారణ నిధుల నుంచి ఆయా సెగ్మెంట్ల వారిగా నిధులు కేటాయించడం జరిగిందని ఇప్పటికే పనులు పూర్త య్యాయని రానున్న కాలంలో మిగతా పనులు పూర్తి చేయాలని కోరారు. ఎక్కడైనా అవసరమైతే బడ్జెట్ ఆధారంగా అక్కడ ఉన్న పరిస్థితులు నేపథ్యంలో నిధులు కేటాయిద్దామని అన్నారు. ఎంపీటీసీ సభ్యులు వీసం దేవితో సీనియర్ అసిస్టెంట్ జ్యోతి పాటు సభ్యులు ఉన్నారు.

## సీతం విద్యార్థులకు ఆప్త స్కాలర్‌షిప్



మాధవధార, మార్చి 11, ప్రభాతవార్త

అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసి యేషన్ (ఆప్త) ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైనహూ విద్యార్థులకు స్కాలర్ షిప్పులను ఆదివారం విశాఖ పట్నంలో ఉన్న ఇంటెగ్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ మేనేజ్మెంట్ కాలేజ్‌లో కార్యక్రమం నిర్వహించారు. అమెరికాలో స్థిరపడ్డ తెలుగు వారిని ఒక తాటి మీదకు తీసుకువస్తూ 2008లో ఆప్తను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఐదు వేల మంది ఆప్త సభ్యులంతా కలిసి తెలుగు రాష్ట్రాల్లో పేద విద్యార్థులకు చేయూతనందించాలని నిర్ణయించినట్టు వివరించారు. ఈ సందర్భంగా సీతం కాలేజీ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యలో ఉత్తమ ప్రతిభ కనబర్చినహూ గాను ఆప్త సంస్థ వారు వీర్ని ఎంపిక చేయడం జరగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.డివీ రామమూర్తి స్కాలర్ షిప్ అందుకున్న విద్యార్థులను అభినందించారు. అలాగే సత్య కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణ్ విద్యార్థులను ప్రశంసిసూ, ఆప్త వారిచే ప్రతి యేటా సీతం విద్యార్థులు ఎంపిక అవ్వడం వారికి చేదోడుగా ఈ స్కాలర్షిప్ ఉపయోగపడతాయని వారి తల్లి తండ్రులకు ఆర్థికంగా సహకరిస్తున్న ఈ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అడ్డతీగల మండల కేంద్రంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ

అడ్డతీగల, మార్చి11, ప్రభాతవార్త



స్థానిక అడ్డతీగల మండల కేంద్రంలో గల బస్టాండ్ సమీపంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని అడ్డతీగల మండల నాయకులు తాటికొండ రాజేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి, జిల్లా కార్యదర్శి నర్సి ఎర్రయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, జనసేన పార్టీ అరకు పార్లమెంటు ఇన్‌చార్జ్ వంపూరి గంగులయ్యల ఆదేశాల మేరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ముందుగా అడ్డతీగల గ్రామ పురవీధుల్లో జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో జనసేన టిడిపి బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి విజయానికి అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు కాకి స్వామి జిల్లా కార్యదర్శి నర్సి ఎర్రయ్య దేవీపట్నం మండలం అధ్యక్షులు చారపు వెంకటరాయుడు, రంపచోడవరం నియోజవర్గ నాయకులు కోడె రవిబాబు సీనియర్ నాయకులు గొర్లె సాగర్, సురేష్, గవర్రాజు, వీరేంద్ర, టిడిపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ మేడిశెట్టి శ్రీను, టిడిపి మండల యూనిట్ ఇంచార్జ్ కామన బుజ్జి, బీసీ సెల్ ప్రెసిడెంట్ కె.నాని బాబు, మహిళ నాయకులు బిత్తరి భూదేవి, బటాని వరలక్ష్మి బిజెపి నాయకులు బాతు శ్రవణ్ కుమార్, అధిక సంఖ్యలో జనసేన టిడిపి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 63 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు డీసీపీ-1 వి.ఎన్. మణికంఠ చందోలు, డీసీపీ-2 ఎం.సత్తిబాబులు సోమవారం పోలీస్ సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. నగర సబ్-డివిజన్ ఏ.సి.పిలు, పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 63 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ సమస్యలను అధికారులకు విన్నవించుకున్నారు. ఈ మేరకు ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా అధికారులు ఆదేశాలు ఇచ్చారు. స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# అల్లూరి జిల్లా పదోతరగతి పరీక్షలకు 12.051 మంది విద్యార్థులుసిద్ధం
## జిల్లా విద్యాధికారి బ్రహ్మజీరావు



రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త

ఈనెల 18 తేదీ నుండి 30 తేదీ వరకూ జరిగే పదోతరగతి పరీక్షలకు వ్రాయడానికి అల్లూరి సీతారామరాజు జిల్లాలో 12, 051 మంది విద్యార్థినీ, విద్యార్థులు సిద్దంగా ఉన్నారని జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావు అన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయానికి ఆకస్మికంగా ఆయన వచ్చారు. యంఇఓ .1 గా ఎల్.రాంబాబు డిఇఓ సమక్షంలో విధుల్లోకి చేరడం జరిగింది. మండలంలో విద్యాప్రగతిపై సిఆర్పీలతో సమావేశాన్ని నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలు వ్రాయడానికి జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 10,986 మంది, ప్రవేటు విద్యార్థులు 1,065 మంది సిద్ధంగా ఉన్నారన్నారు. జిల్లాలో 65 పరీక్షా కేంద్రాల్లో జరిగే ఈపరీక్షలకు 65 మంది డిపార్టుమెంటల్ ఆఫీసరు, 65 మంది చీఫ్ సూపరిండెంట్లు, 580 మంది ఇన్విజిలేటర్లుగా విధులను నిర్వహిస్తారని వెల్లడించారు. పాడేరులో మూడు, రంపచోడవరంలో గల మూడు పరీక్షాకేంద్రాల్లో సిసి కెమోరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 65 పోలీస్‌స్టేషన్లలో ప్రశ్నపత్రాలను భద్రపర్చడం జరుగుతుందని అన్నారు. రెగ్యులర్‌గా పరీక్షలను వ్రాసే వారిలో 5,066 మంది విద్యార్థులు, 5,920 మంది విద్యార్థినులు ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో యంఇఓ కె.రాంబాబు, యుటిఎఫ్ నేతలు పొట్టబోయిన రమణ, మఠం ఉదయ్, అప్పారావు, సిఆర్పీలు డి.శ్రీనివాస్, విష్ణువర్ధన్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, సతీష్, సిబ్బంది సుజాత, ఉష పాల్గొన్నారు.

# తాటిచెట్టు నుండి జారిపడి గిరిజనుడుకి తీవ్రగాయాలు : కాకినాడ తరలింపు



రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ అదే గ్రామానికి చెందిన కతనపల్లి రాధాకృష్ణ అనే గిరిజనుడుసోమవారం ఉదయం తాటాకు నరకడానికి తాటిచెట్టు ఎక్కాడు. అనుకోకుండా జారిపోవడంతో తీవ్రగాయాలు అయ్యాయి, ప్రవేటు వాహనంలో జెడ్డంగిపిహెచ్‌సికి తీసుకుని వచ్చారు. కుడికాలు, కన్ను భాగాల్లో తీవ్రగాయాలు కావడంతో డా.యామిని ప్రియ, స్టాప్‌నర్స్ నరం నాగలక్ష్మి ప్రాధమిక చికిత్సను చేసారు. చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు 108 వాహనానికి ఫోన్ చేసి ఏర్పాటు చేసారు. యంపిటిసి మీనవల్లి సుబ్బారావు, వైసిపి నాయకులు తోలాటి దుర్గాప్రసాద్, నెల్లిపూడి ప్రసాద్, నక్కా గోవింద్ జెడ్డంగి పిహెచ్‌సికి తీసుకుని వచ్చేందుకు సహకారాన్ని అందించారు. కతనపల్లి రాధాకృష్ణకు భార్య రమణమ్మ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. జీవనోపాధిలో భాగంగా తాటిచెట్టు ఎక్కడంలో ఈప్రమాదం సంబవించిందని సర్పంచ్ నాగేశ్వరరావు తెలిపారు.

# ఆరుగురు కాంట్రాక్ట్ హెల్త్‌అసిస్టెంట్లు రెగ్యులర్‌గా ఉత్వర్డులు

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల కాంట్రాక్ట్ హెల్త్‌అసిస్టెంట్లు రెగ్యులర్‌గా ఉత్వర్ధులను అందుకున్నారు. ఈనెల ఏడో తేదీనరాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ హెల్త్‌అసిస్టెంట్లును రెగ్యులర్ చేస్తూ జీవో నెంబరు 13ని ప్రభుత్వం విడుదల చేసింది. దీనిలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కె.నరసింహనాయక్ చేతులు మీదుగా ఆర్డరు కాఫీలను హెల్త్‌అసిస్టెంట్లు సాగిన లక్ష్మయ్య, పూసం రాజబాబు, చింతల అప్పలస్వామి, కంచెం శ్యామూల్, ముర్ర రాజబాబు, సింగిరెడ్డి పద్ధరాజు అందుకోవడం జరిగింది, రంపచోడవరం డివిజన్‌లో గల అన్ని పిహెచ్‌సిల్లో పనిచేస్తున్న 26 మంది హెల్త్‌అసిస్టెంట్లు రెగ్యులర్ అయ్యారు.

# ఇంటర్ పరీక్షలకు నలుగురు గైర్హాజరు : చీఫ్ సూపరిండెంట్ సలోమి

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్షాకేంద్రంలో సోమవారం జరిగిన ఇంటర్ రెండో సంవత్సర మేడ్స్, జుయాలజీ, హిస్టరీ, ఒకేషనల్ ఆర్‌డిబియం.యస్ పరీక్షలకు నలుగురు విద్యార్థులు హాజరుకాలేదని చీఫ్ సూపరిండెంట్ సలోమి తెలిపారు.239 మందికి 235 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారని సలోమి వెల్లడించాం

# రాజవొమ్మంగి యంఇఓ..1గా విధుల్లోకి చేరిన రాంబాబు

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల విద్యాధికారి..1గా కొయ్యూరు యంఇఓ ఎల్.రాంబాబు సోమవారం విధుల్లోకి చేరారు.ఇప్పటివరకూ పనిచేసిన యంఇఓ.1 కె.తాతబ్బాయిదొర వై.రామవరం మండలంకు బదిలీ అయ్యారు. యంఇఓ.1 లేకపోవడంతో ఈనెలలో జీతాలు కూడా అవ్వలేదు. జీతాలు సమస్య, యంఇఓ.1ని నియమించాలని జిల్లా విద్యాధికారిని యుటిఎఫ్ నేతలు విజ్ఞాపనపత్రం ఇవ్వడం జరిగింది.జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావు సమక్షంలో రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో రాంబాబు బాధ్యతలను చేపట్టారు. యంఇఓ.1ని నియమించి జీతాలు అవ్వడానికి కృషి చేసిన జిల్లా విద్యాధికారికి మండల యుటిఎఫ్ తరుపున ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ, రాష్ట్ర కౌన్సిలర్ మఠం ఉదయ్‌లు అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావు మండలంలో సిఆర్పీలు అందరితో మండల ప్రగతిపై సమీక్షించారు. మండలంలో కాంప్లెక్స్ వారీగా విద్యాప్రగతిలో ముందున్న పాఠశాలలు, వెనుకబడిన పాఠశాలల వివరాలను సిఆర్పీలను అడిగి తెలుసుకున్నారు. అన్ని పాఠశాలలకు జెవిక్ కిట్లు పై ఆరా తీసారు. రోజువారి డైరీ ప్రకారం విధులను నిర్వహించాలని సిఆర్పీలకు డిఇఓ సూచించారు.భవిత స్కూల్ పనితీరును అడగటం జరిగింది. ఈకార్యక్రమంలో డిఇఓ బ్రహ్మాజీరావు, యంఇఓ..1 ఎల్.రాంబాబు, పొట్టబోయిన రమణ, మఠం ఉదయ్, సిఆర్పీలు డి.శ్రీనివాస్, మంగరాజు, సతీష్, ఆదినారాయణరెడ్డి, విష్ణువర్ధన్, సిబ్బంది సుజాత, ఉష పాల్గొన్నారు.

# 17 మంది ఇంటినిర్మాణ పత్రాలు పంపిణీ

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద సోమవారం యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన ప్రభుత్వ పథకంలో ఇంటి నిర్మాణానికి అవసరమైన పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. 17 మంది గిరిజన లబ్ధిదారులకు మండల సొసైటీ అధ్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, వైస్ యంపిపి జర్తా రాజేశ్వరి, సర్పంచులు, యంపిటిసిలు పట్టాలను లబ్ధిదారులకు అందించారు.రాజవొమ్మంగి నలుగురు లబ్ధిదారులు, చికిలింత, గడుతుర్తి, లాగరాయి, వాతంగి పంచాయతీలకు ఒక్కో పంచాయితీకి ఇద్దరు, దూసరపాము, బడదనాంపల్లి, కింద్ర, కిర్రాబు, లబ్బర్తి పంచాయితీలకు ఒక్కరు చొప్పున వంతున లబ్ధిదారులకు ప్రభుత్వ పథకంలో ఇంటి నిర్మాణ పత్రాలు అందుకున్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, తహశీల్దారు డి.వి.సత్యనారాయణ, మండల సొసైటి అధ్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, వైస్ యంపిపి జర్తా రాజేశ్వరి, యంపిటిసిలు కనిగిరి గంగదుర్గ, సుండు లోవలక్ష్మి, సర్పంచులు బొర్రా బుజ్జమ్మ, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, చీడి శివ, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్ రాజు, కనిగిరి వీరబాబు, జర్తా జాన్‌బాబు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వెలగలపాలెం ఫ్యామిలీ డాక్టరులో 65 మందికి వైద్యసేవలు : డా.యామిని ప్రియ

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ వెలగ పాలెం గ్రామంలో సోమవారం జరిగిన ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియ 65 మంది రోగులకు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు.బిపి,సుగర్,హెచ్‌బి పరీక్షలు చేసారు. ఈకార్యక్రమంలో డా.యామిని ప్రియ, హెచ్ వి డి.చిన్నయ్యమ్మ, యం.యల్.హెచ్.పి రమ్య, 104 పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు టి.సీతాదేవి, యం.లక్ష్మి పాల్గొన్నారు.

# నేడు చికిలింతలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింతలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం జరుగుతుందని పిహెచ్‌సి డా.యామినిప్రియ, డా.నాగార్జున తెలిపారు.అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్యశిబిరానికి వచ్చి పరీక్షలను చేయించుకుని వైద్యసేవలను పొందాలన్నారు.

# జెడ్డంగి శివాలయం వద్ద నాలుగో రోజు అన్నదానం : పూజలకు పోటెత్తిన భక్తులు

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో ఏకరాతి గృహలో స్వయంభూ వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం జెడ్డంగి గ్రామానికి చెందిన చంద్రపాటి శ్రీనివాసరావు, గంగిరెడ్ల నాగబాబు ఆద్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో 1,500 మంది భక్తులు పాల్గొని బోజనాలను చేసారు. భక్తులకు పంచాయితీ కార్యదర్శి పావని, సచివాలయ ఉద్యోగులు ప్రసన్న, తేజశ్రీ, నాగమణిలు పాల్గొని త్రాగునీటిని అందించారు. అరోప్‌వే వంతెన మీదుగా జలపాతాలు వద్దకు వెళ్ళి స్నానాలను చేయడానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆలయంలో అభిషేకాలు, పూజలను పురోహితులు పుల్లాబట్ల ఆంజనేయ శర్మ భక్తులతో చేయించారు. నవగ్రహ హోమాలు, నామకరణ పూజలు కూడా జరిగాయి.



భక్తులకు అసౌకర్యాలు కలుగకుండాసిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ టి.రఘునాధరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు. గత ఏడాదితో పోల్చితే ఈఏడాది మహాశివరాత్రి ఉత్సవాలను చూడటానికి బిటి రహదారి, స్నానఘట్టాలకు వెళ్ళడానికి రోప్‌వే వంతెనతో బాటు ప్రత్యేక రహదారి ఏర్పాట్లు ఉండటంతో భక్తులు తాకిడి పెరిగింది. ట్రాపిక్ అంతరాయ సమస్యలు లేకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వాహనాలు నిలుపుదల చేసే స్థలం కూడా విశాలంగా ఉండేలా ఈఏడాది కమిటీ వారు ఏర్పాటు చేసారు. మరో శ్రీశైలంలా జెడ్డంగి మహాశివరాత్రి ఉత్సవాలు జరిగాయి, మొదటి రోజు గ్రామమంతా జరిగిన రథోత్సవఅనంతరం జెడ్డంగి శివాలయానికి రథం చేరుకోవ డం జరిగింది. నాలుగో రోజు అయిన సోమవారం సాయంత్రం రథాన్ని ఆలయం నుండి ఊరేగింపుగా గ్రామానికి మంగళ వాయిద్యాలతో కమిటీ వారు తీసుకుని రావడం జరిగింది. లో శింగిరెడ్డి రామకృష్ణ,కొంగర మురళీకృష్ణ,శింగిరెడ్డి రవి,గణజాల తాతారావు,దొంగర శ్రీనివాస్,వాశంశెట్టి గంగాధర్ ,కాళ్ళకూరి రాంబాబు,అడపా రాజా,మార్నీడి భద్రం,అడపా సాయి. గణజాల కాసుబాబు,అడపా వరప్రసాద్,కురుముళ్ళ వెంకటరమణ,అడపా కామేష్ మాష్టారు, బదిరెడ్డి శ్రీధర్, గణజాల నాగు, సింగిరెడ్డి సురేష్, పోకల మల్లికాసులు,గుడివాడ రాజేష్,కంఠపురెడ్డి వీరబాబు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ వేతనదారుడు మృతి : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, మార్చి 11, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగిలో సోమవారం ఉపాధిహామీ పనికి వెళ్ళిన అయినవల్లి అప్పారావు మెరుగైన వైద్యసేవలకు తరలిస్తుండగా మృతి చెందినట్లు యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. యంపిడిఓ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగిలో ఉపాధిహామీ పనికి వెళ్ళి అప్పారావు ఒక్కసారిగా అస్వస్థతకు గురికావడంతో రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారన్నారు. అక్కడ ప్రాధమిక చికిత్స చేసి మెరుగైన వైద్యానికి తరలిస్తుండగా మార్గమద్యంలో మృతి చెందినట్లు పీల్డ్‌అసిస్టెంటు తనకు తెలిపినట్లు యంపిడిఓ అన్నారు.

# వైసిపిప్రభుత్వ 'పక్కా'ప్లానింగ్..అర్హులందరికీ 'హౌసింగ్'..!
## యు.చీడిపాలెంలో ఇళ్లపట్టాలను పంపిణీచేసిన సర్పంచ్ దడాలరమేష్

కొయ్యూరు, మార్చి11, ప్రభాతవార్త



అర్హులందరికీ హౌసింగుశాఖ ద్వారా పక్కాఇళ్లు మంజూరు చేయడమే వైసిపిప్రభుత్వ ఉద్దేశ్య మనియు. చీడిపాలెం సర్పంచ్ దడాలరమేష్ అన్నారు. సోమవారం మండలంలోనియు. చీడిపాలెంలో సర్పంచ్ దడాలరమేష్ చేతులమీదుగా అర్హులం దరికీ హౌసింగు రిజిస్ట్రేషన్ పట్టాలను అందజేసా రు. ఈ సంధర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ -కుల,మత, ప్రాంత, రాజకీయ బేధాభిప్రాయాల కు తావులేకుండా అర్హులైన ప్రతీఒక్కరికి ఈ వైసిపిప్రభుత్వ హయాంలో పక్కాఇళ్లు మంజూరవడం ఖాయమన్నారు. ఈ హౌసింగుపట్టాల ద్వారా రూ.50వేల నుండి రూ.2లక్షల వరకు రుణాలుతీసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు.ఈ అవకాశాన్ని లబ్ధిదారులంతా సద్వినియోగపర్చుకుని సకాలంలో పక్కాఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగుశాఖ సిబ్బంది తోపా టు,గ్రామసచివాలయ సిబ్బంది, వార్డుమెంబర్లు, గ్రామవాలంటీర్లు,పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి పర్యటన

కొయ్యూరు, మార్చి11, ప్రభాతవార్త



ఈనెల12న మంగళవారం మండలంలో పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి పర్యటన ఉంటుందని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయవర్గాలు ఒకప్రకటనలో తెలిపాయి. ఉదయం గం.10.30ని.లకు మండలంలోని కంతారం గ్రామసచివాలయ నూతనకార్యాలయ భవనంతో పాటు. రైతుభరోసా కేంద్ర నూతనభవనాన్ని ప్రారంభించి, అటుపై గ్రామంలోని దివంగతనేత వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. అటుపై గం.11లకు మండలకేంద్రంలోని రాజేంద్రపాలెం అల్లూరిసీతారామరాజు కళామందిరంవద్ద నిర్వహించనున్న వైఎస్ఆర్ చేయూత కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పాల్గొననున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమాలకు మండలంలోని అందరు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నట్టు వివరించారు.

# క్రమంతప్పితే క్రమశిక్షణాచర్యలు తప్పవు
## కెజిబివిని తనిఖీచేసిన జిల్లావిద్యాశాఖాధికారి బ్రహ్మజీరావు

కొయ్యూరు, మార్చి11, ప్రభాతవార్త



విద్యాలయం నిర్వహణలోనూ, పరిసరాల పరిశుభ్రత, విద్యాభ్యాసతీరు, భోజనవసతి కల్పనలో నూ మార్పులు చోటుచేసుకోవాలని, లేకుంటే సిబ్బందిపై క్రమశిక్షణచర్యలు, బదిలీలవేట్లు తప్పవని జిల్లావిద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు హెచ్చరించారు. సోమవారం మండలకేంద్రంలోని కస్తూరిభాగాంధీ విద్యాల యాన్ని ఆయన సందర్శించారు. ఇప్పటికే పాఠశాలపై వస్తున్న అనేక ఆరోపణలనేపధ్యంలో క్షణ్ణంగా ఆరాతీసారు. సిబ్బందితో మాట్లాడి కౌన్సిలింగ్ చేసారు. ఇతరత్రా ఫిర్యాదులపై ఆరాతీసారు. పాఠశాలపై వస్తున్న ఫిర్యాదులపై సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. పాఠశాల సిబ్బంది కేవలం విద్యాప్రయోజనాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఎవరు హద్దులు దాటినా చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోసారి తనిఖీచేస్తానని, ఈలోగా మార్పు రావాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిడిసిఓ సూర్యకుమారి, ఎంఇఓ రాంబాబు, కెజిబివి ప్రత్యేకాధికారిణి పరిమిళ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

### రాజవొమ్మంగి ఇన్‌ఛార్జి ఎంఇఓగా రాంబాబు :

కాగా మండల విద్యాశాఖాధికారి రాంబాబును రాజవొమ్మంగి మండల ఇన్‌ఛార్జి ఎంఇఓగా నియమించినట్టు డిఇఓ బ్రహ్మజీరావు తెలిపారు. రాజవొమ్మంగి ఎంఇఓగా పనిచేస్తున్న సత్యనారాయణదొరపై పలుఫిర్యాదులు వచ్చిన నేపద్యంలో మండల ఎంఇఓ రాంబాబును ఇన్‌చార్జిగా నియమించినట్టు తెలిపారు.

# వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా
## ఒకరు మృతి,పలువురికి గాయాలు



కూనవరం, మార్చి 11, ప్రభాతవార్త

వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందగా పలువురికి గాయాలైన విషాద సంఘటన ఇది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సోమవారం చింతూరు మండలం తూలుగొండ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు కూనవరంలో వ్యవసాయ పనులకు వచ్చి తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా మార్గం మధ్యలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన వారికి స్వల్ప గాయాలు కావడం జరిగింది. వీరందరిని కోతులగుట్ట వద్ద నున్న ఆసుపత్రికి తరలించగా తీవ్ర గాయాలైన కుంజా దూలమ్మ (38) చికిత్స పొందుతూ మృతి చెందింది. మిగిలిన వారిలో ధరణి అనే యువతిని మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మయ్య, జోగయ్యలకు చికిత్స అందిస్తున్నట్లు ఇంకా మిగిలిన వారికి స్వల్ప గాయాలు కావడం జరిగినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్ తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన దూలమ్మకు ఇరువురు సంతానం. ప్రమాదంలో మృతిచెందిన మహిళతో పాటు గాయపడిన వారందరూ వ్యవసాయ కూలీలు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టెన్త్‌విద్యార్థులకు పెన్‌లు,ప్లాంక్‌లు పంపిణీ చేసిన వైసిపి సోషల్‌మీడియా
## జిల్లా కన్వీనర్ తెడబారికిసురేష్‌కుమార్:



పాడేరు,మార్చి11,ప్రభాతవార్త

ఈనెల 18వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్ధులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసిఉత్తీర్ణులు కావాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీడియా విభాగం జిల్లా కన్వీనర్ ,వైఎస్ఆర్ టిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తెడబారికి సురేష్‌కుమార్ సూచించారు.సోమవారం పాడేరు కస్తూర్భాగాంధీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థినీలకు కెజిబివి సెపషల్ ఆఫీసర్ చంద్రకళతో కలిసి ట్రస్ట్ తరుపున ఉచితంగా పెన్నులను,అట్టలను సురేష్‌కుమార్ పంపిణీ చేసారు.పరీక్షలు రాసే విద్యార్ధులకు 'ఆల్‌దిబెస్ట్' చెబుతూ పరీక్షలు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా బాగా పరీక్షలు రాసి అత్యధిక మార్కులు సాధించిపాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వైసిపి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్,వైఎస్ఆర్ టిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తెడబారికి సురేష్‌కుమార్.

# రూ/- 75 లక్షలతో మండంలో వివిద అభివృద్ది పనులకు ప్రతిపాధనలు:

పాడేరు,మార్చి11,ప్రభాతవార్త




2024-2025 సంవత్సరంలో పాడేరు మండలంలో వివిద అభివృద్ది కార్యక్రమాలు త్రాగునీరు.సిసి రోడ్లు,వివిద పాఠశాలలు మరమ్మతలు చేపట్టేందుకు రూ/- 75 లక్షల రూపాయలతో ప్రతిపాధనలు చేసినట్టు పాడేరు ఎంపిడిఓ సాయినవీన్ పేర్కొన్నారు.సోమవారం పాడేరు ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపిడిఓ సాయి నవీన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి హాజరయ్యారు.ఈ సందర్భంగా పలు అభివృద్ది కార్యక్రమాలపై ఎంపిటిసిలు,సర్పంచులు ఆయా శాఖల అధికారులపై చర్చించారు.అయితేఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తీరుపై ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేసారు.వేసవి కాలం వస్తున్న సందర్భంగా త్రాగునీటి సమస్యలు ఉన్నాయని ఆర్‌డబ్ల్యుగస్ అధికారులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా వ్యవహారిస్తున్నారని ప్రజా సమస్యలపై నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహారిస్తున్నారని ఆ శాఖ ఇంజనీరింగ్ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేసారు.దీంతో ఎంపిపి కూడా అసహనం వ్యక్తం చేస్తూ త్రాగునీటి సమస్యలు పరిష్కారానికి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపిపి రత్నకుమారి సూచించారు.ఈ సందర్భంగా మండల అబివృద్దికి అన్ని శాఖల అధికారులు సహకరించి అభివృద్ది కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని ఎంపిపి రత్నకుమారి సూచించారు.ఎంపిడిఓ సాయి నవీన్ మాట్లాడుతూ మండలం అభివృద్ధికి అన్ని శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ప్రజాప్రతినిధులు అడిగిన సమస్యలు పరిష్కారానికి ఆయా శాఖలు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ సూచించారు.సమావేశం అనంతరం రూ/-15.6 లక్షల వ్యయంతో చేపట్టనున్న మండల పరిషత్ కార్యాలయం గోడ నిర్మాణానికి.అలాగే 4లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఇనుప కంచె ఏర్పాటు పనులకు ఎంపిపి సొనారి రత్నకుమారి,ఎంపిడిఓతో కలిసి శంఖుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కనకాలమ్మ, ఎంపిటిసిలు ,సర్పంచులు,అన్నిశాఖ అదికారులు పాల్గొన్నారు.

# బడిమెల,ఇరడాపల్లి పంచాయితీల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ:
## గిరిజనులకు టిడిపి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలపై కొట్టగుల్లి సుబ్బారావు విస్తృత ప్రచారం:

పాడేరు,మార్చి11,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు పాడేరు మండలం ,జి.మాడుగుల మండలాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు .బడిమెల పంచాయితీ ,ఇరడాపల్లి పంచాయితీ లో స్థానిక యువకులు ,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతో బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలపై కొట్టగుల్లి సుబ్బారావు విస్తృతంగా ప్రచారం చేస్తూ గిరిజనుల్లో అవగాహన తీసుకువచ్చారు.అనంతరం ఆయా గ్రామాల్లో ఉన్న గిరిజన యువకులకు వాలీబాల్ కిట్లను సుబ్బారావు అందజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర,సత్యనారాయణ,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చోడవరం, మార్చి 11, ప్రభాతవార్త



మహాత్మా జ్యోతిబా పూలే ఏపీ వెనుకబడిన తరగుతల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ చే నిర్వహించే పాఠశాలల్లో 2024-205 విద్యా సంవత్సరానికి 5వ తరగతి (ఇంగ్లీష్ మీడియం) ప్రవేశానికి ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది అనకాపల్లి జిల్లాలోని 2024-2025 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలకు బాలబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా కన్వీనర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.వెంకటరెడ్డి ప్రకటన విడుదల చేశారని చోడవరం ఎంజెపి ప్రిన్సిపాల్ ఎంవీరత్నకుమారి తెలిపారు. ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీలోగా విద్యార్థులు ఎంజెపీఎపీబిసిడబ్ల్యూఆర్ ఈఐఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే బీసీ లేదా ఈబీసీ విద్యార్థులు 9 నుంచి 11సంవత్సరాలు వయసు మించి వుండరాదు. 2013 సెప్టెంబర్ 1 మరియు 2015 ఆగస్టు 31వ తేదీ మధ్య జన్మించి వుండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 9-13సంవత్సరాలు బయసు మించి వుండరాదు. 2022-2023, 2023-2024 విద్యా సంవత్సరాలలో నిరవధికగా ప్రభుత్వ లేదా ప్రభుత ్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో మూడు నాలుగు తరగతులు చదివి వుండాలని తెలిపారు. తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం లక్ష మించి వుండకూడద న్నారు. చోడవరం బాలికల పాఠశాలలో 40సీట్లు వున్నాయని వాటిని రాత పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని పరీక్షల ఏప్రిల్ 27వ తేదీన వుంటుందని ప్రిన్సిపాల్ రత్నకుమారి తెలిపారు.

# ప్రతిభ కనబరిచిన గవరవరం విద్యార్థులు

చోడవరం, మార్చి 11, ప్రభాతవార్త



చోడవరం మండలం గవరవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు గణిత్ మేళాలో ప్రతిభ కనబరిచారు. సోమవారం జుత్తాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుమ్ములూరి శ్రీ కృష్ణవేణి త్యాగరాజు చెల్లూరి ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలస్థాయిలో జరిగిన గణిత మేళా లెవెల్-2(6-10) తరగతుల స్థాయిలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గవరవరం విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. ఆ పాఠశాలకు చెందిన ఎస్.గీతాశ్రీ, జె.గిరిష పాల్గొని ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం జీజె సుందర్‌సింగ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ చప్పగడ్డ అప్పలనాయుడు తదితులు పాల్గొన్నారు.

# గణిత మేళాకు విశేష స్పందన

చోడవరం, మార్చి 11, ప్రభాతవార్త



చోడవరం మండలం జుత్తాడ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శేషగిరిరావు ఆధ్వర్యంలో చెల్లూరి త్యాగరాజు ట్రస్ట్ ప్రోత్సాహంతో మండలస్థాయి గణిత మేళా నిర్వహించారు. కార్యక్రమంలో 30ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఉన్నతపాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమ తులు గవరవరం ఉన్నతపాఠశాల, జుత్తాడ ఉన్నతపాఠశాల, శ్రీ విజ్ఞాన్, ప్రాథమిక స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు దుడ్డుపా లెం, జుత్తాడ, రవి కాన్వెంట్‌లు కైవసం చేసుకునా న్నయి. కార్యక్రమంలో ఎంఈవో విజయలక్ష్మీ, న్యాయ నిర్ణేతగా ఆర్.ఆనంద్‌కుమార్, ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ట్రస్ట్ తరపున రూ.25వేల విలువ చేసే స్పోర్ట్స్ డ్రెస్ విద్యార్థులకు, 5వ తరగతి విద్యార్థిని పి.లోకేశ్వరికి సైకిల్‌ను అందజేశారు.

## పోషకాహార ప్రాముఖ్యతపై అవగహన పెంచుకోవాలి



మాధవధార, మార్చి 11, ప్రభాతవార్త

పోషకాహార ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరు అవగహన పెంచుకోవాలని స్త్రీశిశు సంక్షేమ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయిదేవి అన్నారు. ఈమేరకు జీవీఎంసీ 53వ వార్డు పరిధి శ్రీ రామ్‌నగర్ వద్ద గల ఐసీడీఎస్ కార్యాలయం ప్రాంగణంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పోషణ్ పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. భాగంగా గర్భిణీ మహిళలు వెయ్యి రోజుల సంరక్షణ ను వివరిస్తూ వివిధ రకాల పుష్పాలతో ముగ్గులు వేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులకు, బాలింతలకు, కిశోర బాలికలకు, పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి అంగన్వాడీలు వివరించాలని సూచించారు. ప్రతి తల్లి తన బిడ్డలకు పోషక విలువలతో కూడిన ఆహారం పెట్టే విధంగా తల్లులకు అవగాహన కల్పించి, పౌష్టికాహారం పిల్లల మేధోశక్తి, చురుకుదనం మీద ఎంత ప్రభావం చూపిస్తుందో తెలియజేస్తామని పేర్కొన్నారు. అంతకు ముందు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమాన్ని అర్బన్ సీడీపీఓ రమణకుమారి పర్యవేక్షించారు. సూపర్వైజర్లు జెబీఎస్ జ్యోతి, వెనెసా సుందరి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కొండకరకం గ్రామంలో సీతం


### ఎన్.ఎస్. ఎస్.యూనిట్ ప్రత్యేక శిబిరం మూడవ రోజు



మాధవధార, మార్చి 11, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రత్యేక శిబిరం కొండకరకం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మూడవరోజు కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, గ్రామ ప్రజలకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. ఈ దంత పరీక్షలకు మొత్తం 200 మంది హాజరయ్యారు. ఈ దంత వైద్య శిబిరం విజయనగరంలోని ఘోషా హాస్పిటల్ దంత వైద్యురాలు డా.పి.దివ్య దీప్తి, ఫిజీషియన్ డా.మురలీకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీశ్వరరావు సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్‌ను అభినందించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.సతీష్ కుమార్, ఎన్.ఎస్.ఎస్. క్యాడెట్స్, ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు.

## నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చోడవరం, మార్చి 11, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 14వ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ మంగళవారం ఉదయం 10గంటలకు చోడవరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ సోమవారం తెలిపారు. సందర్భంగా దివంగత డా.వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి, పతాకావిష్కరణ చేపట్టి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడునని కాబట్టి నియోజకవర్గం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కావున ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, అలాగే జిల్లా, మండల కమిటీ పార్టీ అధ్యక్షులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల యువజన విభాగ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, జెసిఎస్ కన్వీనర్లు, కార్యకర్తలు, వైఎస్సార్ కుటుంబ సభ్యులంతా హాజరు కావాలని కోరారు.

## ఎంపీపీ గాడి కాసులమ్మ అధ్యక్షతన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం



చోడవరం, మార్చి 11, ప్రభాతవార్త

చోడవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాడి కాసులమ్మ అధ్యక్షతన సోమవారం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చోడవరం నియోజకవర్గంలో ముఖ్యంగా మండలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ చోడవరం మండలంలో పెండింగ్ సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సభ్యులందరూ గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చ జరిగింది. ఎండిఓతోపాటు మండల ఉపాధ్యక్షులు ఈశ్వరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ వై.సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## నీడ లేని వారికి గూడు కల్పించడమే జగనన్న సీఎం



చోడవరం, మార్చి 11, ప్రభాతవార్త

రాష్ట్రంలో సొంత నివాస గృహాలు లేని పేద వర్గాలకు గూడు కల్పించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణధర్మ శ్రీ సోమవారం చోడవరం మండలం నరసయ్యపేట గ్రామంలో జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. స్థలాలు అందజేసిన ప్రతి ఒక్కరికి పక్క గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే చోడవరం నియోజకవర్గంలో వేలాది మందికి జగన్ అన్న గృహాలు మంజూరు చేయడం నిర్మించడం జరిగిందని ఫలితంగా అనేక మందికి వసతి సౌకర్యం కలిగిందని చెప్పారు. అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టారని ముఖ్యంగా మహిళల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు తీసుకోవడంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడు అందించిన ఘనత ముఖ్యమంత్రి దేనిని చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో కూడా జగనన్నను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి మరలా ఈ రాష్ట్ర పురభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన సిఐ రమేష్



పాడేరు,మార్చి11,ప్రభాతవార్త

ఇంటర్ పరీక్ష కేంద్రం పరిశీలించిన సిఐ రమేష్ పెదబయలు స్థానిక రెసిడెన్షియల్ బాలుర కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం జి.మాడుగుల సిఐ రమేష్ పర్యవేక్షణ చేశారు. ఇన్విజిలేటర్లతో కొద్ది సేపు మాట్లాడుతూ పరీక్ష హాల్లు లోపట చరవాణి ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరాదని సూచించారు. మహిళా పోలీసులు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను పరిశీలించి లోపలికి పంపించాలని సిఐ సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు, మంచినీరు, మరుగుదొడ్ల ఏర్పాట్లు ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పులి మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు అగ్ని వీర్‌పై అవగాహన సదస్సు



అరకులోయ, మార్చి 11, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం విశాఖకు చెందిన ఇండియన్ ఆర్మీ రిక్రూట్మెంట్ అగ్ని వీర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు ఐసిసి ప్రిన్సిపల్ డా.పి.కొండబాబు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అసిస్టెంట్ రిక్రూట్మెంట్ అధికారి (సుబేదార్ మేజర్) భగవత్ సింగ్, హవాల్దర్ ఆకాష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసిన అగ్నివీర్ పథకం గురించి వివరంగా చెబుతూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా అగ్నివీర్‌పై అవగాహన కలిగించే వీడియోలను ప్రదర్శించారు. దేశ రక్షణలో పాల్గొనాలన్నారు. యువకులు 2024-2025 సంవత్సరాలకు గాను అగ్ని వీర్ రిక్రూట్మెంట్‌కు ఈనెల 22లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎం.అనితకుమారి, అధ్యాపకులు ఎస్.రాజు, బి.లచ్చన్న, ఎస్.అప్పారావు, వి.కె.అంబిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష



గాజువాక, మార్చి 11,ప్రభాతవార్త

పౌరులు చైతన్యవంతులైనప్పుడే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందని ప్రముఖ పాత్రికేయులు, చిత్రకారులు సుంకర చలపతిరావు అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో సోమవారం ఆయన పత్రికలు ప్రజాస్వామ్యం పై మాట్లాడుతూ యువతరం ప్రజలను అన్ని రంగాల్లో చైతన్య పరచాలన్నారు. బలమైన ప్రతిపక్షం, పత్రికా స్వాతంత్ర్యం, స్వతంత్ర ప్రతిపత్తి గల న్యాయవ్యవస్థ, ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్యానికి ఊపిరి పంచదని ఆయన అన్నారు. అనంతరం ప్రాథమిక హక్కులపై పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు టి.రామ్మూర్తి ప్రసంగిస్తూ ప్రతి వ్యక్తి తన హక్కులను తెలుసుకొని బాధ్యతాయుతంగా, చైతన్యవంతంగా జీవించాలని అన్నారు. (క్రాంతి నగర్‌లో జాతీయ సేవా పథకం యూనిట్-1 ఆధ్వర్యంలో మహిళా సాధికారత పై బృంద చర్చలు జరిగాయి. విద్యార్థినులు వివిధ రంగాల్లో మహిళలు పోషిస్తున్న పాత్రపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. త్రినాథపురంలో జాతీయ సేవా పథకం యూనిట్-3 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరంలో ప్రముఖ సామాజిక కార్యకర్త ముస్తారీ బేగం-మహిళల అభివృద్ధిపై, రాజకీయ రంగంలో వారు పోషించవలసిన పాత్రపై ప్రసంగించారు. విద్యార్థినులు అనేక సామాజిక సమస్యలను గురించి స్థానికులను చైతన్యపరిచారు. ఈ మొత్తం కార్యక్రమాలను జాతీయ సేవా పథకం యూనిట్-1 ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, యూనిట్-2 ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, యూనిట్-3 ప్రోగ్రాం అధికారి వి.అంజలీదేవి పర్యవేక్షించారు.

## బొండాం - కొత్తవలసలో తాగునీటి సమస్యను పరిష్కరించండి

### ఆదివాసీ గిరిజన మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆందోళన



అరకులోయ, మార్చి 11, ప్రభాతవార్త

అరకులోయ మండలం బొండాం పంచాయితీ కొత్తవలస గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అరకులోయలో ఆదివాసి గిరిజన మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన మహిళా సంఘం నాయకులు వివి విజయ మాట్లాడుతూ గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో జేజేఎం పథకం కింద ప్రభుత్వం బోర్‌తో పాటు ఇంటి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇవ్వడానికి రూ.7 లక్షలను మంజూరు చేసిందన్నారు. దీనికి సంబంధించిన కాంట్రాక్టర్ బోర్‌తో పాటు వాటర్ ట్యాంక్ నిర్మాణం చేశారని తెలిపారు. అయితే ఏడాది కావస్తున్న బోర్ నుండి ట్యాంక్‌కు కనెక్షన్ ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీటిని అందివ్వడమే జల్ జీవన్ మిషన్ ఉద్దేశ్యమన్నారు. కానీ గ్రామంలో 8 కుళాయి ట్యాప్‌లు మాత్రమే ఈ పథకం కింద ఏర్పాటు చేశారని తెలిపారు. కొత్తవలస గ్రామంలో సుమారు 60 కుటుంబాలు నివసిస్తున్నాయని, గ్రామంలో 8 కొళాయి ట్యాప్‌లు వేయడం సరికాదన్నారు. ప్రతి గడపకు కుళాయి కనెక్షన్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. కాగా వేసవి కాలం ప్రారంభం కావస్తుండడంతో గ్రామస్తులు తాగునీరు సదుపాయం లేకపోవడం వలన ఊట గెడ్డను ఆశ్రయిస్తూ పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ ఫలితం మాత్రం కనిపించడం లేదన్నారు. దీంతో మారుమూల గిరిజన గ్రామాలకు తీవ్ర నీటి సమస్య ఏర్పడుతుందని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామంలోని మహిళలతో కలిసి ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన మహిళా సంఘం నాయకురాలు జి సన్యాసమ్మ, జి రాధికా, జి.లక్ష్మి, టి.సుందరమ్మ, జి.నీలమ్మ, గ్రామస్తులు జి.శాంతిప్రియ, టి.కలిమ, నూకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుతో జనసేన నాయకులు భేటి



నర్సీపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుతో సోమవారం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు భేటి అయ్యారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో టీడీపీ, జనసేన కూటమి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఇరుపార్టీల నాయకులను సమన్వయం చేసుకుంటూ పని చేస్తామని వెల్లడించారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన టిడిపి ఓటమి అధికారం రావడం ఖాయమన్నారు, అందుకోసం అందరూ కష్టించి పని చేయాలని సూచించారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, నాలుగు మండలాల అధ్యక్షులు, ఉత్తరాంధ్ర ప్రచార కమిటీ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండల సీనియర్ నాయకులు సహదేముడు, నాతవరం మండలఅధ్యక్షులు వెలగల వెంకటరమణ, నర్సీపట్నం రూరల్ అధ్యక్షులు మోపాడ పాల్గొన్నారు.

## పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నర్సీపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అర్హులందరికి రాజకీయాలకు అతీతంగా వంక్షేమ పథకాలను అందిస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో డీ-పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 30సంల నుండి సాగు చేస్తున్న రైతులకు డీ-పట్టాలు పంపిణీ చేపట్టామన్నారు. వైసిపి ఈ ఐదేళ్ల పాలనలో ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. పైసా లంచం తీసుకోకుండా సంక్షేమ పథకాలను వేరుగా ఇంటి ముంగిటకే అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ ఐదేళ్ల కాలంలో వర్సీపట్నం నియోజకవర్గంలో 1200 మందికి డి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నాతవరం మండలానికి సంబంధించి 140 మందికి గాను 147 ఎకరాలు, గొలగొండ మండలానికి సంబంధించి 234 మందికి 365 ఎకరాలు, నర్సీపట్నం మండలానికి సంబంధించి 62 మందికి 60 ఎకరాలకు సాగు హక్కు పట్టాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయరాం, మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, నాతవరం ఎంపిపి సాగిన లక్ష్మణమూర్తి గొలుగొండ జెడ్పీటిసి మర్ల గిరిబాబు, గొలుగొండ ఎంపిపి గజ్జలపు మణికుమారి, వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, వైసిపి నాయకుల, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.

## గొలుగొండలో శ్రామిక మహిళా సదస్సు




గొలుగొండ, మార్చి 11, ప్రభాతవార్త

శ్రామిక మహిళలు సదస్సు గొలుగొండలో నిర్వహించారు. శ్రామిక మహిళల జిల్లా ఉపాధ్యక్షులు ప్రసన్న మాట్లాడుతూ ఈనెల 8 నుండి 15వ తేదీ వరకు శ్రామిక మహిళల సదస్సు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. శ్రామిక మహిళలకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని మహిళలు శ్రమను గుర్తించాలని మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టాలన్నారు. మహిళలపై రోజురోజుకీ జరుగుతున్న దాడులు అరికట్టాలని మహిళలకు రక్షణ కల్పించాలని మహిళలకి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వాలు పూర్తిగా కృషి చేయాలని కోరారు. సదస్సు అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి లక్ష్మి దేవుడమ్మ ఇతరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో లబ్ధిదారులకు ఇళ్ళు స్థలాలు పట్టాలు



గొలుగొండ, మార్చి 11, ప్రభాతవార్త

చోద్యం జగనన్న కాలనీలో లబ్ధిదారులకు ఇళ్ళు స్థలాలు పట్టాలు నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటకెల భాస్కర్ నాయుడు పంపిణీ చేశారు. ప్రభుత్వం లబ్ధిదారులకు గతంలో ఇచ్చిన పట్టాలను పూర్తి స్థాయిలో రిజిస్ట్రేషన్ చేసి అప్పగిస్తుందని అన్నారు. వీటిని లబ్ధిదారులు రుణాలు పొందేందుకు కానీ మరి ఇతర అవసరాలకైనా వినియోగించుకోవచ్చని అన్నారు. జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు, ఎంపిపి గజ్జెలపు మణికుమారి, పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు పోతల సత్యనారాయణ పాల్గొన్నారు.

## రానున్నది మళ్ళీ వైకాపా ప్రభుత్వమే : మాజీ ఎమ్మెల్యే చింతలపూడి



గాజువాక,మార్చి 11,ప్రభాతవార్త

మళ్ళీ వైకాపా ప్రభుత్వమే రాష్ట్రంలో వస్తుందని వైఎస్ జగనే మళ్ళీ సిఎం అని గాజువాక మొదటి శాసన సభ్యులు చింతలపూడి వెంకట రామయ్య అన్నారు. రాష్ట్రంలో సిద్ధం సభలు విజయవంతంగా జరిగినందుకు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య ఆధ్వర్యములో గాజువాకలోని ఓ హొటల్‌లో అభినందన సభ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల పూడి వెంకటరామయ్య, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి, గాజువాక వైకాపా ఇంచార్జ్ ఉరు కూటి చం దులు పాల్గొని భారీ కేక్‌ను కట్ చేసి, అనంతరం సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. చరిత్రలో ఏ పార్టీ నిర్వహించని విధంగా సిద్ధం సభలలో 10 లక్షలకు పైగా ప్రజలు హాజరై య్యారని, ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనను చూసి తట్టుకోలేక అన్ని పార్టీలను కలుపుకుని ఎలాగైనా అధి కారం దక్కించుకోవాలని చంద్రబాబు చూస్తున్నాడని అన్నారు. సిద్ధం బహిరంగ సభలను చూసి చంద్ర బాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, అందువలన పవన్ కళ్యాణ్ మోడీ, అమిత్‌షా కాళ్ళు చంద్రబాబు పట్టుకున్నారని అన్నారు. స్టీల్ ప్లాంట్ ను కేంద్రం ప్రైవేట్ చేసిన బిజెపితో టీడీపీ జనసేన కలిసి పోటీచేయ్యాలని చూస్తున్నారు. దీనికి తగినట్టుగా విశాఖ ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరిం చారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపితో పొత్తు రాజకీయ లబ్ధి కోసమే నని అన్నారు. ఈ కార్యక్రములో కార్పొరేటర్లు మహమ్మద్ ఇమ్రాన్, రాజాన రామారావు, నాయకులు పల్లా చిన్నతల్లి, కోమటి శ్రీనివాస్ రావు, యువశ్రీ, రోజరాణి రంబా నారాయణమూర్తి, రెడ్డి జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

## 59వ వార్డులో సెంట్ భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ



గాజువాక, మార్చి 11,ప్రభాతవార్త

జీవీఎంసీ 59వ వార్డ్ పరిధిలో గల సచివాలయం -330 వద్ద (మాజీ సైనికులు కాలనీ) లబ్ధిదారులకు 1 సెంట్ లాండ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పట్టాల పంపిణీ నిర్వహించారు. వార్డ్ ఇంచార్జి, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పుర్రె పూర్ణశ్రీ సురేష్ యాదవ్ చేతులమీదుగా ఈ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పుర్రె సురేష్ యాదవ్ మాట్లాడుతూ ఈరోజు సుమారు 380 మందికి పట్టాలు పంపిణి చేయడం చాలా ఆనందం వుందని తెలిపారు. మళ్ళీ జగమోహన్ రెడ్డిని సిఎంగా గెలిపించుకుంటే మరింత మంచి జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వార్డ్ పార్టీ ప్రెసిడెంట్ రేవల్ల సత్యనారాయణ, వార్డ్ సిఓ రమణ, సచివాలయం అడ్మిన్ లు,వెల్ఫేర్ సెక్రెటరీలు, సచివాలయం కన్వీనర్లు ఎడ్ల సత్యం, అమరావతి, రాజు, అప్పలరాజు, సన్యాసిరావు, ఖాన్, బొబ్బిలి లక్ష్మి, బ్రాహ్మరెడ్డి, ఆర్పీలు, గృహ సారథులు అధిక సంఖ్యలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం...

### మహిళలకు సమాన హక్కు ఉండాలి :ఎంపీ డా.భీశెట్టి సత్యవతి

విశాఖపట్నం, మార్చి 11, ప్రభాతవార్త

మహిళలకు సమాన హక్కు ఉండాలని ఆ ఉద్దేశంతోనే సిఎం జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అనకాపల్లి ఎంపీ డా.భీశెట్టి సత్యవతి అన్నారు. మహిళను అన్నీ రంగాలలో అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే అనేక సంక్షేమ పథకాలను మన ప్రధానమంత్రి మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. ప్రతి రంగంలో కూడా మహిళలు అభివృద్ధి సాధించాలని కోరారు. ఒక మహిళగా ఒక డాక్టర్‌గా మహిళలకు ఏమి కావాలో తనకు తెలుసునని గత ఐదు సంవత్సరాలుగా ఆ విధంగా నేను కృషి చేశానని తెలిపారు. మహిళ ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే తనకు స్వాతంత్రం వస్తుందని ఆ దిశగా ప్రతి మహిళ అడుగు వేయాలని అన్నారు. వాసవి క్లబ్ వనిత అనకాపల్లి ఆధ్వర్యంలో అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఇంత పెద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను చేయడం తను మొదటిసారి చూస్తున్నానని ఈ విధంగా ఏర్పాటు చేసిన వాసవి క్లబ్ వనిత అనకాపల్లి ప్రెసిడెంట్ జంగాల ఫణి నీ ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి తరలి ముఖ్య అతిథిగా పిలిచినందుకు వాసవి క్లబ్ వనిత వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వాసవి క్లబ్ వనిత అనకాపల్లి వారు ఎంపీ గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం, రాజా ఆప్టికల్స్ కంటి ఆసుపత్రి అనకాపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆసుపత్రి అధినేత పూసర్ల రాజా మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రతి మహిళ, వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షలు చేస్తామని, కళ్ళజోళ్లు రాయితీకి అందిస్తామని, ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని కల్పించిన వాసవి క్లబ్ వనిత అనకాపల్లి కమిటీ వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మరో ముఖ్య అతిధులు మలసాల భరత్ కుమార్ దంపతులను కమిటీ వారు ఘనంగా సన్మానించారు. భరత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మహిళకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ప్రతి మహిళ అభివృద్ధికి చేయూత అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పలకుర్తి గాయత్రి, వాసవి క్లబ్ గవర్నర్ వై నర్సింగరావు, వాసవి క్లబ్ వనిత అనకాపల్లి ప్రెసిడెంట్ జంగాల ఫణి, సెక్రెటరీ గుర్రం సువర్ణ, ట్రెజరర్ దాసరి సునీత, ప్రోగ్రాం చైర్‌పర్సన్స్ డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ కొల్లూరు పూర్ణిమ, పుట్ట పద్మజ, ఉప్పల శ్యామల వాసవి క్లబ్ వనిత సభ్యులు, విశాఖ ఉమ్మడి జిల్లా నుండి వాసవి క్లబ్ వనిత సభ్యులు హాజరయ్యారు.

## ఆపదలో ఉన్న దివ్యాంగులకు అండగా ఉంటాము

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

దిశా దివ్యాంగ సురక్ష హెల్ప్‌లైన్ వినియోగంపై అంధ విద్యార్థులకు విశాఖ పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ సోమవారం అవగాహన కల్పించారు. భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగమారిపేట వద్ద గల నేత్రా విద్యాలయ విదుర్థులతో దిశా దివ్యాంగ సురక్ష హెల్ప్‌లైన్ వినియోగంపై సమావేశమయ్యారు. ఆపదలో ఉన్నప్పుడు దిశా దివ్యాంగ సురక్ష టోల్ ఫ్రీ నంబర్ 7337324466 ద్వారా వీడియో కాల్ చేస్తే రక్షణ కల్పిస్తామని రవిశంకర్ భరోసా ఇచ్చారు. అంధ విద్యార్థినీ విద్యార్థులతో ముఖాముఖి సంభాషిం చారు. అభ్యసిస్తున్న విధానం, బ్రెయిలీ లిపిలో చదువుతున్న విధానం తెలుసుకున్నారు. ఇప్పటి వరకూ దిశా దివ్యాంగ సురక్షపై ఉన్న అవగాహన తెలుసుకున్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఆపదలో ఉన్నప్పుడు వీడియో కాల్ లేదా వీడియో సందేశం ద్వారా పోలీసులను సంప్రదించినట్లయితే తక్షణమే లోకల్ పోలీస్ వారిని అప్రమత్తం చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా బాధితులకు తగిన రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అంధులు తమ సమస్యలను నేరుగా ఎదుటి వ్యక్తులకు చెప్పలేరు కాబట్టి సైన్ లాంగ్వేజ్ తెలిసిన నిపుణులను కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటి వరకూ ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు సుమారు 12 రాష్ట్రాల నుండి 60 పైగా కాల్స్ వచ్చాయని, అందులో ఇతర రాష్ట్రాలు ప్రాంతాల కాల్స్‌ను ఆయా ప్రాంతాల కంట్రోల్ రూంలకు తెలిపామని, అన్ని రాష్ట్రాలకు ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్నిస్తునట్లు తెలియజేశారు. ప్రతీ అంధ విద్యార్థికి బ్రెయిలీ లిపిలో ముద్రించబడ్డ దిశా దివ్యాంగ సురక్ష హెల్ప్ లైన్ నంబరును ఉన్న పత్రాలను అందించారు. బ్రెయిలీ లిపిలో వారు చదువుతున్న తీరు గమనించారు. టోల్ ఫ్రీ నెంబర్ 7337324466కు కాల్ చేసి, సదరు హెల్ప్ లైన్ నంబరు విధులు నిర్వహిస్తున్న తీరును డెమో రూపంలో చూపించారు. ప్రతి నెలా 2, 15వ తేదీలలో ఉదయం 11గంటల నుండి 12గంటల మధ్య అంధుల సమస్యల నిమిత్తం వారికి 7337324466 నంబరును, దివ్యాంగుల సమస్యల నిమిత్తం వారికి 7337434422 నంబరుతో పాటుగా సైన్ లాంగ్వేజ్ తెలిసిన నిపుణురాలు అందుబాటులో ఉంచి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చేపడతామని తెలిపారు. అదేవిధంగా దిశా దివ్యాంగ సురక్ష కంట్రోల్, ఇతర సిబ్బందిని పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా ఒక ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిని నియమించారు.

## లబ్ధిదారులకు బంజర భూములు పట్టాలు పంపిణీ



గొలుగొండ, మార్చి 11, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చేతుల మీదుగా గొలుగొండ మండలంలో బంజర భూములు పట్టాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గొలుగొండ మండలంకు చెందిన లబ్ యుదారులు అందరికీ పట్టాలను అందజేశారు. భూములను సాగు చేసుకుంటూ అక్కుపత్రాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రభుత్వం ఉచితంగా పట్టాలు అందించడం జరుగుతుందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి డి-పట్టా అందించడం ప్రారంభించారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అదే కార్యక్రమాన్ని కొనసాగిస్తూ భూమి లేని నిరుపేదలకు భూమి హక్కు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జయరాం, జడ్పీటీసీ సభ్యులు సుర్ల వెంకట గిరిబాబు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల బాస్కరనాయుడు, ఎంపీపీ మణికుమారి, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ బాబ్జి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే..



గాజువాక మార్చి 11,ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 60వ వార్డులో గల 342 సచివాలయ పరిధిలో ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న ఒక సెంటు భూమి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పత్రాలను సోమవారం శ్రీహరిపురం సరస్వతీ పాఠశాల మైదానంలో నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు లబ్ధిదారులకు అందించడం జరిగింది.పత్నిరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వంలో కూడా పేదవాడికి జరగలేని మంచి ఈ ప్రభుత్వంలో జరిగిందని ఒక సెంటు భూమిని పేదలకు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ ఎం.తరుణ్, ఎం.జాహ్నవి, రాజ్యలక్ష్మి, ఆర్.శ్రీదేవి, డి.పద్మజ, ఎస్.రేణుక, పి.మౌనిక, పాల్గొన్నారు.

## అత్తను హతమార్చిన కోడలు

అనకాపల్లి, మార్చి 11, ప్రభాతవార్త

కుటుంబ కలహాల నేపథ్యంలో ఒకే ఇంటిలో నివాసం ఉంటున్న కోడలు తన అత్తను హతమార్చిన ఘటన సోమవారం అనకాపల్లిలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం అనకాపల్లి మండలం కొత్తూరు మేజర్ పంచాయితీ పరిధిలోని దేవినగర్లో ఒకే కుటుంబానికి చెందిన ఒకే ఇంటిలో పక్క పక్క పోర్షన్లలో నివాసం ఉంటున్న అత్తా కోడళ్ళు కుటుంబ కలహాల నేపథ్యంలో గొడవపడి అత్త ఈగల సింహాచలమ్మ(63)ను కోడలు రూప హతమార్చి పరారీలో ఉందన్నారు. ఉదయం 9 గంటలకు ఇంటిలో ఎవరు లేని సమయంలో అత్తా కోడళ్ళు గొడవపడి సమీపంలోని రుబ్బురోలు సన్ని గొడ్డతో నుదుటిపై కొట్టి హత మార్చినట్లు కోడలు వీధిలో కేకలు వేసిందని స్థానికులు తెలిపారని అన్నారు. 114/2024గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ శంకరరావు తెలిపారు.

## సమరసత సేవా పౌండేషన్ మండల కన్వీనర్‌గా ముత్తా గోవిందరావు నియామకం



ఎస్.రాయవరం, మార్చి 11, ప్రభాతవార్త

సమరసత సేవ పౌండేషన్ మండల కన్వీనర్‌గా ముత్తా గోవిందరావును నియమించినట్లు ఉత్తరాంధ్ర జోనల్ ధర్మప్రచారక్ ఆడారి గంగాధర్ తెలిపారు. సోమవారం ఉద యం అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం, పరవాడపాలెం గ్రామంలో జరిగిన జిల్లా సమావేశంలో ఈ మేరకు రాష్ట్ర ప్రముఖ్ కొండారెడ్డి, జిల్లా సంయోజక్ చంద్రమాల కొండయ్యల సమక్షంలో పౌండేషన్ కండువా కప్పి మండల కన్వీనర్ బాధ్యత లను అప్పగించారు. మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామ ధార్మిక సమితులు ఏర్పాటు చేసి హిందూ ధర్మ పరిరక్షణకు పౌండేషన్ ఆశయాలను నెరవేర్చేదిశగా కృషి చేస్తానని గోవిందరావు తెలిపారు. జిల్లా సహపరియోజక్ ప్రముఖ్ అర్చకులు పిల్లి శ్రీరాములు, జిల్లా మహిళా కన్వీనర్ పోతు రంగారావు, పాయకరావుపేట ఖండ ధర్మప్రచారక్ కట్టా వీరబాబు గెడ్డపాలెం గ్రామధార్మిక సమితి కన్వీనర్ బత్తుల వీరభూషణం పాల్గొన్నారు.

### కుంకుపూడి భవాని వైఫ్ ఆఫ్ కుంకుపూడి వెంకటరమణ కుటుంబానికి

## టిడిపి బ్యూరో సభ్యురాలు అనిత పరామర్శ

నర్సీపట్నం, మార్చి 11, ప్రభాతవార్త



సోమవారం ఉదయం కొడవటిపూడి గ్రామానికి చెందిన కుంకుపూడి భవాని వైఫ్ ఆఫ్ కుంకుపూడి వెంకటరమణ గ్యాస్ పేలి గాయాలతో మరణించిన విషయం తెలిసినదే. అది తెలుసుకున్న వెంటనే కుటుంబ సభ్యుల్ని పరామర్శించడానికి టిడిపి బ్యూరో సభ్యురాలు అనిత వచ్చారు. నేను ఈ సంఘటన గురించి తెలుసుకున్నానని విని చాలా బాధపడ్డానని మీకు, మీ కుటుంబ సభ్యులకు నా సంతాపం తెలియజేస్తున్నానని కుటుంబ సభ్యులను పరామర్శించి అనుమానాస్పద మృతిపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోసూర్ అపరవ్, ఎంపిటిసి యలమచలి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 21వార్డులో టిడిపిని వీడి వైసిపిలో చేరికలు

బొబ్బిలి:మార్చి11ప్రభాతవార్త



బొబ్బిలి పురపాలక సంఘం 21వార్డు ఇందిరమ్మకాలనీలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణరావు, వార్డు ఇన్‌చార్జి చంద్రపూడి రమేష్ ఆద్వర్యంలో సమారు 45 కుటుంబాలు ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పల నాయుడు చేతులు మీదుగా పార్టీ కండువా కప్పి సాధరంగా స్వాగతిం చారు. పార్టీలో చేరిన కార్యకర్త లు మాట్లాడు తూ సింఎం జగన్‌మోనరెడ్డి చేసిన అభివృద్దిని చూసి పార్టీకి వచ్చామని తెలియజేసారు. గత 4నర సంత్సరాలు ప్రభుత్వం ఇందిరమ్మ కాలనీకు చేసిన అభివృద్ధి చూడడండి దానిని ఏప్రభుత్వం ద్వారా కాలనీకు ఇంతఅభివృద్ధి జరిగిందోఅని ఎమ్మెల్యే అన్నారు.రాబోవు ఎన్నికల్లో మీరు వైఎస్ఆర్ పార్టీ గెలుపు నకు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ జేసిఎస్ కన్వీనర్ శంబంగి వేణుగోపాలనాయుడు, వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణారావు, పట్టణపార్టీ అధ్యక్షులు చోడిగంజిరమేస్‌నాయుడువైసిపి కౌన్సిలర్లు కార్యకర్తలు కానీ ఓటర్లు పాల్గొన్నారు.

# ట్రాంగ్ రూం జిల్లాకలెక్టర్ పరిశీలన

బొబ్బిలి:మార్చి11ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి బొబ్బిలి ఎన్నికలసామగ్రి పంపిణీ రూం, బంద్రపరుచు గదులు స్థానిక ఆర్‌డిఓ ఆఫీసు నందు పరిశీలించారు. అనంతరం మెట్టవలస పాఠశాలో 88,89, 90 భూత్‌లను పరిశీలించారు.అక్కడ బాత్ రూంలోపనులు పూర్తికాలేదని అక్కడ ఉన్న ఉపాద్యాయులను అడిగి తెలుసు కొన్నా రూములకు లైటింగ్ తదితర అంశాలను పరిశీలించారు.వీటిని వెంటనే తక్షణ చర్యలుతీసుకొవాలని ఆర్‌డిఓకు ఆదేశించారు.ఎన్నికలు అబ్బర్వర్ కోసం రైల్వే గెస్ట్‌హౌస్ పరిశీలించారు.ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ సాయిశ్రీ,తాహశీల్దార్ త్రినాధరావునాయుడు ,ఎన్నికల డిటి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిలిలోపలు అభివృద్దిపథకాలకు భూమిపూజ

బొబ్బిలి:మార్చి:11ప్రభాతవార్త



బొబ్బిలిలో ఇందిరమ్మ కాలనీలో హీరా కంపెనీ వారు ఆర్థిక సహకారంతో 40 లక్షలరూపాయల వ్య యంతో నూతనంగా ర్మిం చనున్న కమ్యూనిటీ భవనం కు భూమిపూజ ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో హీరా కంపెనీ ప్రతినిధులు,మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణా రావు, శంబంగి వేనుగోపాలనాయుడు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిచంద్రంపూడి రమేష్, తదిరులు పాల్గొన్నారు .పాతబొబ్బిలిలో సిసిరోడ్డునిర్మాణంకు వార్డు కౌన్సిలర్ చోడిగంజిరమేష్‌నాయుడు, రాములు, చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు ,ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు భూమిపూజ చేసారు. పట్టణపరిదిలో మెయిన్ రోడ్డు బ్రిడ్జి సుందరీకరణంకు భూమిపూజ చేసారు.వీరితో కమీనర్ రామలక్ష్మి పాల్గొన్నారు.

# కలవరాయి ,అలజంగి నూతన భవనాలు ప్రారంభం

బొబ్బిలి:మార్చి11ప్రభాతవార్త



మండలంలో కలవరాయి గ్రామంలో సచివాల యం, రైతుభరోసా కేంద్రం ప్రారంభించారు .ఈకార్యక్రమంలో ఎమ్మె ల్యే శంబంగి వెంకటచిన ప్పలనా యుడు,ఎంపిపి శంబంగి లక్ష్మివేణు గోపాలనాయుడు, జెడ్పీటీసి సంకిలిశాంత కుమారి ,కలరాయి సర్పంచ్ బొత్స నటరాజ్, ఆద్వర్య ంలో నూతన భవనా లు ప్రారంభించారు.అలజంగి గ్రామంలో రైతుబరోసాకేంద్రం ప్రారం భించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిద అభివృద్ధి జరిగిందటే వైఎస్ ఆర్‌పార్టీద్వారా జరిగిందిఅనిఅన్నారు. 4నర సంవత్సరాలులో మన గ్రామ పట్టణాలు అభివృద్ది జరిగింది మీరే చూడడండి అనిన్నారు. గ్రామ సచివాలయాలు , రైతు భరోసాకేంద్రాలు ద్వారా ప్రజలకు అన్నివిధాలు సౌకర్యాలు జరిగాయని అన్నా రు. మళ్ళీ అధికారం లోకివస్తే గ్రామాలను సర్వ తోముఖంగా తీర్చిదిద్దుతామని అన్నారు .ఈకార్యా క్రమంలో మండలపార్టీ కన్వీనర్ఉత్తరావిల్లి అప్పలనాయుడు, తమ్మిరెడ్డిదామోదరరావు, వ్యవసాయిశాఖ ఏడి మజ్జి శ్యామ్‌సుందర్, ఎంపిడిఓ రవికుమార్ ,పంచాయితీ కార్యదర్శి సతీష్‌గోపాల్ పాల్గొన్నారు.

# కొత్త ఓటర్లుతో చర్చావేదిక

బొబ్బిలి:మార్చి 11ప్రభాతవార్త

కొత్తఓటర్లుకోసం మైఫస్ట్ ఓటు ఫర్ ఏపి పేరుతో లోకభంధు రెసిడెన్సీలో చర్చా సమావేశం తెలుగుదేశం అబ్యర్ది బేబినాయన అద్వర్యంలో సోమవారం జరిగింది. నియోజకవర్గ సమస్యలు పైపలువురు యువ ఓటర్లు లేవనెత్తారు. ప్రధణంగా భొబ్బిలిలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలు లేకపోవడం తీవ్ర అన్నాయం అన్నారు. తెలుగుదేశం అధికారం లోకివచ్చిన వెంటనే వాటిని ఏర్పాటు చేయడానికి కృషిచేస్తామన్నారు. యువతకు ఉద్యోగ ఆవకాశాలు పై ప్రశ్నించగా గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమలు ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించి పెట్టుబడులు పెట్టేఅందుకు ప్రభుత్వ పరంగాతగిన రాయితీలు ఇప్పించి పరిశ్రమలు ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. చదువు కొన్న యువత ఇతర ప్రాంతాలకు వెల్లకుండా పరిశ్రమలలో ఉద్యోగ ఆవకాశాలు కల్పిస్తామన్నారు. మీ ఓటే ఒక వజ్రాయిధంగా వినియోగించి యోగ్యులను ఎన్నికొని దద్వారా మీరు మీప్రాంతాలను అభివృద్ది చేసుకొవడానికి మీ ఓటును వినియోగించండని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రోఫిషనల్ వింగ్ అద్యక్షురాలు తేజస్వని , జోన్ఓన్ ప్రెసిడెంట్ ఆవాలు సతీస్, తెలుగుయువత సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలదే పై చేయి కావాలి : విశాఖ ఎంపి అభ్యర్థి

శృంగవరపుకోట, మార్చి 11 ప్రభాతవార్త



అన్ని రంగాల్లో మహిళలదే పై చేయి కావాలని మంత్రి బొత్స సతీమణీ, విశాఖ పార్లమెంటు నియోజక వర్గ వైసిపి ఎంపి అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి తెలిపారు. సోమవారం ఎస్. కోటలోని శిరికి రిసార్ట్స్‌లో ఎస్.కోట నియోజకవర్గ మహిళ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొత్స ఝాన్సీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళల కీర్తి ప్రతిష్టలను ముందుకు తీసుకెళుతున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. పదువులు, ఉద్యోగాల్లో యాభైశాతం మహిళలకు కేటాయిస్తున్నారని, అమ్మఒడి, ఆసరా, చేయూత వంటి పథకాలు కూడా మహిళలకు వైసిపి ప్రభుత్వం అందిస్తుందని ఆమె తెలిపారు. మహిళా సాధికారత దిశగానే సీఎం జగనన్న పథకాలు కొనసాగిస్తున్నారని వైసిపి ప్రభుత్వాన్ని మళ్ళీ గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో కల్లబొల్లి కబుర్లు చెప్పడం, మాటతపపడం చేస్తున్న చంద్రబాబునాయుడుకి బుద్ది చెప్పాలని, స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి చేసిన మంచిని ప్రజలకు వివరించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే జగనన్నను మరోకసారి గెలిపిస్తాయని అందుకు మహిళలు ముందుండి వైసిపి విజయానికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఎస్.కోట నియకవర్గం నాకు ఎంతో ఇష్టమని ఝాన్సీ అన్నారు. జడ్పీ చైర్మన్‌గా ఉన్నప్పుడు ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావును కూడా గెలిపించాలని ఆమె కోరారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళల ద్వారానే కుటుంబాలు బాగుపడతాయనే తపనతో సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని, వైసిపి ప్రభుత్వానికి మరోసారి మహిళలు ఓట్లు వేసి గెలిపించాలని తెలిపారు. ఎంపి అభ్యర్ధి ఝాన్సీలక్ష్మిని 30 వేల మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముందుగా పట్టణంలో దేవిబొమ్మ జంక్షన్‌లో దుర్గాదేవి ఆలయంలో బొత్సఝాన్సీ లక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి పార్టీ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, డీసీసీబీ చైర్మన్ వేచలపు చిన రామునాయుడు, నియోజకవ ర్గంలో ఉన్న అయిదు మండలాల పలువురు ఎంపిపి, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షుడు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న జనసైనికులు

మెంటాడ, మార్చి 11 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గత కొద్ది రోజులు క్రితం దేశభక్తుల చిరంజీవి పురిల్లు పూర్తిగా కాలిపోవడం వల్ల సర్వం కోల్పోయి నడిరోడ్డు మీద పడిన వారిని జనసైనికులకు హృదయం కలిచివేసి చిరు సాయం అందజేశారు. సాయం అందుకున్న దేశభక్తుల చిరంజీవి ఆనందపరుస్తూ మీ మేలును మరిచిపోలేనని కృతజ్ఞతలు తెలిపారు. జనసైనికులు ఎదుట చేతులు కలిపి ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మండల జనసైనికు అధ్యక్షుడు సబ్బవరపు రాజశేఖర్, దేవుడుబాబు, శేఖర్, సురేష్, శ్రీను, సతీష్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు పేకాట రాయుళ్ళు అరెస్టు

రామభద్రపురం, మార్చి 11 ప్రభాతవార్త



మండల పరిధిలోని చందాపురం శివారు తోటల్లో పేకాట ఆడుతునన నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్.ఐ జ్ఞాన ప్రసాద్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.18,100 స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, నాటుసారా దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడిలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి కేజీబివి ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ : ప్రిన్సిపాల్

కురుపాం, మార్చి 11 ప్రభాతవార్త



2024-25 విద్యా సంవత్సరంలో కురుపాం కస్తూరిభాయి బాలికల విద్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆసక్తిగల విద్యార్థులు మార్చి 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఐ కిరణ్‌కుమారి కోరారు. సోమవారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ ఈ విద్యా సంవతసరంలో ఆరోతరగతి 40 సీట్లు, ఏడోతరగతి ఒకసీటు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిపి 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు. ఏప్రిల్ 11 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు విద్యార్థులు తల్లిదండ్రులు ఆధార్ కార్డులు, రేషన్‌కార్డు, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల వివరాలు, అభ్యర్థి పాస్ ఫోటో మొబైల్ నెంబర్ తప్పనిసరి ఆమె అన్నారు. మరిన్ని వివరాలు కోసం పాఠశాలల పని వేళలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలోపు నేరుగా సంప్రదించవచ్చునన్నారు.

# ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు : ఎమ్మెల్యే

గజపతినగరం, మార్చి 11 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అన్ని రకాలైన ప్రభుత్వ సేవలు తమ ప్రభుత్వం అందుబాటులో తీసుకొచ్చిందని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. సోమవారం ఆయన మండలంలోని పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో బిజీబిజీగా గడిపారు. కొణిశలో వెల్నెస్ సెంటర్, పురిటిపెంటలో వెల్నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రం, లోగిశ గ్రామంలో వెల్నెస్ సెంటర్ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయం, రైతుభరోసా, వెల్నెస్ కేంద్రాలు ఇలా అన్నీ సేవలు గ్రామాల్లోనే లభించడంతో ప్రజలకు వ్యయప్రయాసలు గ్గాయన్నారు. తమ సొంత గ్రామాల్లోనే తమ పనులు చేసుకునే ఆద్భుత అవకాశం ఈ వ్యవస్థలు ఏర్పాటు ద్వారా తమ ప్రభుత్వం కల్పించిందన్నారు. గాంధీజీ కలలు గనన గ్రామ స్వరాజ్యాన్ని జగన్మోహన్‌రెడ్డి సాకారం చేశారన్నారు. మరో ఐదు వేళ్ళపాటు మరిన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా జరగాలంటే, మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావాల ఇసన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గార తవుడు, మాజీ జడ్పీటీసీ మక్కువ శ్రీధర్, ఎమ్మెల్యే తనయుడు బొత్స గురునాయుడు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, సర్పంచ్‌లు ఎస్.విజయలక్ష్మి, కొండ్రోతు అనూష, బెల్లాన త్రినాథరావు, ఎంపిటిసిలు మండల సూర్యకళ, రేగలత, ఉప సర్పంచ్‌లు మండల సురేష్, కర్రి రామునాయుడు, కర్రి నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

# నీటి కాసుల వ్యాధి నిర్ధారణ నేత్ర పరీక్షలు

పార్వతీపురం, మార్చి 11 ప్రభాతవార్త



అంతర్జాతీయ గ్లకోమ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 10వ తేదీ నుంచి 16 తేదీ వరకు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్న కంటి చూపు కోల్పోకుండా వ్యాధి నిర్ధారణ పరీక్షలు, అవగాహన సదస్సులు, సమావేశాలు, ర్యాలీఉల, ఉచిత చికిత్సలలో భాగంగా మన్యం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య విభాగం వారు జిలా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు, దృష్టి దోషం పరీక్షలు చేసి వ్యాధి ఉన్నప్పటికీ మందులు పంపిణీ చేసి సలహాలు సూచనలు ఇచ్చారు. సోమవారం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి డాక్టర్ నగేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోగులకు నేత్ర వైద్యులు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ శ్యామల, డాక్టర్ సుకుమార్‌బాబు, నేత్ర వైద్య అధికారి శ్రీనివాసరావు, నేత్ర పరీక్షలు నిర్వహించగా రోగులకు అంధత్వంపై అవగాహన కల్పించి అది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సుకుమార్ బాబు, డాక్టర్ నగేష్‌రెడ్డి తెలిపారు.

# అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బైకుర్యాలీ

పార్వతీపురం, మార్చి 11 ప్రభాతవార్త



అగ్రిగోల్డ్ బాధతుల సమస్యలు తీర్చటంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువైందని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈ వి నాయుడు ఆరోపించారు. అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ జెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పార్వఈపురం మన్యం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మార్కెట్ యార్డ్ నుంచి బెలగాం శివారు వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 10,20 వేల రూపాయల లోపు డిపాజిట్ దారులందరికీ న్యాయం చేస్తానని, ఆరు నెలల్లో బాధతులందరికీ పూర్తి న్యాయం చేస్తానని తన పాదయాత్రలోను, ఎన్నికల ప్రచారంలో ప్రతీ నియోజకవర్గంలో మాట ఇచ్చి ఈ రార్ట్రష్టంలో ఉన్న 20 లక్షల మంది బాదిత కుటుంబాలతో ఓట్లు వేయించుకుని గద్ద నెకాని, ఐదు సంవతసరాలుగా అగ్రిగోల్డ్ బాధితులకు ఎటువంటి న్యాయం జరగకపోవడం బాధకరమన్నారు. ఇప్పటి వరకు రూ.906 కోట్లు మాత్రమే రూ.20 వేల లోపు చెల్లించిన బాదితులకు నగదు జమ చేశారని ఇంకా రూ.3,080 కోట్లు మరో 20 లక్షల మందించి అందాల్సి ఉందన్నారు. ఇకనైక అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కష్టమర్స అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, కోశాధికారి సాలాపు అనంతరావు, ఆర్.ఆదినారాయణ, వై.గోవింద, వై.శ్రీను, కె.సత్యారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నవజీవన్ ద్వారా రెయిన్‌బో హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

సాలూరు, మార్చి 11 ప్రభాతవార్త



సాలూరు పట్టణ ప్రభుత్వ జిజే కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్స్ హాస్టల్ మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు (శాంతి) ఐఆర్డీఎస్ అధ్యక్షురాలు చిక్కాల స్వాతిశ్రీ ఆధ్వర్యంలో విశాఖపట్నం రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పటల్ సౌజన్యంతో డాక్టర్ సరోజన వడ్లపల్లి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం ఉదయం నిర్వహించిన వైద్య శిబిరంలో అన్ని విభాగాలకు చెందిన వైద్యులు సుమారు 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అంతేకాకుండా రోగులు పరీక్షించిన తరువాత వారికి అవసరమైన మందులు ఉచితంగా అందించారు. అంతేకాకుండా అనారోగ్యవంతమైన వారికి అవసరమైన ఆపరేషన్లు అవసరమైతే ఈ ఉచిత వైద్య శిబిరంలో కన్సొలెంట్ ప్రిడియాటిషన్ డాక్టర్ సాయి అఖిల్, సిబ్బంది శంకర్, రాంబాబు, జీవన్ హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# నగరంలోనే తొలి ఐటి సాఫ్ట్‌వేర్ కంపెనీ

విజయనగరం అర్బన్, మార్చి 11 ప్రభాతవార్త



నగరంలో ఏర్పాటైన తొలి ఐటిసాఫ్ట్‌వేర్ కంపెనీ దిగ్విజయంగా కొనసాగుతండటం ఎంతో ఆనందంగా ఉందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. 14వ డివిజన్ కొత్తపేట కుమ్మరివీధి ప్రాంతంలో దృశ్య ఏఐల్యాబ్స్ అనే పేరుతో అర్టిఫిషియల్ ఇంటిజెన్స్ కంపెనీ 2019లో ప్రారంభమైంది. ఈ ఐటి కంపెనీకి సీఈఓగా శ్రావణ్ వ్యవహరిస్తున్నారు. నగరంలో ఐటీ కంపెనీ ఏర్పాటుతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సూచనలు సలహాలతో శ్రావణ్ సీఈఓగా ఐటి కంపెనీని ప్రారంభించారు. విజయనగరంలోనే విద్యాభ్యాసం చేసిన ఆయన ఉన్నత విద్యను అభ్యసించి తదుపరి సొంతంగా ఐటి కంపెనీ నెలకొల్పాలని యోచించారు. అయితే అందుకు తగిన ప్రాంతం కోసం ప్రయత్నిస్తున్నన్న సమయంలో కోలగట్ల వీరభద్రస్వామి సలహ మేరకు తన సొంత ఊరిలోనే ఊటి కంపెనీ ఏర్పాటు చేసేందుకు శ్రావన్ నిర్ణయించారు. దీంతో 17వ నెంబర్ సచివాలయం ఎదురుగా ఉన్న భవనంలో తొలుత మంది మంది సిబ్బందితో ఐటి కంపెనీని ప్రారంభించారు. నూతన ఆవిష్కరణలతో ,ఉన్నత సంస్థలను ఏరాపటు చేసి ఔత్సాహికులకు తమ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కంపెనీ సీఈఓ శ్రావణ్ మాట్లాడుతూ తాను విజయనగరంలోనే చదువుకుని ఉన్నత విద్యనభ్యసించి తరువాత బెంగుళూరు, వైజాగ్, హైదరాబాద్ వంటి ప్రాంతాలలో ఐటీ కంపెనీ పెట్టేందుకు స్థలాన్ని చూస్తున్న సమయంలో కోలగట్ల వీరభద్రస్వామి ప్రోత్సాహంతో నగరంలోనే కంపెనీ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామన్నారు. అనాటి నుంచి నేటి వరకు సిబ్బందనిఇ పెంచుతూ ఇతర సంస్థల ప్రోత్సహంతో ముందుకు సాగుతున్నానన్నారు. ప్రస్తుతం మూడు షిఫ్టలలో 60 మంది సిబ్బందితో ఆశాజనకంగా కంపెనీ వ్యవహారాలు సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి.వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

గజపతినగరం, మార్చి 11 ప్రభాతవార్త



స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయున్న స్ట్రాంగ్ రూమ్‌లను పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సోమవారం పరిశీలించారు. ముందుగా ఆమె గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఇక్కడున్న స్ట్రాంగ్ రూమ్‌లను, పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తూ పోలింగ్ కేంద్రాల్లో ఉండాల్సిన వసతులను తనిఖీ చేశారు. తాగునీరు, విద్యుత్, మరుగుఒడ్లు, నేమ్‌బోర్డులు, ర్యాంపులను పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్‌కు అవసరమైన కౌంటర్లు, పార్కింగ్, ఇతర ఏర్పాట్లపై నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యకళతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల మౌళిక వసతులు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా రిసెప్షన్ సెంటర్‌కు తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. వీడియో రికార్డింగ్ చేసేందుకు అవసరమైన వీడియో గ్రాఫర్లను నియమించాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ సిబ్బందికి అన్ని విదాల శిక్షణ పూర్తి చేయాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లు, విఆర్ఒలు, ఎన్‌సిసి సిబ్బందికి కూడా తగిన శిక్షణ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట విజయనగరం ఆర్డీఒ ఎం.వి.సూర్యకళ, స్థానిక తహశీల్దార్ పి.రమేష్, ఉప తహశీల్దార్ సత్యనారాయణ, సీనియర్ సహాయకులు వి.మురళి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 16వ తేదీన జాతీయ లోక్‌అదాలత్ : జిల్లా ప్రధాన న్యాయమూర్తి

విజయనగరం అర్బన్, మార్చి 11 ప్రభాతవార్త



విజయనగరం, పార్వతీపురం మన్యం ఉమ్మడి జిల్లాలో ఈ నెల 16వ తేదీన జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని జిల్లా ప్రదాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో బ్యాంకులకు సంబందించిన కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు సెక్షన్ 138 ఎస్ఐ యాక్ట్‌కు సంబందించి కేసులు, ఎక్సైజ్ కేసులు, మోటారు ప్రమాద బీమా కేసులు, దితరులు పరిష్కరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. 16వ తేదీన ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి బి..హెచ్.వి లక్ష్మీకుమారి తదతరులు పాల్గొన్నారు.

# భవిష్య నిధి పింఛన్ 7500కి పెంచాలని కోరుతూ దర్నా

గరివిడి, మార్చి 11 ప్రభాతవార్త



ఉద్యోగుల భవిష్య నిధి కనీసం పింఛన్ 7500కి పెంచాలని కోరుతూ నేషనల్ యాజిటేషన్ కమిటీ పిలుపు మేరకు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఈపీఎఫ్ సంఘం ప్రతినిధులు దర్నా చేపట్టారు. దర్నాలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ధ్వజమెత్తారు. మోడీ సర్కార్ ఈపిఎఫ్ పింఛన్ దారులతో ఆటలాడుకుంటుందని ఆక్షేపించారు. కనీసం పింఛన్ 7500కి పెంచాలని పలుమార్లు విన్నివించినా కేంద్ర కార్మికశాఖలో చలనం లేకపోవడం దారుణమని వారు మండి పడ్డారు. కనీసం పింఛన్ 7500ని పెంచడంతో పాటు కరువు భత్యం ఇవ్వాలని, ఉచిత వైద్యం అందివ్వాలని నిరసన కార్లుఉ కోరారు. కేంద్రప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆందోళనకారులైన పింఛన్ లబ్దిదారులు పెద్ద ఎత్తున చేసిన నినాదాలు కార్యాలయ ప్రాంగణంలో మారోమ్రగాయి. నిరసనలో ఈపిఎఫ్ సంఘ ప్రతినిదులు అంబళ్ల గౌరినాయుడు, జె.విశ్వనాథరాజు, ఒ.ఎస్.ఎస్.మూర్తి, షేక్ సలీం, తాళ్ళపూడి సత్యం, శనపతి రమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గరివిడి ఉప తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు.

# జ్యోతిష్య వాస్తురత్న అవార్డును అందుకున్న రామారావు

శృంగవరపుకోట, మార్చి 11 ప్రభాతవార్త



పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం, నాంపల్లి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన పురస్కారాల ప్రదానం కార్యక్రమంలో విజయనగరం జిల్లా ఎస్.కోటకు చెందిన దృవ రామారావు (గొల్లురాము) జ్యోతిష్య రంగంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తింపుగా ఆయనకు జ్యోతష్య వాస్తురత్న అవార్డును అందజేశారు. ఈ అవార్డును ఎస్ఎన్ లైఫ్ ఆస్ట్రా, ప్రైవేటు అర్బన్, అస్ట్రాలజీ రీసెర్చి సెంటర్ వ్యవస్థాపకులు జ్యోతిష్య బ్రహ్మ డాక్టర్ నరసింహస్వామి చేతుల మీదుగా రామారావుకు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ రమణరావు, అరుణ్‌కుమార్, పసుపులేటి తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ సిగ్నేచర్‌కి రెన్యూవల్

గరుగుబిల్లి, మార్చి 11 ప్రభాతవార్త



మండల పరిధిలో ఉన్న 25 పంచాయతీ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు డజిటల్ సిగ్నేచర్ (డిజిటల్‌కి) సంవత్సరకాలం పూర్తయినందున మళ్ళీ రాబోతున్న ఆర్థిక సంవత్సరానికి వాటిని రెన్యువల్ చేసుకునే కార్యక్రమం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించడమైంది. ఇందుకు సంబందించి నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ నుంచి (ఎన్ఐసి) డేటా ఎంట్రీ ఆపరేటర్స్ (డిఈఒ) జె.శ్రీనివాసరావు2 పి.శ్రీనివాసరావు లు అందుబాటులో ఉన్నందున మండలంలో ఉన్న 25 గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సదరు సేవలను వినియోగించుకుని డిజిటల్‌కిని పునరుద్దరించి కోవాల్సిందిగా మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ, మండల విస్తరణ అధికారి లంక గోపాలరావు తదితరులు కోరారు.

emtpy file:Layout 1 1/1/02 6:09 AM Page 1






# ఉత్తమ నటుడు మర్ఫీ, ఉత్తమ దర్శకుడు నోలన్

96వ అకాడమీ అవార్డులను తాజాగా జ్యూరీ ప్రకటించింది.. ఆస్కార్స్ 2024లో ఊహించిన విధంగా క్రిస్టోఫర్ నోలాస్ 'ఓపెన్ హైమర్' పెద్ద విజయఢంకా మోగించింది.. ఉత్తమ నటుడు, ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ ఒరిజినల్ స్కోర్, ఉత్తమ సినిమాటోగ్రఫీ, ఉత్తమ చలనచిత్ర ఎడిటింగ్‌తోపాటు ఏడు అవార్డులను అందుకుంది.. సిలియన్ మర్ఫీ'రాబర్ట్ డౌనీ జూనియర్ ఈచిత్రంలో వారివారి పాత్రలకు ఉత్తమ నటుడు, ఉత్తమ సహాయ నటుడు విభాగాల్లో అకాడమీ అవార్డును అందుకున్నారు. అదేసమయంలో ఎమిలీబ్లంట్ ఉత్తమ





సహాయ నటి విభాగంలో నామినేట్ అయ్యింది.. ది. హోల్డెవర్స్‌లోపాత్రకు గాన, డావిన్ జాయ్ రాండోల్ఫ్ ఈ విభాగంలో అవార్డులు అందుకున్నారు. సిలియన్‌మర్ఫీ తన భార వైవోన్నే మెక్‌గిన్నిస్‌తో కలిసి 96వ అకాడమీ అవార్డుల వేడకకు హాజరయ్యారు.. 2024 ఆస్కార్ రెడ్‌కార్పెట్ వేదికపై ఆధునిక ప్లీటెడ్ వైట్‌షర్ట్, హై వెయిస్ట్ బ్లాక్ స్ట్రెయిట్ ఫిట్టెడ్ ప్యాంట్, శాటిన్ వాచ్ లాపెల్‌తో టైలర్డ్ బ్లేజర్‌లో తో స్టైల్ ఐకాన్‌ను తలపించారు. రాబర్ట డౌనీ జూనియర్ హైమర్‌లో తన పాత్రకు ఉత్తమ సహాయ నటుడు అకాడమీ అవార్డును గెలుచుకోవటంతో..ఇది తన కెరీర్‌లో మొదటి ఆస్కార్‌గా రికార్డుల కెక్కారు. రాబర్ట్ తన భార్య సుసాన్ డౌనీతో కలిసి రెడ్‌కార్పెట్ పైకి వచ్చారు. ఓపెన్ హైమర్‌లో అత్యుత్తమ నటనకు ఉత్తమ సహాయ నటి విభాగంలో నామినేట్ అయిన ఎమిలీ బ్లంట్, ఆస్కార్ 2024 రెడ్‌కార్పెట్‌లో షియాపరెల్లి నుంచి కస్టమ్ డ్రెస్‌లో కన్పించింది ఆలరించారు. తన భార్త జానన క్రాసిన్స్కతో కలిసి అకామడమీ అవార్డు వేడుకు హాజరయ్యారు. ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో గత ఏడాది ఆర్‌ఆర్‌ఆర్ నాటు నాటు.. అవార్డు కొల్లగొట్టిన సంగతి తెలిసిందే.. 2024 ఆస్కార్స్‌లో ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో 'బార్బీ' సాంగ్, వాటీజ్ ఐ మేడ్ ఫర్' విజయం సాధించింది.బిల్లీ బలిష్ ఈపాటను పాడగా, ఫిన్నియాస్ ఒకానెల్ సాహిత్యం అందించారు.

## ఆద్యంతం ... కనులపండువగా

తాజాగా 96వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం కనుల పండువగా జరిగింది. లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో జరిగిన ఈ వేడుకలో ఓపెన్ హైమర్ సినిమా తన సత్తాచాటుకుంది.. అంతేకాదు ఈసారి అవార్డుల వేదికపై తెలుగు సినిమా ఆర్‌ఆర్‌ఆర్ లోని నాటు నాటు సాంగ్ మెరి


వేదికపై మెరిసిన మన 'నాటు నాటు..'సాంగ్







సింది. విశేషం ఏంటంటే బెస్ట్ ఒరిజినల్ సాంగ్‌ను ప్రకటిం చేందుకు ఇద్దరుఅందాల భామలు అరియానా గ్రాండే, సింథియో ఎరివో స్టేజి పైకి వస్తున్న సమయంలో బిస్ స్క్రీన్‌పై నాటు నాటు..పాట తళుక్కున మెరిసింది.. ఆ పాటలో ఎన్టీఆర్, రామ్ చరణ్ వేసి ఫుల్ ఫేమస్ హుక్ స్టెప్ కన్పించింది.. అందుకు సంబంధించిన వీడియోక్లిప్ ఇపుడు సోషల్ మీడి యాలో తెగ వైరల్ అయ్యింది.. అంతేకాదు ఆర్‌ఆర్‌ఆర్ అఫిషియల్ పేజీ కూడా ఆ వీడియోను ఎక్స్‌లో షేర్ చేసింది.. ఆస్కార్ వేదికపై మరోమారు అంటూ క్యాప్షన్ ఇచ్చి ఫైర్ ఎమోజీలను యాడ్ చేసింది.. దీంతో నెటిజన్లు, ఆర్‌ఆర్‌ఆర్ అభిమానులు తెగ ఖుషీ అయ్యారు..



## 'గామి' విజయం మరిన్ని మంచి చిత్రాలు చేయగలమనే నమ్మకాన్ని ఇచ్చింది: నిర్మాత కార్తీక్ శబరీష్

విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గామి.. విద్యాధర్ కాగిత దర్శకత్వం వహించారు. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించారు. ఈచిత్రంలో చాందనీ చౌదరి హీరోయిన్.. విసెల్యులాయిడ్ సమర్పణలో మార్చి8న ఈచిత్రం విడుదలైఘన విజయం అందుకుంది. ఈ నేపథ్యంలో నిర్మాత కార్తీక్ శబరీష్ మీడియాతో మాట్లాడారు.

**గామి చిత్రానికి వచ్చిన ప్రశంసలు ఎలా అన్పించాయి?**

మా లాంటి కొత్త వారికి సినిమా చేసిన తర్వాత అది విడుదల చేయటమే పెద్ద విజయం. లాంటిది... గామికి అన్ని చోట్ల నుంచి అద్భుతమైన ప్రశంసలు దక్కటం చాలా బాలాన్ని ఇచ్చింది. సినిమా విజయం సాధించటంతో ప్రశంసలు దక్కటం మరిన్ని మంచి చిత్రాలచేయగలమనే నమ్మకాన్ని ఇచ్చింది.. ఈ సందర్భంగా ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు


మరిన్ని మంచి చిత్రాలు చేయగలమనే నమ్మకం కల్గించింది...

**గామి జర్నీ ఎలా మొదలైంది?**

ననేనఉ తమాడ మీడియంలో షోప్రొడ్యూసర్‌గా షార్ట్‌ఫిల్మ్స్‌కి పనిచేసేవాడిని.. అక్కడ చాలా మంది ఎన్నారైలు తమ పేరు చూసుకోవాలనే ఇష్టంతోషార్ట్ ఫిల్మ్స్ నిర్మించేవారు.. ఇలాంటి వారందరిని ఒక్క చోటికే చేర్చి ఒక సినిమా తీస్తే బావుంటుందనే ఆలోచన వచ్చింది.. అలాచేసి చిత్రమే మను. గామి చిత్రానికి కూడా అదే స్ఫూర్తి . అంతకుముందు దర్శకుడు విద్యాధర్‌తో షార్ట్ ఫిల్మ్స్ చేశా. తనతో మంచి అనుబంధం ఉండేది.. కలిసి గామి సినిమా చేయాలని నిర్ణయించుకోవటంతో ఈ జర్నీ మొదలైంది.

**క్రౌడ్ ఫండ్‌తో వచ్చిన నిధులతో ప్రాజెక్టు మొదలుపెట్టేశారా?**

నిజం చెప్పాలంటే క్రౌడ్ ఫండ్ అనౌన్స్ చేసిన తర్వాత మాకు వచ్చిన ఫండ్ చాలా తక్కువ. అయితే ప్రాజెక్టుకు కావాల్సిన మొత్తం ఫండ్ ఉన్నపుడే మొదలుపెట్టాలని భావిస్తే అది జరగదు..ముందు దూకేయాలనే ఓ ధైర్యంతో నెల్లూరులో మొదటి షెడ్యూల్ పూర్తి చేయగలిగాం.. తర్వాత ఏమిటనేది సవాల్... ఈ సమయంలో దర్శకుడు నాగ్‌అశ్విన్ గారు మా వీడియో చూసి కాల్ చేశారు.. మా ఆఫీసుకు వచ్చి మా వర్క్ అంతా చూసి సినిమా గురించిబైట్ ఇచ్చారు.. ఆయన మాట్లాడిన తర్వాత జనాలు కొందరు పెట్టుబడి పెడతామని వచ్చారు.. అసోసియేషన్స్ దొరికాయి.. దాని తర్వాత వర్క్ కాస్త స్మూత్‌గా జరిగింది.

**వి.సెల్యులాయిడ్ వచ్చిన తర్వాత బడ్జెట్‌ను ఇంకాస్త ఎక్స్‌ప్యాండ్ చేశారా?**


విశ్వక్ మార్కెట్ పెరిగిన దగ్గర నుంచి బడ్జెట్ ఎక్స్‌ప్యాండ్ చేయటం మొదలుపెట్టాం. విశ్వక్ సినిమాలు బ్యాక్‌టు బ్యాక్ హిట్ అవ్వటంతో నాకు ధైర్యం వచ్చింది.. విసెల్యులాయిడ్ వచ్చిన తర్వాత మేం సేఫ్ అనే ఫీలింగ్ వచ్చింది... రాజీపడకుండా చేయొచ్చనే ధైర్యం వచ్చింది.

**గామి కథలో మీకు బాగా నచ్చిన పాయింట్?**

గామి..ని ఓ రెండు సినిమాలతో పోల్చటం గమనించాను.. నిజానికి ఆ సినిమాలు స్టార్ట్ కాకముందే గామిని మొదలుపెట్టాం.. క్లైమాక్స్‌లో వచ్చే యూనిక్ పాయింట్ చాలా బావుంది.. దర్శకుడు చెప్పినపుడే చాలా కొత్తగా అన్పించింది.. అది నచ్చేసినిమా చేయాలని నిర్ణయించాం..

**కొత్తగా చేస్తున్న చిత్రాలు?**

ప్రస్తుతం చిరంజీవిగారి విశ్వంభర చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేస్తున్నాను.. అది పూర్తయిన తర్వాత కొత్త సినిమా గురించి ఆలోచిస్తాను.



## దర్శకుడు సూర్య కిరణ్ మృతి

ప్రముఖ దర్శకుడు, బిగ్‌బాస్ 4వ కంటెస్టెంట్ సూర్యకిరణ్ (46) అనారోగ్యం తో కన్నుమూ శారు. జాండిస్ తీవ్రంగా అస్వస్థతకు లోనై మృతి చెందినట్టు తెలిసింది.. చెన్నైలో ఆయన తుది శ్వాస విడిచారు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చూసిన సూర్య కిరణ్ సుమంత్ హీరోగా సత్యం, ధన 51 వంటి చిత్రాలతో విజయాలు అందుకున్నారు. తొలుత సూర్య కిరణ్ తన కెరీర్ ను మాస్టర్ సురేష్ అనే స్క్రీన్ నేమ్‌తో బాలనటుడిగా రంగప్రవేశం చేశారు.. ఆ తర్వాత సినిమాలకు దర్శకత్వం వహించాలనే కలను సాకారం చేసుకున్నారు. ఆయన దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'సత్యం' బ్లాక్ బస్టర్ అందుకుంది.. అప్పటి మేటి కథానాయిక కళ్యాణిని సూర్యకిరణ్ వివాహం చేసుకు న్నారు. ఆ తర్వాత విడిపోయారు.. సూర్య కిరణ్ బిగ్‌బాస్ తెలుగు సీజన్4లో పాల్గొ న్నారు. సూర్య కిరణ్ మృతిపట్ల పలువురు ఇండస్ట్రీ ప్రము ఖులు సంతాపం తెలిపారు.



## 'షరతులు వర్తిస్తాయి' లిరికల్ సాంగ్ రిలీజ్



చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి... కుమారస్వామి దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 15న రిలీజ్ కానుంది.. సోమవారం ఈచిత్రం తురుమై వచ్చేయ్.. అనే లిరికల్ సాంగ్‌ను బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతులమీదుగా విడుదల చేశారు.. కంటెంట్ ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు.. కరీంనగర్ నేపథ్యంగా సినిమా చేయటం సంతోషకరమని అన్నారు. తెలంగాణ నేపథ్యంగా మరినినన సినిమాలు రావాలని ఆశిస్తున్నానని అన్నారు.. హీరోచైతన్యరావ్, దర్శకుడు కుమారస్వామి తదితరులు మాట్లాడారు.

## ఇది శాశ్వతంగా నిలిచిపోతుంది: విశ్వక్‌సేన్



నేటితరంతోపాటు అందరికీ అర్థమయ్యేలా సంపూర్ణ భగవద్గీత తాత్పరనం చాలా అద్భుతంగా రికార్డు చేసిన ఆర్పీ పట్నాయక్‌గారికి ధన్యవాదాలు అని హీరో విశ్వక్‌సేన్.. ఇది చాలా గొప్ప కార్యమని, శాశ్వతంగా నిలిచిపోతుందని అన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీపట్నాయక్ రికార్డుచేసిన సంపూర్ణ భగవద్గీత తాత్పర్యంలోని విశ్వరూప దర్శనం అధ్యాయంను విశ్వక్‌సేన్ లాంచ్ చేశారు.

## 'ఫ్యామిలీ స్టార్'

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న క్రేజీ ఫిల్మ్ ఫ్యామిలీ స్టార్. ఈసినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈసినిమాను శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని పరశరామ్ పెట్ల తీర్చిదిద్దుతున్నారు. క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఏప్రిల్ 5న ఈచిత్రం విడుదల కానుంది. వచ్చా..వచ్చా. అనే లిరికల్‌సాంగ్‌ను మంగళవారం విడుదల చేయనున్నట్టు తెలిపారు..



## 'జయం' ఫస్ట్‌లుక్ లాంచ్

స్రవంతి సినిమా పతాకంపై కంటూరురవికుమార్ చౌదరి నిర్మాతగా, జి,.కిరణ్‌కుమార్ దర్శ కత్వంలో సత్య మేరుగు దీపిక జంటగా రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ జయం... ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈసందర్భంగా యూనిట్ పోస్టర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమానికి నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, పీపుల్స్ మీడియా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీధర్, నిర్మాత తుమ్మలపల్లి రామసత్య నారాయణముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు కార్యక్రమంలో చిత్ర దర్శకుడు కిరణ్‌కుమార్, నటీనటులు ప్రసంగించారు.



## 'చరిత్రను తెరపైకి తీసుకురావాలనే ప్రయత్నమిది'



బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్‌దేశ్ పాండే నటీనటులుగా సమీర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో రూపొందిన చిత్రం రజాకార్.. గూడూరు సత్యనారాయణరెడ్డి నిర్మిస్తున్నారు. ఈచిత్రం మార్చి 15న దక్షిణాది భాషల్లో విడుదల కానుంది.. ఈచిత్రానికి సంబంధించిన విశేషాలను దర్శకుడు సత్యనారాయణ తెలిపారు. ఆయన మాటల్లోనే.. చరిత్ర ఆధారంగా ఈచిత్రానిన తీశాను.. మనజీవిత చరిత్రను ఉన్నది ఉన్నట్టుగా తీశాం.. అలాంటి సినిమాకు , అలాంటి చరిత్రకు రేటింగ్ ఇవ్వటం కరెక్ట్ కాదనిపించింది.. అందుకే రేటింగ్స్ ఇవ్వొద్దు అన్నారు.. సినిమా నచ్చలేదని, దర్శకుడు బాగా చేయలేదని విమర్శించే హక్కు అందరికీ ఉంటుంది. చిన్నతనం నుంచి నాకు సినిమాలంటే పిచ్చి. పైగా మన చరిత్రను చెప్పాలని కోరిక ఉండేది..నాకు ఈ నిర్మాతతో పదేళ్ల నుంచి పరిచయం ఉంది. కానీ ఆయనకు సినిమాల్లోకి రావాలనే కోరిక లేదు. కానీ కొన్నేళ్లుగా మంచి సినిమా తీయాలని చరిత్రలో నిలిచిపోవాలనే సినిమా తీయాలని అన్నారు. రజాకార్ సినిమాచేద్దామని అన్నాను.. ఆయన కూడ ఓకే అన్నారు. బడ్జెట్ సెట్ అవ్వదేమో అనుకున్నా... కానీ ఆయనే పట్టుబట్టి తీద్దామని అన్నారు. అలా రజాకార్ మొదలైంది. ఇందులోచరిత్రను చూపించాను.. మన చరిత్ర చెప్పాలనుకున్నాను. తెరపైకి తీసుకొచ్చాను. రేపు సినిమా చూశాక అది కాంట్రవర్సీ కాదని అందరికీ అర్థమవుతుంది. సెన్సార్ నుంచి ఎలాంటిఅభ్యంతరాలు రాలేదు.. 1947 ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్17 వరకు జరిగిన ఘటనలను ఇందులో చూపించాం..

## 'రెడ్ పిన్' అసలు కథ..

ఆస్కార్స్ అవార్డుల్లో జరిగిన వింత ఆసక్తి కరంగా మారింది..ఈ వేదికపై స్టార్ సెలబ్రిటీలు రెడ్‌పిన్‌లను ఎందుకు ధరించారు? అనేదిచర్చనీయాంశంగా మారిం ది.. దీని వెనుక ఉన్న అసలు సంగతి ఇలా ఉంది. సంఘీభావం తెలపటం ద్వారా మారణహోమాన్ని ఆపటం.. అనే దాన్నిస్టార్లు ఎంచుకున్న విధానం ఆశ్చర్యం కల్గించింది.. బిల్లీ ఎలిష్, ఫిన్నియాస్, మార్క్ రుఫెలో, అవా డు వేర్నే, రామీ



యూసఫ్ సహా చాలా మంది ప్రముఖులు ఈ అవార్డుల వేడుకలో రెడ్ పిన్‌లను బ్రేజర్‌కు ధరించి రెడ్‌కార్పెట్‌పైకి వచ్చారు. ఈ పిన్స్ బ్లాక్ హార్ట్‌తో ఉన్న సిల్హౌట్‌ను కలిగియున్నాయి. ఈ ప్రదర్శన దేని కోసం అంటూ అభిమానుల్లో ఒకింత ప్రశ్నలు రేకెత్తాయి.. అయితే ఈవిషయంపై ఫూర్ థింగ్స్ నటుడు రామీ యూసఫ్ ఓ ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. ఇప్పటికీ కొనసాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ వివాదంలో తక్షణం శాశ్వత కాల్పుల విరమణ కోసం పిలుపునిచ్చేందుకు ఈ ప్రదర్శన అని అన్నారు. పాలస్తీన ప్రజలకు భద్రత, న్యాయం, శాశ్వత శాంతి ఆవశ్యకతను నొక్కిచెబుతూ, గాజాలో శాంతిని కోరుతూ క్రియేటివ్ విభాగం ఇలా చొరవ చూపిందని ఆయన పేర్కొన్నారు.

## 'ది గోట్ లైఫ్' ట్రైలర్

మలయాళ స్టార్ హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ నటించిన తాజా చిత్రం 'ది గోట్ లైఫ్'. ( ఆడు జీవితం) ఈసినిమా ఈ నెల 28న పాన్‌ఇండియా స్థాయిలో మలయాళంతోపాటు తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది.. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా దర్శకుడు బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని మలయాళ చిత్ర పరిశ్రమ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది.. సోమవారం ఈ సినిమాట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు బ్లెస్సీ మాట్లాడుతూ, నా దృష్టిలో ది గోట్ లైఫ్ ( ఆడు జీవితం) లాంటి గొప్ప సర్వైవల్ అడ్వెంచర్ సినిమా ఇప్పటి వరకు వెండితెరపై రాలేదన్నారు.సినిమా మేకింగ్ కోసం పదేళ్ల సమయం తీసుకున్నామని తెలిపారు. హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ, ఈచిత్రం కోసం టీం అంతా చాలా కష్టమైన సుదీర్ఘమైన ప్రయాణం చేసిందన్నారు



# చొక్కరవానిపేటలో ఉచిత వైద్యశిబిరం



సంతబొమ్మాళి, మార్చి 11 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మర్రివాడ పంచాయతీ పరిధిలోని చొక్కావానిపేట గ్రామంలో శ్రీరుక్మిణి సత్యభామ రాధ సమేత వారు గోపాలస్వామి దేవాలయం ప్రాంగణంలో రాగోలు జెమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ సిద్దార్ధ, బాబూరావు, రమేష్‌బాబు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. అలాగే తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న సూరాడ దామోదరరావుకు చికిత్స కోసం జెమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో 75 మంది చికిత్స కోసం వచ్చారు. అలాగే ఆలయ ప్రధాన అర్చకులు గణపతి స్వామి, ఆనందరావుస్వామి, నానమ్మ రావణాసురుడు, గురుమూర్తి, చిన్నయ్య, లక్ష్మణరావు, వామనమూర్తి, అప్పలసూరి, భారతమ్మ, గారమ్మ, జోగి దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాటినమ్ జ్యువెలరీ ట్రెండ్‌ను బుక్‌మార్క్ చేయండి

గార, మార్చి 11 ప్రభాతవార్త

వసంతకాలం ఆరంభమైంది. ఫ్యాషన్‌కు మెరుగులు దిద్దాల్సిన సమయం ఆసన్నమైంది. ఆభరణాల ట్రెండ్‌తో స్టైల్‌ను మరింత ఎత్తుకు తీసుకెళ్లాలి. ఈ ఏడాది అనగా 2024 అంతా ఈ కొత్త స్టైల్ ట్రెండ్‌లతో ప్రయోగాలు చేస్తోంది. ఆభరణాలు కేవలం ఆనందాన్ని పెంచడం మాత్రమే కాదు. మానసిక స్థితిని వ్యక్తం చేయడానికి ఒక వేదికగా నిలుస్తుంది. ఈ సందర్భంగా పీజీఐ ఇండియా బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ మాట్లాడుతూ మహిళల ఆభరణాల ల్యాండ్ స్కేప్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. జీవనశైలికి అనుగుణంగా సమకాలిన డిజైన్లు, ఆధునిక మహిళలకు సరికొత్త విభాగాన్ని సృష్టించిందన్నారు. 2024లో ప్రామాణికతను కలిగి ఉండడం అనేది సెంటర్ స్టేజ్‌లో కొనసాగుతుందన్నారు. మహిళలు విలువైన లోహాలతో సూచించే ఆభరణాలతో సరదాగా ప్రయోగాలు చేస్తారన్నారు. సంస్కృతి, ఆర్ట్ డెకో ట్రెండ్‌లో ఇప్పటికే రన్‌వే సందడి చేస్తుందన్నారు. మణికట్టు దుస్తులు, ఉంగరాలు, నెక్‌వేర్‌లతో ప్రత్యేక శైలిని రూపొందించడానికి వివిధ ఆకారాలు, రంగులు మిళితం చేయడానికి సరిపోల్చడానికి మహిళలను ప్రోత్సహిస్తూ స్టాకింగ్ అనేది ఇష్టమైనదిగా కొనసాగుతుందని తెలిపారు. శిల్ప మినిమలిజం నుంచి బోల్డ్ స్టాకింగ్ వరకు 2024 స్టైల్ మంత్రం ఒకరి కోర్కెలకు కట్టుబడి ప్రతి మూడ్‌ని ప్రయోగాలు చేయడం, అందించడంపై ఉంటుందని తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమం దేశానికే ఆదర్శం

## ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, మార్చి 11 ప్రభాతవార్త



ఆముదాలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సోమవారం ఆముదాలవలస మండలం నెల్లిపర్తి గ్రామంలో సుమారు 41 లక్షల నిధులతో జలజీవన మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయిలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను సర్వమత గ్రంథాలుగా భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల ప్రజల్లో విశ్వసనీయత చెక్కు చెదరలేదని శాసనసభాపతి అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ అత్యుత్తమ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావు లేకుండా అవినీతి రహిత పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు స్థానిక నాయకులు, వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సులభ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, మార్చి 11 ప్రభాతవార్త



పాతపట్నం ప్రజలు ఎంతో కాలంగా నోచుకోని సులబ్ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే రెడ్డి శాంతి సోమవారం ప్రారంభించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అనకాపల్లికి చెందిన శ్రీ లక్ష్మీనరసింహ సంస్థ వారు 35లక్షల రూపాయలతో నిర్మించిన ఈ కాంప్లెక్స్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణీకులకు ఎంతో అవసరమైన ఈ సౌకర్యాన్ని అందరికి ఉపయోగపడాలని అన్నారు. సంస్థ డైరెక్టర్ ఎస్.నాయుడు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సులభ్ కాంప్లెక్స్ ఎంతో అవసరమని, ఈ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్ మా సంస్థతో సంప్రదించగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి చొరవతో నిర్మాణానికి పూనుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిర్ల వేణుకుమారి, వైస్ సర్పంచ్ సవిరిగాన మమత, ఎంపిపి దొర సావిత్రమ్మ, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, జెఎస్‌సి కన్వీనర్ ఏనుగుతల సూర్యం, నీలమణి దుర్గ అమ్మవారి ఆలయం చైర్మన్ నూలు ఈశ్వరరావు, సభ్యులు పద్ద నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, సిర్ల జోగారావు, వైసీపీ నాయకులు గోకవలస రాము మజ్జి వరదరాజు, టంకాల సుధాకర్, పెద్దింటి తిరుపతిరావు, కనకల బైరాగి, కలకల రామయ్య, పాలుబోతు బుడ్డు, శిష్ట షన్ముఖరావు, అందవరపు రాజు, బొంగు శ్రీరాములు, బడియాల శేఖర్‌తో పాటు లక్ష్మీనరసింహ సంస్థ డైరెక్టర్లు ఎస్.నాయుడు, రామారావు, ఎస్.బాబీ మరియు వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

ఆముదాలవలస, మార్చి 11 ప్రభాతవార్త



ఆముదాలవలస మండలంలోని వంజంగి గ్రామ మాజీ సర్పంచ్ యండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 40 దళిత కుటుంబాలు కళ్యాణ రాము, చింతాడ గణేష్, అలమండ తాతారావు, దవల గణపతిరావు, కొన్ని సోములు, ముక్కు నారాయణ, పేడాడ రవి, కళ్యాణ ప్రసాద్ తదితరులు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. ఆముదాలవలస టీడీపీ ఇన్‌చార్జ్ మరియు శ్రీకాకుళం జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్ వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత దళితులపై చేస్తున్న దాడులు, అక్రమాలకు అంతు లేదని అన్నారు. దళితులకు ఎప్పుడు టీడీపీ అండగా నిలిచిందని అలాగే రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# శిక్షణ పొందిన మండల మహిళా సమాఖ్య లీడర్లు

ఆముదాలవలస, మార్చి 11 ప్రభాతవార్త



జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో జాతీయ స్థాయిలో జీవనోపాదులను అభివృద్ధి పరిచే నేషనల్ రూరల్ లైవ్లీవుడ్ మిషన్ ద్వారా జిల్లా మహిళా సమాఖ్యలో ఒకరోజు శిక్షణ పొంది సబంధిత సర్టిఫికేట్లును జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్‌కుమార్ చేతుల మీదుగా ఆముదాలవలస మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు పొందారు. శిక్షణ పొందిన ప్రతినిధులు గ్రామస్థాయిలో మహిళలను గుర్తించి శిక్షణ ఇవ్వనున్నారు. సంఘాల ద్వారా లబ్ధి పొంది కుటుంబ ఆదాయాలను మెరుగుపర్చుకునే నిమిత్తం మండలస్థాయిలో స్వయంశక్తి మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాల మహిళలకు వారి కుటుంబ ఆదాయాలను మెరుగుపర్చుకునే నిమిత్తం ప్రకృతి వ్యవసాయం, డెయిరీ పాల ఉత్పత్తులను పెంపొందించే పశువుల పోషణ, మాంస ఉత్పత్తులను పెంచే గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం, కూరగాయల పెంపకం, చిరుధాన్యాల ఉత్పత్తి కోసం గ్రామీణ మహిళలకు అవగాహన కల్పిస్తూ సంఘ సభ్యుల పిల్లల చదువు, ఆరోగ్యాన్ని పెంపొందించే అంశాలతో పాటు కుటుంబ జీవనోపాదులను మెరుగుపర్చుకోవడానికి ఉన్న అవకాశాలపై శిక్షణ పొందినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఉషారాణి, కోశాధికారి రేణుక, కార్యదర్శి బొడ్డేపల్లి వేణమ్మ, ఉపకార్యదర్శి రోజా, పాలకవర్గ సభ్యురాలు భారతి, తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నం విద్యానగర్‌లో రెండిళ్లలో చోరీ



పాతపట్నం, మార్చి 11 ప్రభాతవార్త

పాతపట్నం విద్యానగర్‌లో చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న ఇళ్లలో శనివారం రాత్రి దొంగలు పడి బంగారం, వెండిని అపహరించుకుపోయారు. ప్రధాన రహదారికి అనుకుని ఉన్న విద్యానగర్ ప్రవేశమార్గం సమీపంలో ఈ ఘటన జరిగింది. మామిడి షన్ముఖరావు ఘటన రోజు ఉదయం ఇంటికి తాళం వేసి ఆముదాలవలసలోని బంధువుల ఇంటికి వెళ్లారు. మేడపైన అద్దెకు ఉంటున్న డి.లోకనాథం రెండు రోజుల క్రిందట ఇంటికి తాళం వేసి పని మీద ఇతర గ్రామాలకు వెళ్లారు రాత్రి ఇంటి తలుపులు విరగ్గొట్టి లోపలకు దుండగులు చొరబడ్డారు. షన్ముఖరావు ఇంట్లో ఉన్న వెండి గ్లాసును అపహరించారు. మేడపై ఉన్న లోకనాథం ఇంటిలో చొరబడి రెండు తులాల బంగారు వస్తువులు రూ.5వేలు అపహరించారు. ఆదివారం మధ్యాహ్నం ఇరుగు పొరుగు వారు గమనించి బాధితులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఇంటికి చేరుకున్న వారు పరిశీలించిన అనంతరం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

# త్రాగునీటి పథకం నిర్మాణంకు భూమిపూజ, శంకుస్థాపన

కంచిలి, మార్చి 11 ప్రభాతవార్త



కంచిలి మండలం ఎస్‌ఆర్‌సిపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల చేపల మార్కెట ప్రాంగణంలో 15వ ఆర్థిక సంఘం, పంచాయతీ నిధులు సుమారు 2.5 లక్షల వ్యయంతో గ్రామీణ తాగునీటి పథకం బోర్ మరియు వాటర్ ట్యాంక్ సిస్టమ్ నిర్మాణంకు స్థానిక సర్పంచ్ డొక్కరి తులసీ బలరాంల అధ్యక్షతన ఎంపీపీ పైల దేవదాసురరెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మాజీ ఎఎంసి చైర్మన్ కొల్లి ఈశ్వరరావు, ఎఎంసి డైరెక్టర్ డొక్కరి దాలయ్య, సాహుకారి చిరంజీవులు, గనప పాపారావు, గనప సోమేశ్వరరావు, వార్డు మెంబర్ బన్ని సంతోష్, గస్య వెంకటేష్, కర్రి మోహనరావు, మట్ట లచ్చయ్య, కోరాడ శ్రీను, బూస, తెలుకల గోపాల్, తెలుకల చింత, తెలుకల బాబూరావు, కోటియా శాంతి, వార్డు మెంబర్లు, యువకులు, మహిళలు, వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్వర్గధామం మండపం ప్రారంభం

కంచిలి, మార్చి 11 ప్రభాతవార్త



కంచిలి మండలం డీజీపురం గ్రామ సచివాలయ పరిధిలో గల రేఖాదేవిపురం గ్రామ స్మశానవాటికలో స్వర్గధామం మండపం 15వ ఆర్థికసంఘ సాధారణ ఎంపీపీ నిధులు సుమారు 4 లక్షల వ్యయంతో నిర్మాణం పనులు పూర్తి చేశారు. ఈ మేరకు సర్పంచ్ హృషికేష్ పాత్రో ఆధ్వర్యంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి మండపం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, వైస్ సర్పంచ్ కాళ్ల వెంకటరావు, మాజీ సర్పంచ్ బర్రి బాబూరావు, నాగేశ్వరరావు, బర్రి లవకుశ, వార్డు మెంబర్లు, గ్రామపెద్దలు, యువకులు, వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జాతిపిత అడుగుజాడల్లో అందరూ నడవాలి

రేగిడి, మార్చి 11 ప్రభాతవార్త



దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టి జాతి గౌరవాన్ని కాపాడిన బాపూజీ గాంధీజీ కన్న కలలు ఆశయాలు నెరవేరాలంటే బాలలు క్రమశిక్షణతో మెలిగి ఆయన ప్రధాన ఆయుధాలు అయిన అహింస, సత్యాగ్రహంలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని స్థానిక మండల విద్యాశాఖాధికారి ఎం.వరప్రసాదరావు, రాజాం రెడ్‌క్రాస్ యూనిట్ చైర్మన్ కొత్త సాయిప్రశాంత్‌కుమార్‌లు అన్నారు. సోమవారం మండలం అంబాడ వెంకటాపురం పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ముందుగా పాఠశాలకు తన తల్లిదండ్రుల ఆశయం మేరకు ఇచ్చిన గాంధీజీ విగ్రహాన్ని కొత్త సాయి ప్రశాంత్‌కుమార్‌తో పాటు ఎంఈఓ వరప్రసాదరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజాం రెడ్‌క్రాస్ యూనిట్ చైర్మన్ కొత్త సాయిప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధులకు స్ఫూర్తినిచ్చే విధంగా గాంధీజీ మెలిగి మహాత్మా అనే బిరుదు సాధించారని అన్నారు. అనునిత్యం గాంధీజీ ఆశయాలు రూపు దిద్దుకునే విధంగా బాలలు మెలగాలన్నారు. మండల విద్యాశాఖాధికారి వరప్రసాదరావు మాట్లాడుతూ బాల్యం నుంచే పిల్లలు మంచి అలవాట్లు నేర్చుకుని స్నేహపూర్వక వాతావరణంలో పెరగాలని విద్య పట్ల మాత్రమే పోటీతత్వం ఉండాలని హింసను ప్రేరేపించకూడదన్నారు. హెచ్‌ఎం చీకటి అప్పలనాయుడు మాట్లాడుతూ గాంధీజీ అహింస అనే సూత్రం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టారని తెలిపారు. గాంధీజీ విగ్రహానికి వేదిక నిర్మాణం చేసేందుకు సహకరించిన సర్పంచ్ చుక్క వెంకటనాయుడు, కొత్త కుటుంబాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కన్వీనర్ పెంకి చైతన్యకుమార్, ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, తిరుమలేశ్వరరావు, విద్య కమిటీ చైర్మన్ మజ్జి గంగ, గేదెల గోపాలం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2వేల కోట్లు తక్షణమే విడుదల చేసి అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి






సోంపేట, మార్చి 11 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కంచిలి, సోంపేట మండలాల్లో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బైక్ ర్యాలీని సీపీఐ నేత సాలిన నారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుక్కళ్ల అరేలమ్మ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎలక్షన్ నోటిఫికేషన్ ఇవ్వక ముందే ఆదుకోవాలని, తక్షణమే రెండు వేల కోట్ల రూపాయలు విడుదల చేసి అగ్రిగోల్డ్ బాధితులకు ప్రాణ బిక్ష పెట్టాలని, ఐదు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నా ఇప్పటికైనా మాకు న్యాయం చేయాలని, లేని యెడల వేరే దారి లేక మీ పేరు చెప్పి చావమంటారా లేదా మాకు 2వేల కోట్ల రూపాయలు ఇచ్చి బతికిస్తారా, మా ప్రాణాలు మీ చేతిలోనే ఉన్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా జనసేన టీడీపీ కూటమికి చెందిన చంద్రబాబునాయుడు, లోకేష్, అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, కూన రవికుమార్, స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్‌తో పాటు జనసేన నాయకులకు అగ్రిగోల్డ్ బాధితులు ఇప్పటికే చాలాసార్లు కలిసి విన్నవించుకోవడం జరిగింది. కలిసిన ప్రతిసారి ఖచ్చితంగా మనమే ఈ సమస్యను పరిష్కారం చేస్తామని అగ్రిగోల్డ్ సమస్యను ప్రధాన అంశంగా చూస్తామని చెప్పడమే తప్ప ఎప్పుడు ఏ సభలో ఎటువంటి ప్రస్తావన లేదు. రా కదలిరా బహిరంగ సభల్లో ఏనాడు అగ్రిగోల్డ్ ప్రస్తావన లేదు. ఈ కార్యక్రమంలో జె.గిరిబాబు, పి.లోకనాథం, కె.నారాయణ, ఈ.భాస్కరరావు, లక్ష్మీనారాయణ, యాదవరావు, సురేష్, పి.వాసు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్‌రెడ్డి హయాంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి

## 2.68 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించిన దువ్వాడ, పేడాడ

సంతబొమ్మాళి, మార్చి 11 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హయాంలో సంక్షేమ పథకాలు అమలుతో అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేడాడలు అన్నారు. మండలంలోని ఉమిలాడ పంచాయతీలో రూ.2.68 లక్షలతో జరిగిన అభివృద్ధి పనులను సోమవారం వీరు ప్రారంభించారు. సర్పంచ్ కెల్లి లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డోకి కామన్నపేటలో రూ.18లక్షలతో అంగన్వాడీ భవనం, రూ.10లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభిచారు. అలాగే కాపు ఉమిలాడలో జలజీవన్ మిషన్ ద్వారా రూ.30లక్షలతో జరిగిన త్రాగునీటి కొళాయి ప్రారంభించారు. ఉమిలాడలో రూ.60లక్షలతో పెద్ద కోవిరిపేటలో రూ.30లక్షలతో ఇంటింటికి తాగునీరు కొళాయిలు దువ్వాడ, తిలక్‌లు ప్రారంభించారు. అలాగే ఉమిలాడలో గ్రామ సచివాలయం, రైతు భరోసా, వెల్‌నెస్ సెంటర్ భవనాలను ప్రారంభించారు. అలాగే మండలంలోని బోరుభద్ర, నౌపడ, తదితర పంచాయతీలలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు భవనాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేరుగు రాజేశ్వరి, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు (గోవింద్), వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు జీరు బాబూరావు, వైసీపీ నాయకులు బుడ్డా మోహన్‌రెడ్డి, దుక్క భూషణరెడ్డి, మార్పు నాగభూషణరావు, యార్నాగుల రామరాజు, నక్కిట్ల నరేష్, కోడ దామోదర్, అడ్ల అప్పారావు, జోగి అప్పారావు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



# బొడ్డేపల్లి జయంతిని విజయవంతం చేయాలి

కోటబొమ్మాళి, మార్చి 11 ప్రభాతవార్త

సుధీర్ఘ కాలం పాటు ఎంపీగా జిల్లాకు సేవలందించిన స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు జయంతిని విజయవంతం చేయాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహం వద్దకు పార్టీ శ్రేణులంతా చేరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించే కార్యక్రమం ఉంటుందన్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మండల ఉపాధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# వైఎస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలి

కోటబొమ్మాళి, మార్చి 11 ప్రభాతవార్త

వైఎస్సార్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం పార్టీ శ్రేణులంతా విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు ఒక ప్రకటనలో తెలిపారు. మండల విద్యాశాఖ కార్యాలయం ప్రక్కనున్న స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మంగళవారం ఉదయం 9 గంటలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించే కార్యక్రమం అనంతరం జెండా ఆవిష్కరణ ఉంటుందన్నారు. ఎంపీపీ,జెడ్పీటీసీ మండల ఉపాధ్యక్షులు, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# పలాసలో ఎన్నికలకు సిపిఐ సన్నద్దం కావాలి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర సుందర్‌లాల్ పిలుపు

కాశీబుగ్గ, మార్చి 11 ప్రభాతవార్త

స్థానిక సిపిఐ పార్టీ ఆఫీసులో పలాస నియోజకవర్గం మండల పార్టీ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులతో సమావేశం జరిగింది. రాబోవు ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ పోటీ చేయడానికి నిర్ణయం జరిగిన సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బూత్ కమిటీలు, నియోజకవర్గంలో ఉన్న రాజకీయ పరిస్థితులపై ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా చాపర సుందర్‌లాల్ మాట్లాడుతూ వంశధార శివారు ప్రాంతమైన వజ్రపుకొత్తూరు, పలాస మండలాలకు గత కొన్ని సంవత్సరాల నుంచి సాగునీరు అందలేదని, ప్రభుత్వానికి అనేకసార్లు చెప్పినప్పటికి కూడా ప్రభుత్వం పట్టించకపోవడం వలన రెండు మండలాలు కూడా కరువు బారిన పడ్డాయని అన్నారు. వచ్చే సీజన్ నాటికైనా నిధులు కేటాయించి కాలువ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. చాపర వేణుగోపాల్ మాట్లాడుతూ ఆఫ్షోర్ రిజర్వాయర్ పనులు పాలక, ప్రతిపక్ష పార్టీలు పనులు పూర్తి చేసుకోకపోవడం రైతాంగానికి పట్టిన పీడ ఈ ఎన్నికల్లో వదిలాంచాలని బిజెపి కూటమి పార్టీలను, వైసీపీ పార్టీలను ఎన్నికల్లో ఓడించి ఇండియా కూటమి పార్టీలను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పలాస మండల కార్యదర్శి మద్దిల వెంకటరమణ, మందస మండల కార్యదర్శి ఎస్.లచ్చయ్య, వజ్రపుకొత్తూరు మండల కార్యదర్శి వి.భాస్కరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు గోరు వాసుదేవరావు, ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎస్.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీముఖలింగేశ్వర చక్ర తీర్ధ స్నానాలు

జలుమూరు, మార్చి 11 ప్రభాతవార్త



మండలంలోని శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో సోమవారం చక్రతీర్ధ స్థాన ఘట్టం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం 12.2 నిమిషాలకు మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ పార్వతీ పరమేశ్వరులను బయటకు తెచ్చారు. దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, జిల్లా ఎస్పీ రాధిక, టెక్కలి డిఎస్పీ ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను నంది వాహనంపై ఆసీనులను చేసి, వంశధార నది వద్దకు ఊరేగింపుగా తెచ్చారు. అక్కడ ఎల్ఎల్‌పేట మండలం మిరియాబిల్లి గ్రామస్తులు స్వామికి స్వాగతం పలికారు. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పందిరిలో ప్రత్యేకపూజలు చేశారు. వంశధార నది తీరం భక్తజన సంద్రమైంది. పుణ్య జలాలలో స్నానం ఆచరించి భక్తి లోకం పులకరించింది. దారులన్నీ స్వామి వైపే సాగాయి. తర్వాత చక్రతీర్ధ స్నానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పోలీస్ బందోబస్తు నడుమ వంశధార నదికి అర్చిక స్వాములు తీసుకొచ్చారు. ఈ మహత్తర వైభవాన్ని కనులారా తిలకించేందుకు వేకువజాము నుంచి భక్తులు బారులు తీరారు. గంటల తరబడి స్వామివారిని దర్శించుటకు క్యూలైన్లఓ దారి పొడవునా కిటకిటలాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ రాధిక చర్యలు తీసుకున్నారు. ఉత్సవ మూర్తులను ఆలయ ప్రధాన అర్చకులు ప్రభాకరరావు, వెంకటాచలం





పట్టుకోగా ఈఓ ప్రభాకరరావు, సర్పంచ్ తమన్నగారు సతీష్ ఆలయ కమిటీ చైర్మన్ బసవ వెంకటరమణమూర్తి, జనార్ధన, పూజారులు, సిఐ ప్రసాదరావు, స్థానిక ఎస్సై మధుసూదనరావు ఆధ్వర్యంలో నంది వాహనంపై తెచ్చారు. సాయి భజన మండలి, సీఎంఆర్ కంపెనీ వారు జిఎస్ గోల్డ్ షాపు వారు భక్తులకు మజ్జిగ, త్రాగునీరు ప్యాకెట్లు అందజేశారు. దేవదాయ, రెవెన్యూ సిబ్బంది అహర్నిశలు భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా కృషి చేశారు. ముందుగా రెవెన్యూ శాఖ డీటీ శ్రీనివాసరావు స్వామివారి సన్నిధిలో కొబ్బరికాయను కొట్టారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ నాగలక్ష్మి, ఎంపీడీఓ దామోదరరావు, ఆర్ఐ సతీష్, సిబ్బంది ఎలక్ట్రికల్ ఏఈ, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ వెంకటేశ్వరరావు, చైతన్య పాల్గొన్నారు. ప్రత్యేకంగా ఉచిత వైద్య సేవలను అచ్యుతాపురం పిహెచ్ వైద్యాధికారులు పూజారి సుజాత, ప్రసన్న, ఈఓ బి.ఎం.నాయుడు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు. అదే విధంగా సోంపేట ఈఓ బి.రామారావు, పాటపత్నం ఈఓ వాసుదేవరావు, ఎక్స్ ఈఓ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

సంతకవిటి, మార్చి 11 ప్రభాతవార్త



మండలం రంగరాయపురం జంక్షన్ వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయని ఎస్సై తెలిపారు. వీరిలో రేగిడి ఆముదాలవలస మండలం సోమరాజు పేట గ్రామానికి చెందిన బి.గణేష్‌కు సంతకవిటి మండలం కొత్తపేటకు చెందిన రాజేష్‌కు తీవ్రగాయాలయ్యాయని అన్నారు. మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయన్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇంటర్ పరీక్షలు రాసుకుని వస్తుండగా ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు.




పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి శ్రీశ్రీశ్రీ ముఖలింగేశ్వరస్వామి చక్రతీర్ధ స్నానం కార్యక్రమంలో నాయకులతో కలిసి పాల్గొన్నారు.ప్రభాతవార్త-పాతపట్నం:



# జీవితాలు దీపాల కాంతివంతం
# చిరునవ్వుల వెలుగుల వ్యాప్తివంతం

## 2017 నుండి
## 1.65 కోట్లు
## విద్యుత్ కనెక్షన్లు జారీ

- 1,21,324 గ్రామాలకు విద్యుద్దీకరణ (మజ్‌రాలు)
- రూ.21,000 కోట్ల పెట్టుబడితో 176 ట్రాన్స్‌మిషన్ సబ్‌స్టేషన్‌లు మరియు విద్యుత్ లైన్‌ల చైతన్యవంతం
- 2600 మెగావాట్‌ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌ల స్థాపన
- గ్రామీణ ప్రాంతాలకు 18 నుంచి 20 గంటలు, తహసిల్ హెడ్ క్వార్టర్‌లకు 21 నుంచి 22 గంటలు, మరియు జిల్లా హెడ్ క్వార్టర్‌ల వద్ద 24 గంటలు విద్యుత్ సరఫరా
- 33/11KV కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్‌లు 740, స్థాపించడం మరియు 1589 విద్యుత్ సబ్ స్టేషన్‌ల సామర్థ్యం పెంపుదల.
- 16,348 MW నుండి 28,900 MW కు విద్యుత్ ప్రసార విధానం యొక్క మొత్తం సామర్థ్యం పెంపుదల
- కంప్రెస్స్‌డ్ బయోగ్యాస్ ప్లాంట్, బయో బొగ్గు, బయోడీసెల్/బయో ఇథనాల్‌ల అభివృద్ధి.
- గోరఖ్‌పూర్‌లో కంప్రెస్స్‌డ్ బయోగ్యాస్ స్థాపన
- 'బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్'వేను 'సౌర విద్యుత్ ఎక్స్‌ప్రెస్ వే'గా పురోగతి
- 328 MW సౌర పైకప్పు విద్యుత్ ఉత్పాదక ప్లాంట్ స్థాపన
- అయోధ్య, వారణాసి పుణ్యక్షేత్రాలను నమూనా సౌర విద్యుత్ ఉత్పాదక నగరాలుగా పరివర్తన
- ప్రస్తుతం అయోధ్యలో 10కిమీ రోడ్ పొడవున సౌర విద్యుత్ సుందర వీధి దీపాల అలంకరణతో ప్రపంచ స్థాయిలో కొత్త రికార్డు
- బుందేల్‌ఖండ్‌లో హరిత ఇంథన కారిడార్-2 ప్రాజెక్ట్ క్రింద సౌర విద్యుత్ వెలుగులు
- 4000 MW సామర్థ్యంగల సౌర విద్యుత్ ఉత్పాదన ప్రణాళికకు పార్క్ అభివృద్ధి
- విద్యుత్ విధానం యొక్క స్మార్ట్ మీటరింగ్ మరియు ఆధునీకరణ పురోగతి కొరకు ప్రసార పంపిణీ రంగంలో అధునాతన పథకాలు అమలు
- 1 లక్ష మందికంటే ఎక్కువగా రైతుల ప్రయోజనం పొందేటట్టుగా, డార్క్ జోన్స్‌లో ప్రవేటు గొట్టపుబావుల కనెక్షన్లపై ఆంక్షల తొలగింపు
- ప్రైవేట్ గొట్టపు బావులకు విద్యుత్ బిల్లులపై 100 శాతం రిబేటు మరియు 24 గంటలలో తప్పుడు ట్రాన్స్‌ఫార్మర్‌ల పునఃస్థాపించే హామీ చర్యలు.







## అవిఘ్నంగా నిరంతర విద్యుత్

## డబుల్ ఇంజన్ యొక్క ప్రభుత్వం



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.